ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శనివారము, మార్చి 24, 2007

12 వ శా. స. IX స. వాల్యూం -- V నంబరు --2

శక సంవత్సరము - 1929, చైత్రం - 3

**SATURDAY, THE 24th MARCH, 2007**

**12 L.A. IX S. VOL-- V No. - 2**

**3 - Chaitra, 1929 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( తొమ్మిదవ సమావేశము : ఇరవై ఆరవ రోజు )
శనివారము, మార్చి **24, 2007**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. ప్రభుత్వ బిల్లు

   2007, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను రెండవ సవరణ బిల్లు

   (ప్రతిపాదించబడినది)

6. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
7. ప్రభుత్వ ప్రతిపాదనలు
   1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యవిధాన, కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 226 నియమం క్రింద ఆవశ్యకమైన విధంగా 2007-2008 సంవత్సరానికి ప్రభుత్వ లెక్కల సమితి సభ్యులుగా తమ నుండి 15మంది సభ్యులను ఎన్నుకొనుటను గురించి
   2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యవిధాన, కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 228 నియమం క్రింద ఆవశ్యకమైన విధంగా 2007-2008 సంవత్సరానికి అంచనాల సమితి సభ్యులుగా తమ నుండి 15మంది సభ్యులను ఎన్నుకొనుటను గురించి
   3. ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యవిధాన, కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 231 నియమం క్రింద ఆవశ్యకమైన విధంగా 2007-2008 సంవత్సరానికి ప్రభుత్వ సంస్థల సమితి సభ్యులుగా తమ నుండి 15మంది సభ్యులను ఎన్నుకొనుటను గురించి
8. విశేషాధికారాల సమితి నివేదిక సమర్పణ
9. 2006-2007 సంవత్సరమునకు అనుబంధ అంచనాల సమర్పణ
10. ప్రకటన
11. ప్రభుత్వ తీర్మానము

    " దేశంలో ఉన్న అన్ని పెద్ద ఆనకట్టలు సురక్షితంగా పనిచేసేటట్లు చూచుటకు వాటికి సక్రమమైన నిఘా, తనిఖీ, కార్యవర్తన, నిర్వహణ ఏర్పాటు చేయుట"ను గురించి (ఆమోదించబడినది)

12. 2007-2008 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ )

    వ్యవసాయ పద్దు -పై చర్చ (కొనసాగింపు)

13. మహారాష్ట్రలో నిర్మిస్తున్న బాబ్లీ ప్రాజెక్టుపై భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖామంత్రి వివరణ

----------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: The Adjournment Motion given notice of by Sri P. Keshav Garu and others regarding alleged neglect of Handloom Industry resulting in suicides of handloom workers and poor living conditions of other artisans in the state has been disallowed.

The Adjournment Motion given notice of by Dr. G. Vijayarama Rao Garu and others regarding the alleged neglect in payment of exgratia for the suicides of handloom workers has been disallowed.

The Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding non-payment of exgratia to handloom workers in Sirsilla and meagre budget allocations for the Goat rearers and other federations has been disallowed.

The Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the measures to be taken to prevent suicides of handloom workers and to promote the handloom industry has been disallowed.

The Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding the apprehensions among the people about the proposed structure of Greater Hyderabad has been disallowed.

The Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding the need to complete the Badhan Kurth Bridge and other bridges in Metpalli Constituency has also been disallowed.

(INTERRUPTIONS)

As far as the handloom weavers is concerned… నేను ఎగ్జామిన్ చేసి యాక్షన్ తీసుకుంటాను. చేనేత కార్మికులకు సంబంధించి You give me notice either under Rule 74 or Rule 304, I will examine it and take action.

DR. G. VIJAYARAMA RAO (Station Ghanpur): We are at the end of the session. Is there any scope for coverage of this particular issue, sir?

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): వీకెండ్ కాబట్టి అడుగుతున్నాము.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి) : బక్క చిక్కిన చేనేత కార్మికులు పొట్ట చేతపట్టుకొని బ్రతుకుతున్నారు. వారు బడుగుజీవులు.

శ్రీ బి.సి. గోవిందప్ప (కళ్యాణ దుర్గం): చేనేతకు ఉపాధి లేకుండా పోతుంది.

శ్రీ ఇ. దయాకర్‌రావు (వర్ధన్నపేట): పసుపు రైతులకు, చెరకు రైతులకు దిక్కు లేదు.

మిస్టర్ స్పీకర్: రూల్ 74 లేదా 304లో నోటీసు ఇవ్వండి. Kindly listen to me. We will take up the issue either under Rule 74 or Rule 304. You give me notice and I will get it examined.

శ్రీ కె. రోశయ్య: ఈ సమస్య పైన రాములుగారు తప్ప అందరూ ఒకటే అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. రాములుగారికి ఒకటే సంతోషము. తమరు అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను డిజెలౌ చేశారు. ఈ వర్గానికి సహాయం చేయాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తుంది. నేను మనవి చేసేది ఏమిటంటే......

(అంతరాయం)

మీరందరూ గోల చేస్తున్నప్పుడు నేను సైలెంట్‌గా ఉన్నాను. నేను గోల చేయడం లేదు. నేను ఎవరినీ ఏమీ అనలేదు. నేను మాట్లాడడానికి ప్రయత్నం చేస్తుంటే అడ్డగిస్తే ఎలా?

(అంతరాయం)

ఈ సమస్య పైన చర్చ చేయడానికి మేము ఏమి చేశామో చెప్పడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. తమరు టైమ్ ఫిక్స్ చేయండి. ఏ రకమైన చర్చకు అనుమతి ఇస్తే, సంబంధిత మంత్రిగారు జవాబు ఇస్తారు. అందరి సలహాలు తీసుకుంటాము. ఇదివరలో వారు చేసిన ఉదంతాలు ఉంటే, మేము మా పీరియడ్‌లో బాగా చేశాము ఇంకా చేయండి అని కాని........

(అంతరాయం)

అందుకని, వారు ఒక మాట అన్నారు చాలా హామీలు ఇచ్చారని, హామీలు ఇచ్చి అమలు పరిచినా , వారికి ప్రజలు ఏరకమైన గుణపాఠం చెప్పారో తెలుస్తూనే ఉంది. ఒకవేళ మేము కూడా అలాగే చేస్తుంటే, ప్రజలు మాకు కూడా అదే పాఠం చెబుతారు. కనుక ఒళ్లు దగ్గర పెట్టుకొని మేము చేస్తున్నాము. ఇంకా చేయవలసి ఉంటే మీ సలహాలు వింటాము. పరస్పరం మాట్లాడుకోవడం ద్వారా కాదు. దీని గురించి అర్థవంతమైన చర్చ జరగాలి. చర్చలో వారు అమూల్యమైన సలహాలు ఇస్తే , ఈ రంగానికి ఇంకా చేయవలసి ఉంటే ఆలోచన చేద్దాము.

.

MR. SPEAKER: I will fix up the time and we will take up the issue.

(Interruptions from Sri E. Dayakar Rao)

దయచేసి వినండి. నేను టైమ్ ఫిక్స్ చేస్తాను. I will fix up the time and then take it up for discussion.

(Interruptions from Sri Komireddi Ramulu)

Ramulu Garu, you meet met in my chambers, I will talk to the Minister for R&B and we will sort it out.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆయుర్వేద వైద్యుల నియామకం

ప్రశ్న నెం.181( 7446)

సర్వశ్రీ/శ్రీమతి డా. సిహెచ్.వంశీకృష్ణ (అచ్చంపేట), సి. రామ్మోహన్‌రెడ్డి (మక్తల్), జె.కృష్ణారావు(కొల్లాపూర్), డి.కె.అరుణ(గద్వాల్)– గౌరవనీయులైన ఆర్థిక, చిన్న మొత్తాల పొదుపు, లాటరీలు, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో (పిహెచ్‌సిలు) అల్లోపతి వైద్యులతోపాటు ఆయుర్వేద వైద్యులను నియమించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?

ఆ. అయితే, ఆ వివరాలేమిటి?

**ఆర్థిక, చిన్నమొత్తాల పొదుపు, లాటరీలు ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖామంత్రి(శ్రీ కె.రోశయ్య):**

అ. లేదండీ. అయితే, కేంద్రప్రభుత్వ ఆమోదంతో జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ క్రింద, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పిహెచ్‌సిల) ఆవరణలో ప్రస్తుతం ఉన్న ఆయుష్ డిస్పెన్సరీలను తిరిగి స్థానాన్ని నిర్ధేశించడం ద్వారా కాని, కాంట్రాక్టు ప్రాతిపదికపై ఆయుష్ డాక్టర్లను నియమించడం ద్వారా గాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఆయుష్ డాక్టరు (అంటే ఆయుర్వేద లేదా హోమియోపతి లేదా యునాని లేదా నేచరోపతి) సర్వీసులను సమకూర్చడానికి ఒక ప్రతిపాదన ఉంది.

ఆ. 1. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఈ ఆయుష్ డిస్పెన్సరీలను తిరిగి స్థానాన్ని నిర్దేశించడం ద్వారా అల్లోపతి వైద్యులకు అదనంగా ఇప్పటి వరకు 111 పిహెచ్‌సిలలో ఆయుర్వేద వైద్యులను 79 పిహెచ్‌సిలలో హోమియోపతి వైద్యులను, 63 పిహెచ్‌సిలలో యునాని వైద్యులను సమకూర్చడమయింది.

2. వ్యయాన్ని ఎన్ఆర్‌హెచ్ఎం నిధుల నుండి భరిస్తూ సంచిత జీతం ప్రాతిపదికపై ప్రతి సంవత్సరం 439 పిహెచ్‌సిలలో ఆయుష్ వైద్యులను నియమించడం ద్వారా 3 సంవత్సరాల కాలంలో దశల వారీగా మిగతా 1317 పిహెచ్‌సిలలో అదనపు ఆయుష్ వైద్యులను సమకూర్చడం కోసం ఎన్ఆర్‌హెచ్ఎం క్రింద ఒక కార్యాచరణ ప్రణాళికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడమవుతున్నది.

ఉ.8.40

డా.సిహెచ్. వంశీకృష్ణ : అధ్యక్షా, చాలా గ్రామీణ ప్రాంతాల్లోని పిహెచ్‌సిల్లో డాక్టర్ల కొరత చాల ఎక్కువగా ఉంది. అల్లోపతి డాక్టర్ పనిచేస్తున్న పిహెచ్‌సి కాంప్లెక్స్‌ల్లో అదనంగా ఆయూష్ డాక్టర్లు కూడా పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రిగారు చెపుతున్నారు. మేము కోరేదేమిటంటే, ఏజెన్సీ ప్రాంతాల్లో గాని, గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో గాని ఉన్న పిహెచ్‌సిల్లో డాక్టర్లు లేరు. కొన్ని పిహెచ్‌సిలకు వేరే డాక్టర్స్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేస్తున్నారు. అటువంటి చోట్ల ఆయూష్ డాక్టర్లను నియమించినట్లయితే సదరు ఇన్‌ఛార్జ్ డాక్టర్లకు తోడుగా ఉండి, 24 గంటలు పేదలకు వైద్య సేవలు అందించడానికి వీలవుతుంది.

మంత్రిగారు చాలాసార్లు చెపుతుంటారు-- అల్లోపతి డాక్టర్ల నియామకం కోసం మూడు సార్లు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, చాలా మంది డాక్టర్లు మొదటి విడతలో బాగానే జాయిన్ అయి, ఆ తరువాత అర్బన్ ఏరియాల్లో ఉండాలనే ఉద్దేశ్యంతోనో, తమ ప్రాక్టీస్‌ను అభివృద్ధిపరచుకునేందుకో మధ్యలోనే వెళ్లిపోతున్నారని. కాబట్టి అటువంటి చోట్ల కనీసం ఆయూష్ డాక్టర్లను అంటే హోమియోపతి డాక్టర్ గాని, ఆయుర్వేద డాక్టర్ గాని, యునానీ డాక్టర్‌ను గాని పిహెచ్‌సిల్లో వేసినట్లయితే బాగుంటుందని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మంత్రిగారు ఇంకొక మాట కూడా చెప్పారు. ఫేజ్డ్ మ్యానర్‌లో 439 పిహెచ్‌సిల్లో ఆయూష్ వైద్యులను నియమించడం ద్వారా రాబోయే మూడు సంవత్సరాల కాలంలో దశల వారీగా మిగతా 1317 పిహెచ్‌సిల్లో అదనపు ఆయూష్ డాక్టర్లను సమకూర్చడం కోసం గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందన్నారు. మేము కోరేదేమిటంటే, ఆయూష్ మరియు అల్లోపతి ఈ రెండు విభాగాల్ని ఇంటిగ్రేట్ చేసి, either Allopathy or Ayush పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, రెండు డిపార్టుమెంట్లను ఇంటిగ్రేట్ చేయడం అనేది వెంటనే జరగడానికి ఆస్కారం లేదు. డా.వంశీకృష్ణగారు ఇచ్చిన సలహా మంచి సలహాయే. కాని అల్లోపతి నుండి వారి యొక్క సుముఖత కూడా రావాలి. ఇప్పటి వరకు ఈ రెండూ సెపరేట్‌గా ఉన్నాయి. కాని ఇటీవల మొదలు పెట్టిన ఒక గొప్ప ప్రయత్నం ఏమిటంటే, ఒకే పిహెచ్‌సి కాంపౌండ్‌లోకి అక్కడే సెపరేట్ కాంప్లెక్స్ గాని , వాళ్లకు సెపరేట్ రూమ్స్ గాని ప్రొవైడ్ చేసి, ఆయూష్ డాక్టర్లు అక్కడే ఉంటే, ఏ రోగి అయినా లోపలకి వెళ్లినపుడు, అతనికి విశ్వాసం ఉన్న ఆయూష్ డాక్టర్ అంటే హోమియోపతి, యునాని డాక్టర్, నేచరోపతి డాక్టర్ దగ్గరకు వెళ్లేందుకు ఆస్కారం ఉంటుంది. లేకపోతే అల్లోపతి డాక్టర్ మీద విశ్వాసం ఉంటే, అక్కడకు వెళ్లడానికి ఆస్కారం ఉంటుంది. అన్నీ ఒక కాంప్లెక్స్‌లో ఇంటిగ్రేట్ చేయాలనే ప్రయత్నం ఇటీవల మొదలు పెట్టాము. ఆ ప్రయత్నంలో ఇప్పటివరకు 253 పిహెచ్‌సిల్లో 111 ఆయుర్వేద డాక్టర్లను, 79 మంది హోమియోపతి డాక్టర్లను, 63 మంది యునానీ డాక్టర్లను ఆ ప్రెమిసెస్‌లోకి తీసుకుని వచ్చాము. అట్లాగే, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఇతర హాస్పిటల్లో 45 మంది ఆయుర్వేద డాక్టర్లను, 39 మంది హోమియోపతి డాక్టర్లను, 49 మంది యునాని డాక్టర్లను మొత్తం 133 మందిని వీళ్లందరినీ కూడా కలుపుతూ మెల్ల మెల్లగా తీసుకుని వస్తున్నాము. ఇంకొక 653 సెంటర్లు కూడా ఉన్నాయి. వీటి ఉద్దేశ్యం ఏమిటంటే, ఒకే కాంపౌండ్‌లోకి తీసుకుని వస్తే, వారు చెప్పిన మాట కూడా కవర్ అవుతుంది. అయితే కొన్ని పిహెచ్‌సిల్లో ఇన్‌ఛార్జ్ మెడికల్ ఆఫీసర్లు పెడుతున్నారు, అది అంత satisfactory గా వర్క్ కావడం లేదనే మాటను అందరూ అంగీకరిస్తున్నాము. అది కూడా మనస్సులో పెట్టుకుంటే, ఒకే ప్రెమిసెస్‌లో వీరంతా కూడా ఉంటే, అల్లోపతి చేసే వైద్యుడు ఆయుర్వేదం చేయలేడు. ఆయుర్వేదం చేసే వైద్యుడు అల్లోపతి చేయలేడు. ఆ రెండూ కూడా different methods. రోగి విశ్వాశాన్ని బట్టి తనకు కావలసింది ఎన్నుకుంటాడు. అయితే వీటన్నింటిని సాధ్యమైనంతవరకు మెల్ల మెల్లగా ఇంటిగ్రేట్ చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. నేను ఇప్పుడే మనవి చేశాను. మూడు దశల్లో రిక్రూట్‌మెంట్ చేసేందుకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ఒక ప్రతిపాదన పంపించాము. దానికి ఆమోదం వస్తే, సంవత్సరానికి 439 మంది చొప్పున మూడేళ్లల్లో మొత్తం పిహెచ్‌సిల్లో ఆయూష్ డాక్టర్లను నియమించి వారందర్నీ ఒకే కాంప్లెక్స్‌లో పనిచేసే విధంగా ప్రయత్నం చేస్తాము. పిహెచ్‌సిల్లో డాక్టర్ల కొరత ఉంది. ఆ కొరతను నివారించడానికి తీసుకుంటున్న చర్యల గురించి నేను అనేక సందర్భాల్లో వివరించాను. ఈ ప్రశ్నకు సంబంధం లేకపోయినా చెపుతున్నాను-- We are doing our best. రిక్రూట్‌మెంట్ చేస్తున్నాము. ఆ రిక్రూట్‌మెంట్‌లో కూడా మేము ఆశించిన రీతిలో వంద పోస్టులు భర్తీ చేయాలనుకుంటే, వంద పోస్టులు భర్తీ

కాకుండా ఉంటున్నాయి. అయినా దానిని ఓవర్‌కమ్ కావడానికి మళ్లీ మళ్లీ నోటిఫికేషన్లు ఇస్తున్నాము. ఇదీ పరిస్థితి. అల్లోపతిని, ఆయుష్‌ను రెండింటినీ ఇంటిగ్రేట్ చేయడం అంటే కష్టమే కాని, ఒక ప్లేస్‌లోకి తీసుకుని వస్తే, రోగగ్రస్తులు దేనికి వెళ్లదలచుకుంటే, దానికి వెళ్తారు. ఇప్పుడు ఎట్లా ఉంది అంటే, ఊరిలో ఆయుర్వేద డిస్పెన్సరీ ఎక్కడ ఉందో అల్లోపతి డాక్టరకు తెలియదు. జనరల్‌గా హాస్పిటల్‌కు వచ్చే పేషెంట్‌కు అల్లోపతి మాత్రమే తెలుస్తుంది కాని, హోమియోపతి, యునాని గురించి అంతగా తెలియదు. వెతకాలి. అట్లా కాకుండా, ఒకే చోట ఉంటే, వాళ్ల ప్రిఫరెన్స్ బట్టి వైద్యం చేయించుకుంటారు.

శ్రీ జి. ఎస్.ఎస్. శివాజి (సోంపేట) : అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన వివరణలో తప్పు పట్టడానికి ఏమి లేదు. గ్రామాల్లో 30 నుండి 40 సంవత్సరాల కిందటే యునాని మరియు ఆయుర్వేదం వైద్య సెంటర్లు ఎస్టాబ్లిష్ అయి ఉన్నాయి. ఉదాహరణకు సోంపేటలో యునాని వైద్యశాల ఉంది. కాని పిహెచ్‌సి లేదు. ఇప్పటికే ఇది ఎస్టాబ్లిష్ అయి 40 సంవత్సరాలయింది. డాక్టర్ కూడా ఉన్నారు. మీ ప్రభుత్వ నిర్ణయం వల్ల ఎక్కడో మారుమూల ఉన్న పిహెచ్‌సి సెంటర్‌కు ఆ డాక్టర్ వెళ్లిపోతాడు. ఇప్పటికే ప్రజలు బాగా అలవాటు పడ్డారు. అక్కడ యునానీ వైద్యశాల బాగా నడుస్తున్నది. అట్లాగే పలాసలో బ్రాహ్మణతలలో స్వంత బిల్డింగ్‌లో ఆయుర్వేద వైద్యశాల పనిచేస్తోంది, డాక్టర్ కూడా అక్కడ ఉన్నారు. మీ రూల్స్ ప్రకారం, అది మారుమూల ప్రాంతమైన రెంటికోట పిహెచ్‌సి కు షిఫ్ట్ అవుతున్నది. నా విజ్ఞప్తి ఏమిటంటే, ఇప్పటికే ఎస్టాబ్లిష్ అయినా వాటిని as it is గా ఉంచుతూ, అదనంగా ప్రొవిజన్స్ పెట్టేందుకు గల అవకాశాలు గురించి ఆలోచించవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారు.

శ్రీ జి. దేముడు (చింతపల్లి) : అధ్యక్షా, తమరి ద్వారా గౌ.మంత్రిగారికి నేను కోరేది. అన్నీ ఒకచోట ఉంటే మంచిదని చెపుతున్నారు. మంచిదే. కాని మారుమూల ప్రాంతాలు ప్రజలు ఇప్పటికే అలవాటు పడ్డారు. అల్లోపతి సౌకర్యం ఉన్న దగ్గరకు వెళ్లుతున్నారు, హోమియోపతి ఉన్న పిహెచ్‌సిలకు దగ్గరకు వెళ్లుతున్నారు. నేను కూడా ప్రభుత్వానికి రెండు, మూడు సార్లు లెటర్లు వ్రాశాను మా నియోజకవర్గం విషయానికి వచ్చినపుడు. పాత పద్ధతిని అదే విధంగా కంటిన్యూ చేయండి. అన్నీ ఒకే దగ్గర పెట్టాలంటే, అన్యాయం అవుతుంది, మళ్లీ హాస్పిటల్ ఎక్కడో ఉంటుంది, కొంత మందేమో అల్లోపతికి అలవాటు పడ్డారు, మరి కొంత మందేమో హోమియోపతికి అలవాటు పడ్డారు. ఇక్కడోళ్లు ఇక్కడే, అక్కడోళ్లు అక్కడే ఉంటే మంచిది, వేర్వేరుగా ఉంటే మళ్లీ అక్కడకు వెళ్లమని జనం రిజక్టు చేస్తున్నారు అధ్యక్షా. కాబట్టి తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరేది--పాత పద్ధతిలోనే ఉంటే బాగుంటుందని మారుమూల ప్రాంత గిరిజనులు కోరుకుంటున్నారు. కాబట్టి పాత పద్ధతిలోనే ఉంటే బాగుంటుందని తమరి ద్వారా విజ్ఞప్తి చేసుకుంటున్నాను.

శ్రీ కె. రోశయ్య : అద్యక్షా, గౌ.సభ్యులు శివాజీగారు, దేముడు గారు వారి అనుభవంలోని మాట చెప్పారు. సార్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఒక జాతీయ విధానంగా అన్ని స్టేట్స్‌కు సర్క్యులేట్ చేశారు. ఇది కూడా బలవంతంగా తీసుకుని వెళ్లి పెట్టడం కాదు. In a phased manner shift చేద్దాము........

(శ్రీ కె. అచ్చన్నాయుడు నుండి అంతరాయం)

మీ constituency లో ఏదైనా ఉంటే, దయచేసి give me in writing. Shift కాకుండా, అక్కడే ఉంటే మంచిది అనుకుంటే, ఆ Shifting అనే పదాన్ని వాయిదా వేయడానికి అభ్యంతరం లేదు. కాకపోతే, కొన్ని

చోట్ల ఏమంటున్నారు అంటే, సార్, అన్నీ ఒకే చోట ఉంటే మంచిది అని. ఈ విధంగా భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయి.
ఉ.8.50

మామూలుగా షిఫ్టింగ్‌కి ఒక ప్రిమిసెస్‌లోకి డిఎం అండ్ హెచ్‌ఓ, కలెక్టరు, డిస్ట్రిక్ట్ ఇన్‌ఛార్జి మినిస్టరు, వీళ్లు అక్కడ ఉన్న ప్రజాప్రతినిధులతో మాట్లాడి వారికి అంగీకారమైన పద్ధతులలో చేస్తారే తప్ప 144 సెక్షను పెట్టి, బలవంతంగా అన్నీ తీసుకువచ్చే ప్రశ్నే లేదు.

సభ్యులెవరైనా స్పెసిఫిక్‌గా ఉంటే చెప్పండి. I am assuring the House. సాధారణంగా ప్రజాప్రతినిధులకు స్థానికంగా కొంత వ్యతిరేకత ఉంటుంది, ఎందుకంటే వారు ఒకటి కోరతారు, ప్రజలు ఇంకొకటి అంటారు. అందుచేత, కలెక్టరు, డిఎం అండ్ హెచ్‌ఓ, ఇన్‌ఛార్జి మినిస్టరు జాగ్రత్తగా చూసి, ప్రజలకు ఇతోధికంగా సౌకర్యాలు కల్పించడం కోసమే తప్ప ఇబ్బంది కలిగించడం కోసం కాదు.

డా. సిహెచ్. వంశీకృష్ణ : అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో అక్కడ దగ్గరలో ఉన్న ఆయుష్ డాక్టర్లను ఆ పిహెచ్‌సిలకు అనుసంధానం చేస్తామని చెబుతున్నారు. చాలా చోట్ల మేజర్ గ్రామ పంచాయతీలలో ఉన్న పిహెచ్‌సి, పక్కనే ఉన్న మరో మేజర్ గ్రామ పంచాయతీలో పని చేసున్న డాక్టర్సును ఆ సెంటరుకు షిఫ్ట్ చేయడం వల్ల ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉంది. చాలా చోట్ల రెసిస్టెన్సు ఉంది. మంత్రి గారు ఇంకో మాట చెప్పారు. ఆయుష్ డాక్టర్సు అల్లోపతి వైద్యం చేయడం లేదని. కాని ఆయుర్వేదం డాక్టర్లు, హోమియోపతి డాక్టర్లు, యునాని డాక్టర్లు మొత్తం ఆ పిహెచ్‌సి లో పని చేసే డాక్టర్లు అం దరూ అల్లోపతి డాక్టర్లనే అనుకుంటున్నారు. వారందరూ అల్లోపతి వైద్యం చేస్తారనే అనుకుంటున్నారు. కాని ఆయుర్వేదం డాక్టర్లు గాని, హోమియో గాని, యునాని డాక్టర్లు గాని 75 శాతం మంది అల్లోపతి ట్రీట్‌మెంటు చేస్తున్నారు. ఎక్కడైనా చూడండి. వాళ్లకు సంబంధించిన సబ్జెక్టు 25 శాతమే, మిగిలింది అల్లోపతి ట్రీట్‌మెంటు. సిటీలోను, అర్బన్, రూరల్, సబర్బన్ ఏరియాలలో ఉండే కేంద్రాలలో డాక్టర్సు 75 శాతం అల్లోపతి వైద్యం చేస్తున్నారు. పిహెచ్‌సి అంటే ప్రైమరీ హెల్త్ కేర్. మొదట జ్వరం, తల నొప్పి వంటి వ్యాధులను ఇన్వెస్టిగేట్ చేసి, నిర్ధారించి ఆ పరిధిలో ట్రీట్‌మెంటు చేయాలి, ఒకవేళ వైద్యం చేయలేని పరిస్థితి వస్తే, మరో చోటకు రిఫర్ చేయాల్సిన పరిస్థితి.

( గౌ. సభ్యులు శ్రీ నోముల నర్సింహయ్య తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని పట్టుబట్టేరు.)

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్య గారూ, నిన్న ఒక్కొక్క సభ్యునకు ఐదారు నిమిషాల కంటే ఎక్కువ వద్దని అనుకున్నాము. I am trying to accommodate every one. Narasimhaiah garu - you have to bear with me.

శ్రీ నోముల నర్సింహయ్య : ఈ పద్ధతి బాగా లేదు.

మిస్టర్ స్పీకర్ : బాగా లేకపోతే చూద్దాం. నేను డిసైడ్ చేసి చెబుతాను. I am sorry. You cannot force me like this. నేనేం చెప్పాను, each question will have 5 to 6 minutes only. You cannot insist like this.

శ్రీ నోముల నర్సింహయ్య : మీరెట్లా నడిపించదలచుకున్నారో అట్లా నడిపించండి. ఇదేం పద్ధతండి? ఈ హౌసులో చెప్పవద్దంటే వద్దని చెప్పండి.

మిస్టర్ స్పీకర్ : ఒక్కొక్క సబ్జెక్టు మీద నలుగురు చొప్పున అడిగితే, It will be difficult. Please sit down Narasimhaiah garu.

SRI K. ROSAIAH: Ayush Doctors are not eligible to practise Allopathy under law. వంశీకృష్ణ గారికి తెలుసు. నేను మనవి చేసేది, ఇప్పుడు గ్రామాలలో ఆర్ఎంపిలు గాని, ఇతరత్రా గాని ఏదైనా క్వాలిఫైడ్ డాక్టర్సు వద్ద నేర్చుకుని, వాళ్లు వైద్యం చేయడానికి తయారవుతూ వుంటే, వాళ్లకు ఏదైనా 3-6 నెలల ఒక కోర్సు పెట్టి, ఎక్కడైతే గ్రామాలలో పిహెచ్‌సిలు సరిగా లేక, ఉన్నా సరిగా వైద్యం జరగడం లేదని అనుకుంటున్నామో అక్కడ మా సర్వీసులను రికగ్నయిజ్ చేసి, వాడుకుంటే వాడుకోండి అని అంటున్నారు. బహుశా కొన్ని ఏళ్ల నుంచి ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌లో ఉన్న వాళ్లు, గవర్నమెంటు డాక్టర్స్ అసోసియేషన్‌లో ఉన్న వాళ్లు, అల్లోపతిలో క్వాలిఫైడ్ డాక్టరు ఎవరైతే ఉన్నారో వారి సంఘాలతోను నిరంతరం చర్చలు చేస్తున్నాము. ప్రతిపక్ష నాయకులు నర్సింహయ్య గారితో కూడా ఒకటి రెండు సార్లు చర్చించాము. అల్లోపతి వైద్యంలో కన్‌ఫ్యూజన్ ఎక్కడంటే, simply because he has no Degree అని ఆయనను పర్మిట్ చేయడం లేదు. ఆయనను 'క్వాక్' అనో ఏదో అంటారు. ఏదైనా తప్పు జరిగినపుడు కొన్ని చట్టాల ప్రకారం శిక్షిస్తున్నాము. వంశీకృష్ణ గారు డాక్టరు, ఆయనకు తెలుసు. కాని ఎక్కడైనా అలా చేస్తూ వుంటే అది సరియైనది కాదు. చట్ట రీత్యా చేయడానికి వీలు లేదు. ఏ వైద్యంలో నైపుణ్యం సంపాదించుకుంటారో ఆ వైద్యమే చేయాలి. ఆయుర్వేదం డాక్టరు అల్లోపతి చేసి, ఆపరేషన్ చేస్తాను అంటే చట్ట వ్యతిరేకత అవుతుంది. దీనిని మనం అంగీకరించలేము.

నర్సింహయ్య గారు ఏదో చెప్పబోతున్నారు. కోపగించుకోకుండా అడిగితే చెబుతాను.

శ్రీ నోముల నర్సింహయ్య : ఆయన అనుమతించాలి కదా?

MR. SPEAKER: I don't understand why you are so excited. You cannot compel me like this. Whenever you get Mike, you feel, everything is OK, if not, it is not OK. మీకంత ఆవేశం ఎందుకు? You have been given the maximum opportunity. I am trying to give opportunity to Back Benches. I am trying to accommodate other Members also. ఇద్దరు మెంబర్సు తర్వాత మినిస్టరు గారు సమాధానం చెబుతారు. Again I will come back. Is there any reason for apprehension? Definitely everybody will be accommodted Narasimhaiah garu. I am trying to accommodate Back Benches also. అంత ఆవేశపడటానికి ఏముంది ఇందులో? ఇద్దరు మెంబర్సు తర్వాత, I will ask Minister to reply them. అంతే తప్ప నాకు మాట్లాడే అవకాశం రాలేదు కాబట్టి the House is not going well అంటే? It is not good. ప్రతి ఒక్కరికి అభిప్రాయం ఉంటుంది. చెబుతారు. మీరొక్కరే చెబితే కాదు కదా? There is a lot of Members of Back Benches. You have been asking for supplementaries. You are being given ample opportunity. మీరు రికార్డు చూడండి. నర్సింహయ్య గారూ, you are the Member who has spoken maximum and you are speaking well. It is not that you are deviating. At the same time you have to understand that other Members are also given opportunity. The question Hour is an occasion where the Members of the Back Benches should be given opportunity.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మీరు చెప్పింది వినకుండా ఉండటానికి మేము లేము. దురదృష్టకరం. మేము అనేది, నేచురోపతికి సంబంధించిన అంశం దీనిలో వచ్చింది. నేచురోపతిని ఈ ప్రభుత్వం గాని, గత ప్రభుత్వం గాని, పట్టించుకోవాలనే ఆలోచనతో లేదు. నేచురోపతి వైద్యం పట్ల ప్రజలకు కూడా ఏ రకమైన చైతన్యం లేదు. ఇది పూర్తిగా మన భారతదేశానికి సంబంధించిన వైద్యం. ఈ అంశం గురించే చెబుతానంటే, అదేదో నా స్వంత విషయం అని అనుకుంటే ఎట్లా? సభలో చెప్పవద్దంటే నాకు అక్కరలేదు.

మిస్టర్ స్పీకర్ : మీరు చెప్పింది తప్పు అని నేను అనడం లేదు. పది మంది సభ్యులు అడిగేరు. This is not good. As a Floor Leader, you have to see that others also get an opportunity. That should be our attitude.

శ్రీ నోముల నర్సింహయ్య : నేచురోపతికి సంబంధించిన కాలేజీ ఉంది. డాక్టర్లు తయారై వస్తున్నారు. మా మిత్రులు చాలా మంది చెప్పారు, ఉన్నవి తీసివేస్తున్నారని, ఆందోళన చేస్తున్నారని. అది వాస్తవం. అక్కడున్న మండల ప్రజాపరిషత్‌కు సంబంధించినవి రెవ్యూ చేసి, మండలాల్లో ఉన్న పరిస్థితిని గమనించి, ఒక్కొక్క గ్రామంలో వీలవుతుంది, ఒక్కొక్క గ్రామంలో వీలు కాదు. అసలు ఆయుర్వేద వైద్యానికి రెవ్యూ లేదు. ఆ డాక్టర్సు ఎక్కడ ఉంటారో తెలియదు. ఏ డాక్టర్సు రెవ్యూ చేస్తారో తెలియదు. లోకల్‌గా రెవ్యూ లేదు.

నేచురోపతికి సంబంధించి మేము అనేది, దాని కోసం ప్రత్యేకంగా ఎమ్మెల్యే క్వార్టర్సు ముందు ఉంది. ఒక సిటింగ్‌కి రూ.150 ఇచ్చి మేము వెడుతున్నాము. మీ వద్ద డాక్టర్సు ఉన్నారు. పిహెచ్‌సిలు ఉన్నాయి. వాటిని పిహెచ్‌సిలతో క్లబ్ చేయడం సాధ్యపడకపోతే, మీరు ఏ ఎస్టాబ్లిష్‌మెంటూ ఇవ్వకుండా ఒక్క నేచురోపతి డాక్టర్సు చాలా మంది ఉన్నారు, వారి విల్లింగ్‌నెస్ తీసుకుని వారిని ఇవ్వండి. ప్రతి పిహెచ్‌సికి ఒకరిని ఇవ్వండి. స్టీం బాత్ అనేది పెద్ద పని కాదు.

ఉ . 9 .00

ఆకులు అలములతోనే జరుగుతుంది . సగానికి పైగా జబ్బులు నయం అవుతున్నాయి . ప్రభుత్వం నాచురోపతికి సంబంధించి ఆ రకంగా పెట్టడం వలన ప్రయోజనం ఉంటుంది . ఆ రకంగా పెట్టండి అని అందుకే చెబుతున్నాను . కాకపోతే దానికి కావలసిన అవసరాలేమిటి అనేదానికి ఒక మీటింగ్ వేస్తే వారి సమస్యలు చెబుతారు . మంత్రిగారికి కూడా అర్థం అవుతుందని చెబుతున్నాను .

శ్రీ ఇ . రాజేందర్ (కమలాపూర్) ః స్పీకర్ సర్, అన్ని డిపార్ట్‌మెంట్‌లోను స్పోర్ట్స్ కోటా జివో ఎంఎస్ నెం . 84 ద్వారా అవకాశం ఉంది . కానీ ఈ ఆయుర్వేదిక్ విభాగంలో అమలుచేయడంలేదు . నిన్న కూడా కమీషనర్‌గారిని ఈ విషయం అడిగితే, ఇందులో సరైన క్లారిఫికేషన్ లేదని చెప్పారు . మంత్రిగారు స్పోర్ట్స్ కోటాను ఆయుర్వేదిక్ వింగ్‌లో ఇంప్లిమెంట్ చేయులాని తమరిద్వారా కోరుతున్నాను .

శ్రీ కె . రోశయ్య ః సార్, నర్సింహయ్య, రవీందర్ గార్లు చెప్పింది ప్రభుత్వం కూడా ఆలోచిస్తున్న విధానం . నాచురోపతీకి సంబంధించినంతవరకు భారతదేశంలో మనకు అమీర్‌పేటలో ఉన్న

నాచురోపతి హాస్పిటల్ మాతృసంస్థ అంటే ఆశ్చర్యం లేదు . చాలా పురాతనమైనదిగా ప్రసిద్ధి గాంచింది . దురదృష్టవశాత్తు చాలా కాలం నుండి కొరత ఏర్పడి గానీ, ప్రజల ప్యాట్రనేజ్ తగ్గడం వలన గానీ నిర్లక్ష్యం చేయబడింది . మరొకసారి గత సంవత్సరం నుండి ప్రారంభించి We are trying to strengthen from all angles. మనకున్న 6 శాంక్షన్డ్ పోస్టులు చాలావరకు వేకెంట్‌గా వుంటే, now, we have filled up all the six vacancies. ఇన్‌టేక్ ఆఫ్ స్టూడెంట్స్ ఇదివరకు 30 మాత్రమే ఉంటే లేటెస్ట్‌గా we have enhanced to 50. తరువాత ఇంకొకటి ఏమిటంటే, పురాతనమైన , ప్రసిద్ధికెక్కిన నాచురోపతి వైద్యం తన ప్రాధాన్యతను కోల్పోయింది . జిందాల్ అని, అవనీ, ఇవనీ వస్తున్నాయి . జంటనగరాలలో కూడా నాచురోపతి ప్రాక్టీషనర్స్ బాగా పెరుగుతున్నారు . ఇది కూడా బాగుంది . మనకున్న ప్రిమిసెస్‌ను భద్రంగా కాపాడుకుని, మెరుగైన వైద్యం అందించడానికి సకల ప్రయత్నాలు చేస్తున్నాము . ఈ ప్రయత్నాలలో వారు ఇచ్చిన ఏ సలహా ఉన్నా తీసుకుని, వాటితో అభివృద్ధి చేయడానికి అభ్యంతరం లేదు .

శ్రీ ఇ . రాజేందర్ : సార్, స్పోర్ట్స్ కోటా అన్ని డిపార్ట్‌మెంట్స్‌లోను అమలుచేస్తున్నారు . ఆయుర్వేదిక్ డిపార్ట్‌మెంట్‌లో ఎందుకు అమలుచేయడంలేదని నిన్న కమీషనరు గారిని అడిగితే, జివో క్లారిఫై చేసే తప్పకుండా అమలుచేస్తామని చెప్పారు . దాని గురించి చెప్పండి .

శ్రీ కె . రోశయ్య : సర్, I will get it examined. జిఎడి వారితో మాట్లాడి ఇన్ని చోట్ల అమలుచేస్తూ, ఇక్కడి ఎందుకు లేకుండా ఉందనేది కనుక్కొని వారి సలహా మేరకు రెక్టిఫై చేయడానికి ప్రయత్నం చేస్తాను .

## అదనంగా బి.ఎడ్. సీట్లను మంజూరు చేయుట

ప్రశ్న నెం.182(7379)

సర్వశ్రీ జి . విజయ రామారావు, ఎస్ .రామలింగా రెడ్డి (దొమ్మాట), వి . లక్ష్మీకాంత రావు (హుజూరాబాద్), ఇ . రాజేందర్, సి . లక్ష్మారెడ్డి (నర్సంపేట), ఎం పద్మా దేవేందర్ రెడ్డి (రామాయంపేట), కె.. నగేష్ (ఆలేరు), టి . హరీష్ రావు (సిద్ధిపేట), ఇ . రవీందర్ రెడ్డి (ఎల్లారెడ్డి), టి . పద్మారావు (సికింద్రాబాద్) – గౌరవనీయులైన పాఠశాల విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. ఉన్నత విద్యాశాఖ, ప్రాథమిక విద్యాశాఖల మధ్య సమన్వయం లోపించడం వలన, జాతీయ విద్యామండలి నిర్లక్ష్యవైఖరి వల్ల రాష్ట్రానికి అదనంగా రావలసిన 15,000 బి .ఇడి సీట్ల అవకాశం, వాటిలో తెలంగాణా ప్రాంతం 9,000 సీట్లను కోల్పోయిన విషయం వాస్తవమేనా ?

ఆ. కొన్ని కాలేజ్‌లు నేషనల్ కౌన్సిల్ ఫర్ బిఇడి, డి .ఇడి నుండి అనుమతి పొందినప్పటికీ రాష్ట్రప్రభుత్వానికి చెందిన అధికారుల నిర్యక్ష్యవైఖరి వల్ల ఈ అవకాశాన్ని కోల్పోయారన్న విషయం కూడా వాస్తవమేనా ?

ఇ. అయితే, సంబంధిత అధికారులపై తీసుకున్న చర్య ఏమిటి ?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి(శ్రీమతి ఎస్ . రాజ్యలక్ష్మి):**

అ. లేదండీ .

ఆ. లేదండీ .

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

డా . జి . విజయ రామారావు : స్పీకర్ సర్, మంత్రిగారు చెప్పిన సమాధనం వాస్తవానికి చాలా దూరంగా ఉంది . రాష్ట్రవ్యాప్తంగా 353 బిఇడి కాలేజ్‌లు ఉన్నాయి . అందులో 38 వేల మంది విద్యార్థులు ఉన్నారు . బిఇడి ఎంట్రన్స్ పరీక్ష కొరకు 1 లక్ష 30 వేల మంది విద్యార్థులు ఎడ్‌సెట్ పరీక్ష రాశారు . అందులో వందకు పైగా బిఇడి కాలేజ్‌ల ఎడ్మిషన్లలో గందరగోళం జరిగింది . రాష్ట్రవ్యాప్తంగా 15 వేల మంది స్టూడెంట్స్ జాబితాలో లేకపోవడం, తెలంగాణా ప్రాంతంలో 9 వేల సీట్లకు ప్రమాదం ఏర్పడింది . ఈ కాలేజ్‌లకు పర్మిషన్ ఇవ్వగలిగిన అధికారం ఉన్న వారు జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి . వారిద్వారా పర్మిషన్ వచ్చిన తరువాత ప్రాధమిక విద్యాశాఖ వారు సరైన సమయంలో ఈ కాలేజ్‌లలో ఎడ్మిషన్ చేసుకునేదానికి పర్మిషన్ ఇవ్వకపోవడం వలన ఇది, పార్లమెంటు ద్వారా అధికారం పొందిన జాతీయ ఉపాధ్యాయ మండలి అనుమతించిన తరువాత మన ప్రాధమిక విద్యా మండలి, ప్రైమరీ, హయ్యర్ ఎడ్యుకేషన్ శాఖవారు చేసిన కోర్టు ధిక్కారం అవుతుంది . దీనివలన చాలామంది విద్యార్థులు ఎడ్మిషన్ పొందలేని పరిస్థితి వచ్చింది . రాష్ట్రవ్యాప్తంగా 70 కళాశాలల్లో మైనారిటీ కాలేజ్‌లు ఉన్నాయి అందులో 70 శాతం విద్యార్థులకు మైనారిటీ క్యాటగరీ క్రింద ఎడ్మిషన్స్ ఇవ్వాలి . 12 కళాశాలల్లో ఒక్క మైనారిటీ విద్యార్థికి కూడా ఇవ్వకుండా జనరల్ క్యాటగరైజ్ చేశారు . మైనారిటీ పేరుమీద పర్మిషన్ తీసుకుని ఎడ్మిషన్లలో ప్రాధాన్యత కల్పించకుండా జనరలైజేషన్ చేసి బహిరంగ మార్కెట్‌లో సీట్లను అమ్ముకున్నారు . మరి ప్రతి సంవత్సరం, ఒకవైపు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది . సరైన సమయంలో ఎడ్మిషన్ ఇవ్వక, బిఇడి ట్రైనింగ్ పూర్తిచేయక, ఉపాధ్యాయులను ఎంపిక చేయకపోవడం వలన విద్యాబోధన కుంటుపడుతుంది . ఎడ్మిషన్లు ఇవ్వడంలేదు . నిర్లక్ష్యం చేస్తూ, జాప్యం చేస్తూ, ఇవ్వాల్సినవారికి ఇవ్వకుండా , నింపాల్సిన బిఇడి సీటుస్ల నింపకుండా ప్రభుత్వ జాగ్రత్త తీసుకోకపోవడం వలన సీట్లకు ప్రమాదం ఏర్పడింది . మంత్రిగారు అంతా సవ్యంగా జరిగిందని సమాధనం చెబుతున్నారు . మీరు మైనారిటీ సంస్థలకు పర్మిషన్ ఇచ్చినదాంట్లో, జనరలైజ్ చేసి బహిరంగ మార్కెట్‌లో అమ్ముకున్న కళాశాలలు ఎన్ని ? వారిపట్ల ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి ? 15 వేల సీట్లు గల్లంతు కావడానికి కారణమైన అధికార యంత్రాంగం ఎవరు ? వారిపట్ల ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి ? మంత్రిగారు స్పష్టంగా సమాధనం చెప్పాలని మీద్వారా మనవిచేస్తున్నాను .

శ్రీమతి ఎన్ . రాజ్యలక్ష్మి : అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడుతూ ఇప్పటికి 353 కాలేజెస్ ఉన్నాయని చెప్పారు .. నేను కొంచెం దానిని కరక్టు చేస్తున్నాను . రాష్ట్రంలో మొత్తం 343 బిఇడి కాలేజెస్ ఉన్నాయి . అందులో 38,149 సీట్లు ఉన్నాయి . ఇవి కాకుండా ఎన్‌సిటిఇ కొత్తగా మరొక 161 కళాశాలలకు ఆమోదం ఇవ్వడం జరిగింది . దీనిప్రకారం 16,100 సీట్లు అదనంగా వస్తాయి . మరొక మాట కూడా గౌరవసభ్యులు మాట్లాడుతూ అన్నారు . కోర్టు ధిక్కారం ప్రభుత్వం చేస్తుంది, మంత్రిగారు చేస్తున్నారు అని చాలా పెద్దమాట వాడారు . ఇది చాలా, వారు మాట్లాడాల్సిన మాట కాదని నేను అనుకుంటున్నాను . పూర్తి సమాచారం చెబుతాను, వారి అనుమానం ఎక్కడ వుందో దానిని గమనించాలని కోరుతున్నాను . గతంలో రాష్ట్రప్రభుత్వం ఎన్‌వోసి ఇచ్చిన తరువాత ఎన్‌సిటిఇ ఆమోదం

ఇచ్చేది . ఈ సంవత్సరం రాష్ట్రప్రభుత్వ ఎన్‌వోసి లేకుండానే ఎన్‌సిటిఇ ముందుగా ఆమోదం ఇచ్చి ఆ తరువాత రాష్ట్రప్రభుత్వ సిఫారసు కోసం పంపడం జరిగింది . ఈ విధంగా ఇప్పటికి దశలవారీగా 161 కొత్త బిఇడి కళాశాలల ఏర్పాటుకు ఎన్‌సిటిఇ ఆమోదం ఇచ్చిన మాట వాస్తవం . రాష్ట్రప్రభుత్వం సిఫారసుల కోసం రాష్ట్రస్థాయిలో మార్గదర్శక సూత్రాలను తయారుచేయడానికి , కళాశాలల తనిఖీకి ఉన్నతస్థాయి సంఘం నియమించడం జరిగింది . రాష్ట్రప్రభుత్వం 60 రోజులలో వారి సిఫారసులు పంపాలని ఎన్‌సిటిఇ వారు కోరారు . అయితే, గతంలో ప్రభుత్వ పరిధిలో కేవలం 4 బిఇడి కాలేజ్‌లు, 23 డిఎడ్ కాలేజెస్ ఉన్నాయి . ఇప్పుడు 343 బిఇడి కాలేజెస్, 23 బిఇడి కాలేజెస్‌కు అదనంగా 161 కొత్త డిఎడ్ కాలేజెస్ వచ్చినందున ప్రైవేటు కాలేజెస్ సంఖ్య బాగా పెరిగింది . ఎడ్‌సెట్ నిర్వహణ, ఎడ్మిషన్ ప్రాసెస్, కోర్టు కేసులు ఇతర కారణాల వలన పనిభారం పెరిగిన మాట వాస్తవం . అందువలన తగినంత సిబ్బంది లేనికారణంగా ఇనస్పెక్షన్‌లో కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవం . ఇవన్నీ ఇనస్పెక్షన్ పూర్తయి, పర్మిషన్ వచ్చిన తరువాత కళాశాలలన్నీ వచ్చే విద్యా సంవత్సరం నుండి పనిచేస్తాయి . ఎవరూ బాధ పడవలసిన అవసరం లేదు .

ఉ.9.10

అట్లాగే కళాశాలలకు ఎన్.సి.టి.ఇ. వారు అనుమతినివ్వడం అంటే, కండిషనల్ అనుమతినిచ్చారు. మొత్తం అనుమతిని ఇచ్చిన 161 కళాశాలల్లో 86 కళాశాలలకు ఎన్.సి.టి.ఇ. కండిషనల్ అనుమతిని ఇవ్వడం జరిగింది. వీటికి సంబంధించి పూర్తి స్థాయి సిబ్బంది వున్నారో లేదో చూసిన తరువాత దీనిని తిరిగి ఎన్.సి.టి.ఇ.కి పంపించవలసిన అవసరం వుంది. సిబ్బందిని నియమించే ప్రక్రియకు సంబంధించి వారే చూస్తున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం కాని, సీట్లు కోల్పోవడం కాని జరగడం లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో ఈ రోజు డీవియేషన్లకు పాల్పడిన బి.ఎడ్ కళాశాలల్లో సీట్లను ముందుగా నిలిపివేసిన మాట వాస్తవం, డీవియేషన్లకు పాల్పడిన వారి మీద చర్యలు తీసుకోవడం కూడా జరిగింది.

అయితే వారి విజ్ఞప్తిని పరిశీలించిన తరువాత కొంత పెనాల్టీ వేసి, తిరిగి వాటిని అన్నిటినీ పునరుద్ధరించడం జరిగింది. ఈ ఏడాది కౌన్సిలింగ్ సక్రమంగా జరుగుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఎటువంటి డీవియేషన్లూ లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గతంలో జరిగిన డీవియేషన్లు గురించి కూడా మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేయాలి. మెథడాలజీ డీవియేషన్లు జరిగాయి. మైనారిటీ సీట్లు నాన్ మైనారిటీ క్యాటగిరీ వారికి ఇవ్వడం జరిగింది. మెరిట్ లిస్ట్‌లో లేని వారికి సీట్లను కేటాయించడం జరిగింది. డి.ఇ.ఒ. ఆమోదం కోసం మెరిట్ లిస్ట్‌ను సమర్పించకుండానే వారికి సీట్లను కేటాయించడం జరిగింది. ఇన్ని పొరపాటు చేసినపుడు వారి మీద కొన్ని క ఠిన చర్యలను తీసుకోవడం జరిగింది.

అట్లాగే సీట్లు కోల్పోయిన బి.ఎడ్. కాలేజీలకు నష్టం జరిగిందని ఆవేదనను వ్యక్తం చేసారు. 2006-07లో ఎన్.సి.టి.ఇ. బి.ఎడ్.కళాశాలలకు అనుమతినిచ్చింది. అప్పటికే డి.ఎడ్, బి.ఎడ్., క్లాసులు ప్రారంభమయ్యాయి. ఈ కాలేజీలు సిబ్బందిని నియమించుకోవాలి, యూనివర్సిటీ అఫిలియేషన్ రావాలి, ఇవన్నీ కూడా సమకూర్చుకున్న తరువాత 2007-08 విద్యా సంవత్సరం నుంచీ ఆ కాలేజీలు పని చేస్తాయని మీ

ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అట్లాగే ప్రతి ఏడాది నిబంధనలను ఉల్లంఘించిన కళాశాలల మీద ప్రభుత్వం భారీగా పెనాల్టీ విధించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

మైనారిటీ అభ్యర్థుల సీట్లను ఇతర అభ్యర్థులకు ఇచ్చినట్లయితే ప్రతి సీటుకూ రు.25000 పెనాల్టీ విధించడం జరిగింది. మెరిట్ జాబితాలో లేని వారికి సీట్లను కేటాయిస్తే, ఒక్కొక్క సీటుకు రు.50,000 చొప్పున పెనాల్టీని విధించడం జరిగింది. డి.ఇ.ఒ.లకు మెరిట్ లిస్ట్ సమర్పించకపోతే ఒక్కొక్క సీటుకు లక్ష రూపాయల పెనాల్టీని విధించడం జరిగింది. ఇన్ని జాగ్రత్తలు తీసుకుంటే, రూల్స్ ప్రకారం పర్మిషన్లు తీసుకు రావడానికి ప్రయత్నాలు చేస్తే, ఎక్కడ అలక్ష్యం జరిగిందని ఏ అధికారి మీద చర్య తీసుకోవాలని గౌరవ సభ్యులు కోరుతున్నారో నాకైతే అర్థం కావడం లేదు.

ఈ కళాశాలలకు అనుమతినిచ్చే విషయంలో ఎన్.సి.టి.ఇ. కాని, రాష్ట్ర ప్రభుత్వం కాని, విశ్వవిద్యాలయాలు కాని, అన్నీ కూడా సమన్వయంతోనే పనిచేస్తున్నాయని మరొకసారి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తునాను. ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత వచ్చే ఏడాది నుంచి తప్పనిసరిగా కొత్త కళాశాలలు పనిచేస్తాయని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

డా. జి.విజయ రామారావు : అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో మైనారిటీ సంస్థలలో మైనారిటీ వర్గాలకు కాకుండా, ఇతరులకు అడ్మిషన్లు ఇచ్చిన సందర్భంగా వారి పైన పెనాల్టీ వేసామని చెబుతున్నారు. మైనారిటీ వారికి కాకుండా ఇతరులకు సీట్లను ఇచ్చిన సందర్భంగా ఒక్కొక్క సీటుకు రు.25000, మెరిట్ లేకుండా అడ్మిషన్ ఇస్తే సీటుకు రు.50,000 పెనాల్టీ వేసినట్లుగా చెప్పడం చాలా హాస్యాస్పదం. మేనేజ్‌మెంట్ వారు లక్షలాది రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నారు, డొనేషన్లను వసూలు చేస్తున్నారు. అటువంటి సందర్భంలో మీరు వేసే రు.25000 పెనాల్టీ కట్టడం వారికి కష్టతరమా ? ప్రభుత్వ పరంగా పెనాల్టీ వేయడంలో వున్న ఆంతర్యం ఏమిటి ?

మీరు మైనారిటీ వర్గాలకు అడ్మిషన్లు ఇవ్వకపోయినా పరవాలేదు, మేము వేసే నామమాత్రపు పెనాల్టీని మీరు చెల్లించండి, అడ్మిషన్లకు మెరిట్ వున్నా లేకపోయినా పరవాలేదు, మైనారిటీలు కాకపోయినా పరవాలేదు, అడ్మిషన్లు మాత్రం ఇవ్వండని చెప్పినట్లుగానే వుంది. అందువల్ల నిబంధనలను డీవియేట్ చేస్తున్న విద్యా సంస్థలను ప్రోత్సహించడం అవుతుందా, పేద వర్గాల పక్షాన, పేద విద్యార్థుల పక్షాన నిర్ణయం తీసుకున్నట్లు అవుతుందా ? ఉన్నత వర్గాల పట్ల, నిబంధనలను ఉల్లంఘిస్తున్న విద్యా సంస్థల పట్ల ఉదాశీనంగా వ్యవహరించడం, వారికి రక్షణ ఇవ్వడం తప్ప మరొకటి కానే కాదు. ఇంకొక అంశం ఏమిటంటే, పెనాల్టీ పద్ధతిని మానుకోవాలి. మైనారిటీలకు కాకుండా వేరే వారికి వీరి సీట్లను కేటాయించి అడ్మిషన్లు జరిపినట్లయితే, ఆ కళాశాలల గుర్తింపును పూర్తిగా రద్దు చేయాలే తప్ప, ఏదో నామ మాత్రపు పెనాల్టీని వేస్తే, ఆ సంస్థలను ప్రోత్సహించడంలో న్యాయం లేదు.

తరువాత పోయిన సంవత్సరం అడ్మిషన్లు సక్రమంగా జరగలేదు, అవి ఈ సంవత్సరంలో జరుగుతాయనే మాట మంత్రి గారు స్పష్టంగా చెప్పవలేదు. పోయిన సంవత్సరం జరుగవలసిన అడ్మిషన్లలో 15000 సీట్లలో అడ్మిషన్లు, నిబంధనలను సరిగా పాటించకపోవడం వల్ల పోయాయి కదా, వాటిలో ఈ సంవత్సరం రెగ్యులర్‌గా జరిగే అవకాశాలు వున్నాయని మంత్రి గారు సమాధానం చెబుతున్నారు. పోయిన

సంవత్సరం 15000 సీట్ల గురించి తేల్చవలసిన అవసరం వుంది, వాటిని గురించి మంత్రి గారు వివరంగా చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు సమాధానంలో చాలా స్పష్టంగా చెప్పారు. ప్రభుత్వం వైపు నుంచి నడిపే కళాశాలలు నామమాత్రంగా వున్నాయి, ప్రైవేటు పరంగా వందల సంఖ్యలో ఈ కాలేజీలు నడుస్తున్న పరిస్థితి వుంది. ఉపాధ్యాయుల శిక్షణకు సంబంధించిన బి.ఎడ్, డి.ఎడ్ కళాశాలలు పూర్తిగా ప్రైవేటు పరంగానే వున్నాయని అర్ధమవుతోంది. సీట్ల విషయంలో అవకతవకలు జరిగాయని మంత్రి గారు చెప్పారు. అటువంటి వాటిని గురించి అతి సామాన్యంగా, సునాయాసంగా తీసుకోవాలనే పద్ధతిలో ఆలోచించడం కరెక్ట్ కాదు. మేనేజ్‌మెంట్ కోటా అనే పేరుతో లక్షలాది రూపాయలను వసూలు చేస్తూ వ్యాపార సంస్థలుగా మారిపోయిన పరిస్థితి వుంది. మైనారిటీ కాలేజీలకు సంబంధించి పూర్తిగా అధ్వాన్నమైన పరిస్థితి వుంది. అక్కడ మెరిట్ కోటా ఎంత, మేనేజ్‌మెంట్ కోటా ఎంత అనేది మంత్రి గారు తెలియజేయాలని కోరుతున్నాను. అట్లాగే మైనారిటీ కాలేజీలలో అవకతవకలు జరిగినపుడు వారికి ఒక్కొక్క సీటుకు రు.25000, 50,000 ఫైన్ వేయడం కరెక్ట్ కాదు. అటువంటి వారి కళాశాల గుర్తింపును రద్దు చేస్తే మరొకసారి అటువంటి తప్పులు చేయకుండా వుంటారు.

మన రాష్ట్రంలో కొత్తగా వచ్చిన కళాశాలలను కలుపుకుంటే, 55000 సీట్లకు పైబడి మన రాష్ట్రంలో వున్నాయని అర్ధమవుతోంది. ఇప్పటికి అన్ని సీట్లూ భర్తీ అయ్యాయా, ఇంకా సీట్లు వున్నాయా ? ఉంటే, వాటిలో అడ్మిషన్లు చేసే అవకాశం వుందా ?

శ్రీ ఎం.ఎ.గఫూర్ (కర్నూలు) : అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడుతూ మా మధ్యన సమన్వయం వుందని అన్నారు. ఎన్.సి.టి.ఇ.కూ, ప్రభుత్వానికీ మధ్య సమన్వయం వుందని అన్నారు. మంత్రి గారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండానే ఎన్.సి.టి.ఇ. 160 కాలేజీలకు పర్మిషన్ ఇచ్చారని వారే చెప్పారు. అంటే సమన్వయం లేదని ఒక వైపున చెబుతూనే మరొక వైపున వున్నదని చెబుతున్నారు. రెండో విషయం, మైనారిటీ కాలేజిలకు ఏ ప్రాతిపదికన అనుమతిని ఇస్తున్నాము ? మైనారిటీల యొక్క అభివృద్ధి కోసమని ఇస్తున్నాము. అయితే పర్మిషన్లు మాత్రం మైనారిటీ స్టేటస్‌తో పొందిన తరువాత, మొత్తమంతా నాన్ మైనారిటీ స్టూడెంట్స్‌తో నింపుతున్నారు. మైనారిటీ స్టేటస్‌ను వ్యాపారానికి వాడుకుంటున్నారు. మన రాష్ట్రంలో మైనారిటీ సంస్థల పేరుతో వందల కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతోంది. మంత్రి గారికి ఈ విషయం తెలుసో తెలియదో.

ప్రతి కాలేజీలోనూ మేనేజ్‌మెంట్ కోటా అనేది ఒకటుంటుంది. ఆ కోటా నుంచి నాన్ మైనారిటీ విద్యార్థులకు సీట్లను ఇస్తే పరవాలేదు. కాని మైనారిటీ విద్యార్థుల సీట్లను వందల వేల కోట్ల రూపాయలకు అమ్ముకుంటున్నారు. అటువంటి వారిపై ఎందుకు చర్య తీసుకోవడం లేదు ? ఆ విషయాలను మంత్రిగారు వివరంగా చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను.
ఉ.9.20

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి : అధ్యక్షా, నేను ముందుగానే తెలియజేసాను. రాష్ట్రంలో డీవియేషన్లకు పాల్పడిన బి.ఎడ్. కళాశాలలకు అనుమతిని నిలిపివేసిన మాట వాస్తవం. ఆ చర్య తీసుకున్నామని తెలియజేయడం జరిగింది. అయితే ఎంతోమంది ప్రతినిధులు కాని, కళాశాల యాజమాన్యాలు కాని అటువంటి పొరపాట్లు మళ్లీ జరగవని హామీ ఇచ్చిన తరువాత వారి విజ్ఞప్తిని పరిశీలించి పెనాల్టీస్‌ను వేయడం జరిగింది. మేము ఇన్ని సంవత్సరాలు కాలేజీలను నడిపాము, మాకు ఇంత అనుభవం వుంది, ఇంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వుంది, ఇంత ఖర్చు చేసుకున్నామని విజ్ఞప్తి చేసుకుంటే, వారి విజ్ఞప్తిని పరిశీలించిన తరువాత, ఈ పెనాల్టీని వేసి వాటిని పునరుద్ధరించడం జరిగింది.

అయితే ఈ సంవత్సరం మాత్రము కౌన్సిలింగ్ సక్రమంగా జరుగుతున్నది. మైనారిటీ సంస్థలలో మైనారిటీలకు సంబంధించిన అడ్మిషన్లు సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జరుగుతున్నాయి. రెండవ దశ అడ్మిషన్లు కూడా కొనసాగుతున్నాయి. అట్లాగే మైనారిటీ అడ్మిషన్లలో ప్రభుత్వ ప్రతినిధిని నియమించి, ఎటువంటి డీవియేషన్లూ లేకుండా చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. అంతే కాకుండా మెరిట్ కోటా ఎంతని అడిగారు. మెరిట్ కోటా 80 %, మేనేజ్‌మెంట్ కోటా 20%.

బి.ఎడ్. కళాశాలల ఏర్పాటుకు సంబంధించి వివిధ శాఖల ద్వారా కాకుండా ప్రత్యేకంగా ఒక డైరక్టరేట్‌ను నియమించే ప్రతిపాదన కూడా ప్రభుత్వం ముందర పెట్టడం జరిగింది. ఎందుకంటే, నేను గతంలో చెప్పినట్లుగా, 4 బి.ఎడ్, 23 డి.ఎడ్. కళాశాలలు వుండి, ఒక శాఖ ద్వారా పనులు జరిగేవి కాని ఇప్పుడు చాలా కళాశాలలు వచ్చాయి కాబట్టి వీటిని నియంత్రించడానికి గాని, పర్యవేక్షించడానికి గాని కష్టమవుతోంది కాబట్టి, వీటికి ప్రత్యేకమైన డైరక్టరేటును ఏర్పాటు చేయాలని ఆలోచించడం జరిగింది. గఫూర్ గారు సమన్వయం గురించి చెప్పారు. గఫూర్ గారు మాట్లాడుతూ, ఒక సమాధానంలో సమన్వయం వుందని చెప్పానని, ఇంకొక చోట లేదని చెప్పానని చెప్పడం జరిగింది. అనుమతులు అన్నీ ఎన్.సి.టి.ఇ. నుంచి ఆలస్యంగా వచ్చిన కారణంగా, అప్పటికే అడ్మిషన్ల ప్రక్రియ మొదలైన కారణంగా ఈ సంవత్సరం కొత్త కళాశాలలను ప్రారంభించలేకపోయాము కాబట్టి వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తామని చెప్పడం జరిగింది.

## ఇందిరమ్మ చెరువు పథకం

ప్రశ్న నెం.183(6915)

Sri Nadendla Manohar (Tenali) - Will the Hon'ble Minister for Rural Development, Rural Water Supply and Employment Generation be pleased to state:

a) The quantum of amount allocated to Indiramma Cheruvu Padhakam; and
b) If so, the details thereof?

**MINISTER FOR RURAL DEVELOPMENT, RWS&EG(SRI D. SRINIVAS):**

a) No separate allocation for Indiramma Cheruvu Programme has been made. his programme is part of AOREGS under NREGA
b) Does not arise.

శ్రీ నాదెండ్ల మనోహర్ : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఇచ్చిన సమాధానం చాలా దురదృష్టకరం. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం ఇంత గొప్ప పథకాన్ని చేపట్టింది. గతంలో గ్రామాలలో దశాబ్దాల నుండీ

నిరుపయోగంగా వుండే చెరువులను మరొకసారి మరమ్మతులు చేసి ఉపయోగంలోకి తీసుకువచ్చే గొప్ప కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యమంత్రిగారే స్వయంగా విజయనగరం జిల్లాలో దాదాపు రు.572 కోట్లతో ఇందిరమ్మ చెరువు పథకాన్ని ప్రారంభించారని పత్రికలలో కూడా వచ్చింది. As regards the first question i.e. the quantum of amount allocated to Indirama Cheruvu Pdhakam, the Hon'ble Minister has stated in his reply that no separate allocation allocation has been made for this programme. వాస్తవంగా దాదాపు 11,545 చెరువులకు వర్తించేటట్లుగా ఫస్ట్ ఫేజ్‌లో 13 జిల్లాలలో ప్రారంభించిన గొప్ప పథకం ఇది. ఇది ఒక మినీ జలయజ్ఞం లాంటి పథకం. సుమారు 6,85,000 ఎకరాలకు ఈ పథకం ద్వారా ఇరిగేషన్ ఫెసిలిటీస్‌ను అందించే కార్యక్రమం ఇది. నేను మీద్వారా, I request the Hon'ble Minister kindly to give an elaborate reply regarding this whole exercise. ఎన్ని జిల్లాలను ఐడెంటిఫై చేసాము, ఈ సంవత్సరం ఏ ఏ జిల్లాలకు ఎంతెంత వర్తిస్తుంది, మరమ్మత్తులకు ఐడెంటిఫై చేసిన మొత్తం ట్యాంకులు ఎన్ని అనేది చెప్పాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఘంటా మురళీ రామకృష్ణ (చింతలపూడి) : అధ్యక్షా, ఇందిరమ్మ చెరువుల కార్యక్రమం చాలా ముఖ్యమైనది. వెస్ట్ గోడావరి జిల్లాలోని, నా నియోజక వర్గమైన చింతలపూడిలో అన్నీ చెయిన్ ఆఫ్ టాంక్స్ వున్నాయి. ఒక ట్యాంక్ నిండిన తరువాత ఇంకొక ట్యాంకు నిండడం – అట్లా వుంటుంది. వీటికి ఆర్.ఐ.డి.ఎఫ్., నాబార్డు ఫండ్స్ సిక్స్త్ ఫేజ్, సెవెంత్ ఫేజ్‌ల నుంచి ఫండ్స్‌ను ఇందిరమ్మకు మళ్లించాము. గ్రామాలలో చెరువులకు గండ్లు పడిన తరువాత, వాటిని రిపేర్ చేయించే పరిస్థితి లేదు. అప్ ల్యాండ్ ఏరియా అయిన ఖమ్మం జిల్లా కాని, పశ్చిమ గోదావరి జిల్లా కాని, అటవీ ప్రాంతంలో వర్షాలు పడితే అవి చెరువులకు చేరి, వాటికి గండ్లు పడి, డెల్టా ఏరియాలు పాడయ్యే పరిస్థితి వచ్చింది. ఇందిరమ్మ పథకం చాలా మంచిది. దీనిని చెరువులకు రిపేర్ చేయించడానికి కేటాయించాలి.

కొన్ని జిల్లాలలో ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ ఏమీ లేదు. ఈ చెరువులలో చారెడు మట్టి తీసి కట్టమీద వేసే పరిస్థితి లేక అధ్వాన్నంగా వున్నాయి. నా నియోజక వర్గమైన చింతలపూడిలో 2000 చెరువులకు పైబడి ట్యాంకులు వున్నాయి. అవి రిపేర్లకు నోచుకోకుండా వున్నాయి. ఇందిరమ్మ పథకానికి డబ్బు కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు మనోహర్ గారి ఉత్సాహం చాలా ఎక్కువగా వుంది. ఆ ఉత్సాహంలో ఆయన నా జవాబును కరెక్ట్‌గా అర్థం చేసుకోలేదు. నేను ఏమన్నాను, దీనికి స్పెసిఫిక్ అలొకేషన్ లేదు, as this programme is part of APREGS under NREGA. అన్నాను. ఎన్.ఆర్.ఇ.జి.ఎ. ఫండ్స్‌కు ఎంత లిమిట్ ? దానికి sky is the limit. ఎంత ఖర్చు పెట్టుకుంటే, అంతా లిమిటే. ఎప్పుడైతే స్పెసిఫిక్ అలొకేషన్ లేదో, I said that this question does not arise. గౌరవ సభ్యులకు ఎంతైతే ఉత్సాహం వుందో, ఆ విధంగానే ఉత్సాహంతో రాష్ట్రంలో కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.

టోటల్ ఎం.ఐ. ట్యాంకులు మన రాష్ట్రంలో ఐడెంటిఫై చేసినవి 11,935. అందులో 11,764 ట్యాంకులకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వడం జరిగింది. ఇవి కాని కంప్లీట్ చేసుకుంటే, 9.47 లక్షల ఎకరాలలో ఆయకట్టు స్టెబిలైజ్ అవుతుంది. Total number of works already grounded 6041 and the total estimated amount for these works is about Rs. 918 crores. ఇంత వరకూ అయిన ఎక్స్‌పెండిచర్ రు.6.35 లక్షలు. ఇది ఒక బృహత్తరమైన కార్యక్రమం. నేను మా ముఖ్యమంత్రి గారికి ఒక బ్రహ్మాండమైన

ఆలోచన వచ్చిందని అంటే, నేను 24 గంటలూ ముఖ్యమంత్రి గారిని ప్రెయిజ్ చేస్తున్నానని అంటారు, ఏమి చేస్తాం, ఆయన చేసే పనులు అట్లా వున్నాయి.

ఎన్.ఆర్.ఇ.జి.ఎ. ప్రోగ్రామ్‌ను యావత్ భారతదేశంలోనే మన రాష్ట్రం సక్రమంగా వినియోగించుకుంటున్నది. మన ముఖ్యమంత్రి గారు ప్రతి గ్రామంలో ఒక ట్యాంకును తీసుకుని, దాని యొక్క ఒరిజినల్ కెపాసిటీకి దానిని తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. దీంట్లో కొన్ని ఆటంకాలు, బుషెస్ వంటివి ఏమైనా ఎదురైతే, రిపేర్లు వుంటే, మెషీన్లు యూజ్ చేయవలసిన అవసరం వుందని అనుకుంటే, వాటినన్నిటినీ క్లియర్ చేసే బాధ్యత మైనర్ ఇరిగేషన్ మీద పెట్టారు. ఆ తరువాత చేపట్టవలసిన పనులను ఎన్.ఆర్.ఇ.జి.ఎ. ద్వారా చేపట్టి, అవసరమైతే, రిపేర్స్ ఆఫ్ స్లూయిసెస్‌కు 40 % అమౌంట్‌ను మెటీరియల్ కంపోనెంట్ క్రింద యూజ్ చేసుకుని రిపేర్స్ చేసుకోవచ్చు. అటువంటి అవకాశాన్ని వారు కల్పించారు. అదృష్టవశాత్తు 13 జిల్లాలలో ఈ కార్యక్రమం వుండేది ఇప్పుడు ఇంకొక 6 జిల్లాలు వచ్చి చేరాయి. ఆ 6 జిల్లాలలో ఐడెంటిఫై చేసే కార్యక్రమం జరిగింది. ఆ 6 జిల్లాలకు సంబంధించిన శాసన సభ్యులతో సెకండ్ ఏప్రిల్ నుంచి వచ్చే సెషన్‌లో I am going to convene a meeting with the officers concerned and discuss with them as to how to go ahead with the implementation of this important programe.

ఇక మూడే మూడు జిల్లాలు మిగిలి వున్నాయి. కాబట్టి ఈ ప్రోగ్రామ్ చాలా బ్రహ్మాండంగా జరుగుతోంది. కాని ఈ సమ్మర్ ఎక్కువైన కొద్దీ పని ఎక్కువ అవుతోంది. అదృష్టవశాత్తు లాస్ట్ ఇయర్ వర్షాలు బాగా పడ్డాయి కాబట్టి ఇంకా చెరువులలో నీరు వుంది.

ఉ.9.30

ఓవరాల్‌గా in the concept of saturation ఒక సంవత్సరమైన తరువాత, ఒక చెరువు అయిన తరువాత, మరొకటి తీసుకొని, గ్రామాలలో ఉన్న అన్ని చెరువులను తీసుకోవాలని ప్రభుత్వం అనుకుంటోంది. సభ్యులు మురళి గారు మాట్లాడారు. మూడు జిల్లాలు దింట్లో లేవు. అందులో వెస్ట్‌గోదావరి జిల్లా కూడా లేదు. దీని గురించి ముఖ్యమంత్రి గారితో, ఇరిగేషన్ మంత్రి గారితో మాట్లాడి ఇంక్లూడ్ చేయించుకోండి. వచ్చే సంవత్సరం ఈ మూడు జిల్లాలను కూడా యింక్లూడే చేయించే ప్రయత్నం చేస్తాము. ఇరిగేషన్ ద్వారా చేయించే వాటిని, ఇరిగేషన్ మంత్రి గారి ద్వారా చేయించుకొనే ప్రయత్నం చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు:-అధ్యక్షా, 'ఇందిరమ్మ చెరువులు' కార్యక్రమంలో ఒక టెక్నికల్ ప్రాబ్లం ఉంది. పూడిక తీసిన మట్టిని ట్రాక్టర్స్ ద్వారా కట్టపై వేయాలంటే వంద మీటర్ల లీడ్ ఇచ్చారు. ఒక ట్రిప్పుకి రూ.30గా పెట్టడం జరిగింది. వంద మీటర్స్ లీడ్‌లో ట్రాక్టర్ రావడం లేదు. చాలా చోట్ల పనులు కట్టపై మట్టి వేసి, మళ్లీ పూడిక తీసిన దగ్గర నుండి కట్టపై వేయడానికి దాదాపు 400 నుండి 500మీటర్స్ ఔతోంది. ట్రాక్టర్ ఓనర్స్ రేటు గిట్టుబాటు కావడం లేదని, డీజిల్ పైసలు కూడా రావడం లేదని అంటున్నారు. రికార్డుల్లో వంద మీటర్స్ అని పెట్టారు. ఈ రేటుని 40 నుండి 45 రూపాయలుగా పెడితే, చెరువులో పూడిక తీసే పనులు బాగా చేయవచ్చని ఫీల్డులో వారు చెపుతున్నారు. కాబట్టి, రేటుని పెంచితే సమస్య పరిష్కారమౌతుందని. చెరువు పూడిక పనులు ముమ్మరంగా జరుగుతాయని తెలియజేస్తున్నాను.

మెటీరియల్ కాంపోనెంట్ విషయంలో చెరువులుపూడిక తీస్తున్నారు. తెగిపోయిన చెరువులు, వాటి తూముల రిపేర్స్ విషయంలో 40% వరకు మెటీరియల్ కాంపోనెంట్‌తో పనులు చేపట్ట వచ్చని చెప్పడం జరిగింది. ఎక్కడా కూడా అధికారుల్లో క్లారిటీ లేదు. ఇంతవరకు ఒక మెటీరియల్ కాంపోనెంట్‌తో పనులు అయినట్లు వివరాలు లేవు. మా జిల్లాలో, నా నియోజకవర్గంలో, చాలా సందర్భాలో అడిగినా స్పష్టత లేదు. వారు పై నుండి ఆదేశాలు రావాలని అంటున్నారు. లేబర్ వర్క్ మాత్రమే చేస్తున్నారు. మెటీరియల్ కాంపోనెంట్ విషయంలో స్పష్టత రావాలని అంటున్నారు. దీని విషయంలో స్పష్టత రావాల్సిన అవసరం ఉందంటున్నారు. పూడిక తీస్తే, వర్షాలు వచ్చిన తరువాత నీరు బయటకు వెళుతుంది. కట్ట మరమ్మత్తులు, తూముల మరమ్మత్తులు చేయకుండా చేయడం వల్ల నిరుపయోగంగా తయారయ్యే ప్రమాదం ఉంది. మెటీరియల్ కాంపోనెంట్ విషయంలో స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. కొన్ని గ్రామాలలోని చెరువుల్లో నిరు ఉండడం వల్ల, కొన్ని గ్రామాల్లో చెరువులు లేకపోవడం వల్ల, ఆ గ్రామాల్లోని కార్మికులు, ప్రక్క గ్రామాలలో ఉన్న చెరువుల పూడిక తీత పనుల నిమిత్తం వెళ్లి అడిగితే అధికారులు వారిని అలా చేయడం లేదు. ఎక్కడైతే చెరువులు ఉండి పనులు జరగడం లేదో అక్కడ ప్రక్క గ్రామాల వాళ్లకు కూడా పనులు చేసుకొనే అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

ఎస్.సి., బి.సి. బావులకు పూడిక తీయడం, కొన్ని గ్రామాల్లో బావులు నిరుపయోగంగా ఉన్నాయి. వాటిని పూడ్చాల్సిన అవసరం ఉంది. కొన్ని గ్రామాల్లో పాఠశాలల ప్రక్కనే ఇవి ఉండడం వల్ల కొన్ని ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయి. రోడ్డు ప్రక్కన ఉన్న బావులను, ఇందిరమ్మ చెరువుల కార్యక్రమం ద్వారా తీసిన పూడిక ద్వారా వచ్చే మట్టితో, ఈ నిరుపయోగంగా ఉన్న బావులను పూడిస్తే ప్రజలకు ఉపయోగం ఉంటుంది. చెరువుల పూడిక తీత కూడా జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఎస్.సి. బి.సి. బావుల పూడిక తీసే విషయంలో లేబర్ కాంపోనెంట్ ఇస్తున్నారు. తీసిన పూడికను పైకి తీసుకురావడానికి క్రేన్ ఫెసిలిటీ ఇవ్వాలని గతంలో కూడా కోరడం జరిగింది. అది ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) :- అధ్యక్షా, 'ఇందిరమ్మ చెరువులు' కార్యక్రమాన్ని జనవరి 8వ తేదేన ప్రారంభించారు. గ్రామ పంచాయితిని ఒకటిగా చేశారు. ట్రైబల్ ఏరియాల్లో, ఏజన్సీ ప్రాంతాల్లో, గ్రామ పంచాయితీలో దాదాపు 15 గ్రామాలు, 10 గ్రామాలు ఉన్నాయి. చిన్న చిన్న నీటి వనరులు పెంచుకోడానికి ఇది మంచి అవకాశం. ప్రతి గ్రామానికి ఇందిరమ్మ చెరువును ఎరక్ట్ చేసి పనులు, ఎండాకాలంలో బాగుచేయడానికి, నిర్మాణం చేయడానికి గాని తీసుకుంటే బాగుంటుంది. రెండవది, కాంపోనెంట్, మ్యాన్ పవర్‌తోబాటు ఇతర తూములు గానీ , అలుగు గానీ సిమెంట్ చేయడానికి ఇంత వరకు స్పష్టమైన ఆదేశాలు లేవు. అధికారుల్లో ఈ విషయమై గందరగోళం నెలకొని ఉంది. అటువంటి దానిని 50 శాతమా, 40 శాతమా, ప్రభుత్వం నిర్దేశిత ఆదేశాలు ఇవ్వడం ద్వారా, అక్కడ చెరువుల నిర్మాణం త్వరగా చేయడానికి, పూడిక తీయడానికి, వీలు ఉంటుంది. రెండు పద్ధతుల్లో తక్షణమే చేయాలని కోరుతున్నాను. ఇందిరమ్మ చెరువు పథకంలో గ్రామానికి ఒక చెరువు కూడా తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నాదెండ్ల మనోహర్ :-అధ్యక్షా, చాలా సంతోషం. నా దగ్గర ఉన్న సమాచారం రూ.572 కోట్లు కేటాయించినట్లు ఉంటే, సుమారు రూ.918 కోట్లతో ఈ సంవత్సరం ఈ కార్యక్రమానికి చేపట్టడం జరిగిందని మంత్రి గారు చెప్పారు. చాలా సంతోషం. ధరలు అధికంగా పెరుగుతున్నప్పుడు, ఈ పథకానికి ఏమైనా గైడ్ లైన్స్ రూపొందించారా? చెరువుల పూడిక తీయడంలో ఎస్.సి. ఎస్.టి. లకే కాకుండా స్మాల్ మార్జినల్ ఫార్మర్స్‌కి

కూడా ఎదో విధంగా ఉపయోగపడేట్లు పూడిక ఏదైతే తీస్తున్నారో, దాంట్లో మంత్రిగారు కొంత కన్సిడర్ చేయాలని కోరుతున్నాను. ఈ విషయంలో గౌరవ శాసనసభ్యులందరికి ఒక నోట్ ఇస్తే, మా గ్రామాలలో, మా నియోజకవర్గాల్లో ఏ విధంగా అమలు పర్చగల్గుతామో చూసుకొంటాము. మంత్రి గార్ని ఒక మీటింగ్ పెట్టాలని కూడా కోరుతున్నాను.

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్ (అమరచింత) :- అధ్యక్షా, ఈ చెరువు గట్లపై ఉన్న చెట్లను మిషన్స్‌తో తీయిస్తున్నామని మంత్రి గారు అన్నారు. ఆ చెట్లను సరిగా తీయకపోవడం వల్ల రూట్స్ అన్ని లోపలే ఉండిపోతున్నాయి. ఒక నెల, నెలన్నర సమయానికి మళ్లీ మొక్కలు వస్తున్నాయి. ఏ ప్రయోజనం ఆశించి మనం ఈ కార్యక్రమాన్ని చేశామో, ఆ ప్రయోజనం సక్రమంగా నెరవేరడం లేదు. నేను మంత్రి గార్కి విజ్ఞప్తి చేసేదేమంటే, చెట్లను తీసివేస్తున్నప్పుడు, రూట్స్‌తో సహా చెట్లను తీసివేసే విధంగా అధికారులకు ఆదేశాలను ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, సభ్యులందరూ ప్రశ్నలు వేస్తుంటే ఆనందంగా ఉంది. వారికి ఈ కార్యక్రమం పట్ల ఉన్న ఇంట్రస్ట్ ఏమిటో తెలుస్తోంది. మెటీరియల్ కాంపోనెంట్ వాడకంపైన క్లియర్‌కట్‌గా గైడ్‌లైన్స్ ఇవ్వడం జరిగింది. నేను మా అధికారులకుచెప్పి, మళ్లీ కలక్టర్స్‌తో పి.డి. 'డ్వామా' లకు మాట్లాడి, వారికి ఆ గైడ్‌లైన్స్ రీ ఇటరేట్ చేయాలని చెపుతున్నాను. హరీశ్వరరావు గారు మాట్లాడుతూ, కార్యక్రమాన్ని అభినందిస్తూనే,, లీడ్ విషయం గురించి చెప్పారు. ఈ యాస్పెక్ట్స్ అన్ని కలక్టర్స్‌కి వదిలేశాము. వారు అక్కడి మెజర్‌మెంట్స్‌ని బట్టి , స్థానికంగా, గ్రామ పంచాయితీలు, గ్రామ సర్పంచుల ద్వారా ఇవి జరుగుతున్నాయి కాబట్టి వారితో చర్చించుకొని నిర్ణయం తీసుకోవచ్చు. దాంట్లో, స్టేట్ గైడ్‌లైన్స్ స్పెసిఫిక్‌గా ఏమీ లేవు. we have left it to the District Collectors. మీరు చెప్పిన విషయం ఏదైతే ఉందో, దాన్ని కలక్టర్స్, ప్రాక్టికల్‌గా, వాస్తవంగా ఇన్స్‌పెక్ట్ చేసుకొని, ఆ రకంగా చర్యలు తీసుకోవాలనే మాట వారికే మనవి చేయడం జరుగుతుంది. సిల్ట్ ద్వారా కొన్ని బావులను పూడ్చాలని చెప్పారు. ఈ సిల్ట్‌ని చాలా మంది పొలాల్లో ఉపయోగించుకొంటారు. రైతులు ఉపయోగించుకొంటే, ప్రియారిటి దీనికి ఉంటుంది. రైతులు వద్దని అంటే గ్రామాల్లో నిర్ణయం చేసుకొంటే, వారు బావులను పూడ్చుకోవాలని అనుకొంటే, మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ట్రాక్టర్ ద్వారా మట్టిని షిఫ్ట్ చేయడానికి మెటీరియల్ కాంపోనెంట్‌లో we will take care of it. క్రేన్స్ వంటి వాటిని వినియోగించడానికి వీల్లేదు. తూముల మరమ్మత్తులు తప్పకుండా జరుగుతాయి. సిమెంట్ సమస్య వస్తే, రెండు వందల బ్యాగ్స్ రిక్వాయిర్‌మెంట్ ఉన్న గ్రామాలకు గాను, టెండర్స్ నిమిత్తం కొన్ని కంపెనీలను పిలిచి, రేటు ఫిక్స్ చేద్దామని అనుకొన్నాము. కంపెనీలు సరిగా రెస్పాండ్ కాలేదు. నిన్న కూడా రెవ్యూ మీటింగ్ కండక్ట్ చేశాము. కలక్టర్‌లకు క్లియర్ కట్ ఆదేశాలను ఇవ్వబోతున్నాము. కలక్టర్స్, పర్చేజ్ కమిటి ద్వారా రేటు ఫిక్స్ చేస్తే depending on the market availability, రేటుని బట్టి ఒక ఆవరేజీ రేటు ఫిక్స్ చేస్తే , గ్రామ సర్పంచులు, ఆ గ్రామంలో అవసరం ఉన్న మేరకు సిమెంట్ ని పర్చేజ్ చేసే అధికారాలు ఉంటాయి. స్వర్ణ సుధాకర్ గారు మాట్లాడుతూ, రూట్స్‌తో సహా చెట్లను తీసివేయాలన్నారు. ఎక్కడైతే మిషన్‌తో చెట్లను తీయాల్సిన అవసరం ఉందో అక్కడ ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్ శాఖ వారు చూస్తున్నారు. ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకురావడం జరుగుతుంది. వాస్తవంగా చూస్తే, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారు చేయాల్సిన పనులు చేసిన తరువాతే చెరువును మా శాఖకు అప్పగించాల్సి ఉంది. So that the question of interference by the Irrigation Department does not arise అన్న భావనతో ఉంది. మీ సూచనలన్నింటిని కూడా దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని ఇంకా సమర్థవంతంగా చేయడానికి ప్రయత్నం చేస్తాము.

ఉ.9.40

ఇది ఒకే గ్రామంలో ఉన్న చెరువులకు సంబంధించింది కాదు. ఒకటి తర్వాత ఒకటి, ఒకటి తర్వాత ఒకటి అన్ని చెరువులనూ కూడా తీసుకు రావాలన్న ఉద్దేశ్యం మాకు ఉంది.

మనోహర్ గారు, స్మాల్ మార్జినల్ ఫార్మర్స్ విషయం గురించి అడిగారు. తప్పకుండా వారు వేసుకోవచ్చు. As far as the NREGA works are concerned, ఎక్కడా కులం మతం ప్రసక్తి ఏదీ లేదు. బిపిఎల్ అన్నది లేదు. పని కావాలని, పని చేయడానికి సిద్ధంగా ఉన్నామంటూ, జాబ్ కార్డులు తీసుకుని జాబ్‌కు అప్లై చేసే వారందరికీ, ప్రతి ఒక్కరికీ ఎలిజిబుల్ ఉన్నారు కాబట్టి వారికి మేము ఎటువంటి బార్ పెట్టలేదు. Everybody can avail of this opportunity. ఈ ప్రోగ్రామ్‌ను అందరూ కూడా ప్రశంసిస్తున్నందుకు, దానికి మీ అందరూ సహకారం ఇస్తున్నందుకూ నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ బృహత్తర కార్యక్రమం తలపెట్టే ఐడియా వచ్చినందుకు వాస్తవంగా ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను. రాష్ట్రంలో ఏ ఒక్క చెరువూ మిగలకుండా అన్ని చెరువులనూ పూర్తిగా మరమ్మత్తులు చేయడం, పూడిక తీయడం అన్నది ఒకటే కాదు. దాన్ని పూర్వం ఏదయితే కెపాసిటీ కలిగి ఉందో ఆ స్థితికి, ఆ ఒరిజినల్ ఆ కెపాసిటీకి తీసుకు రావాలన్న ఉద్దేశ్యంతో strengthening of bunds, repairs to the sluices are also covered in this programe. అన్నీ కవర్ చేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్: వారు ఓపెన్ వెల్సు గురించి అడిగారు. వాటిని ఫిలప్ చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ఓపెన్ వెల్సులో ఈ సిల్టు నింపడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. అయితే దీనిని పొలాలకు ఎక్కువ వాడుతున్నారు. కాబట్టి గ్రామాలలోని పరిస్థితులను బట్టి దానిని వారు ఉపయోగించుకోవచ్చు. అందుకు మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. సెకండ్ న సెషన్ ఉంది కాబట్టి ఆ టైం లో సభ్యులందరికీ నేను నోట్ సర్క్యులేట్ చేస్తాను.

MR.SPEAKER: Question Nos. 7251 (184) and 7657 (185) have been postponed at the request of the Hon'ble Members.

## మెదక్ ప్రధాన కేంద్రంలో డి.ఎస్.పి. కార్యాలయం మంజూరు

ప్రశ్న నెం. 186( 6779)

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్) – గౌ. హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) అల్లాదుర్గ్, మెదక్ పట్టణాలలో పోలీసు కానిస్టేబుళ్ల కోసం డిఎస్.పి కార్యాలయం – నైవాసిక భవనం, నైవాసిక క్వార్టర్సును మంజూరు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఆ) అయితే, వాటి వివరాలేమిటి?

**హోం శాఖా మంత్రి ( శ్రీ కె. జానా రెడ్డి ):** అధ్యక్షా,

అ) అవునండీ,

ఆ) మెదక్ గ్రామీణ ప్రాంతంలో హడ్కో పథకం కింద 3 వేల క్వార్టర్సులో 24 క్వార్టర్లను పోలీసు కానిస్టేబుళ్ల కొరకు ఇప్పటికే నిర్మాణం కొరకు చేర్చడం జరిగింది. 2007-08 పోలీస దళం ఆధునికీకరణ చేసే ప్రతిపాదనలో మెదక్ పట్టణంలో పోలీసు కానిస్టేబుళ్ల కోసం 12 క్వార్టర్స్, డిఎస్.పి కార్యాలయం, నైవాసిక భవనం నిర్మాణాన్ని చేర్చాలని ప్రతిపాదించడం జరిగింది.

శ్రీ పి. శశిధర్ రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు, వారి సమాధానంలో మేము అడిగిన ప్రశ్నకు సమాధానం సగం మాత్రమే ఇచ్చారు. ముఖ్యంగా 100 సంవత్సరాల క్రితం స్థాపించినటువంటి మెదక్ టౌను పోలీసు స్టేషనుకు సంబంధించి పోయిన సంవత్సరం వారి యొక్క నిధుల నుంచి కేటాయించారు. కానీ అదే మెదక్ టౌ నులో దాదాపుగా 40 మంది కానిస్టేబుల్స్ ఉంటే 24 క్వార్టర్సు మాత్రమే ఉన్నాయి. అసలు ప్రధానంగా క్షేత్ర స్థాయిలో పనిచేసే పోలీసు కానిస్టేబుల్స్‌కు, అదే విధంగా హెడ్ కానిస్టేబుల్స్‌కు సంబంధించిన వారికి నివాస భవనాలు లేకుండా చాలా ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా మెదక్ టౌన్ ఎస్.ఐ క్వార్టర్సు పూర్తిగా కండెమ్న్ దశలో ఉన్నాయి. వాటికి సంబంధించి మంత్రి గారు వచ్చే హడ్కో నిధుల నుంచి మంజూరు చేస్తామని చెప్పారు. చాలా కృతజ్ఞతలు. కాని నేను అడిగింది అల్లాదుర్గ్ దాదాపుగా 30- 40 సంవత్సరాల క్రితం స్థాపించినటువంటి పోలీసు స్టేషన్. దానికి సంబంధించిన కానిస్టేబుల్స్‌కు , అక్కడ ఉన్న ఎస్.ఐ కి, ఎ.ఎస్.ఐ కి మరియు దాదాపు 18 మంది కానిస్టేబుల్స్‌కి అసలు అకామిడేషన్ లేదు. వాటి గురించి మంత్రి గారు ఇందులో ఏ మాత్రం ప్రస్తావించలేదు. కాబట్టి దీనికి సంబంధించి వారు సభకు మీ ద్వారా మాకు హామీ ఇవ్వాలి.

డిఎస్.పి క్వార్టర్సు, రెసిడెన్షియల్ క్వార్టర్సు కేటాయించడానికి వారు ఒప్పుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అల్లాదుర్గ్‌కు సంబంధించి వ్రాతపూర్వకంగా గాని, మౌఖికంగా గాని వారు తెలపలేదు. ఇప్పుడు సభలో ఆ విషయాన్ని గురించి తెలియజేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, మెదక్‌లో గతంలోనే 24 క్వార్టర్సును మంజూరు చేయడం జరిగింది. ఈ సంవత్సరం ఇంకా 12 క్వార్టర్సును ఇస్తున్నాము. అల్లా దుర్గ్, మెదక్ రెండింటికీ కలిపి 12 క్వార్టర్సును, డి.ఎస్.పి కార్యాలయం, నివాస భవనం మంజూరు చేయడానికి ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ విషయం గౌరవ సభ్యులకు స్పష్టంగా తలెయజేశాను. ఇంకా వారికి ఏమైనా అనుమానాలు ఉంటే పర్సనల్‌గా నన్ను కలవాలని కోరుతున్నాను.

MR.SPEAKER: Question Nos.187( 6738) and 188(7527) have been postponed at the request of the Hon'ble Members.

## విక్రయ లావా దేవీలకై భూగరిష్ఠ పరిమితి డిక్లరేషను

ప్రశ్న నెం. 189(7202)

శ్రీ ఇ. ప్రతాప రెడ్డి (ఆత్మకూరు) - గౌ. రెవెన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) భూ గరిష్ట పరిమితి చట్టం 19 (2) విభాగం కింద విక్రయదారు గరిష్ట పరిమితుల కంటే తక్కువ భూమి కలిగి ఉన్నాడని సబ్-రిజిష్ట్రారుకు తప్పనిసరిగా డిక్లరేషను చేయవలసిన అవసరం ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ) ఈ నియమాన్ని అన్ని విక్రయ లావాదేవీలలో పాటించడం జరుగుతుందా?

ఇ) లేనట్లయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి ( శ్రీ ధర్మాన ప్రసాద రావు) : అధ్యక్షా,**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఇ. ప్రతాప రెడ్డి : అధ్యక్షా, భూ గరిష్ట పరిమితి చట్టం 19(2) విభాగం కింద విక్రయదారు గరిష్ట పరిమితుల కంటే తక్కువ భూమి కలిగి ఉన్నాడని సబ్-రిజిష్ట్రారుకు తప్పనిసరిగా డిక్లరేషను చేయవలసిన అవసరం ఉన్న విషయం వాస్తవమేనా అని అంటే మంత్రి గారు అవునండీ అంటున్నారు. అదే విధంగా ఈ నియమాన్ని అన్ని విక్రయ లావాదేవీలలో పాటించడం జరుగుతుందా అంటే అవునండీ అని చెబుతున్నారు. వారు చెప్పిన ఈ సమాచారం ఎంత సత్యదూరం అయిన సమాచారం అంటే ఎక్కడా కూడా ఇది ఇంప్లిమెంట్ కావడం లేదు. ఈ విషయం వారికీ తెలుసు, ఇక్కడ ఉన్న గౌరవ సభ్యులందరికీ తెలుసు. ఎందుకంటే 1975 లో ఎ.పి. ల్యాండ్ సీలింగ్ యాక్టు తీసుకు రావడం జరిగింది. ఆ రోజు భూమి ఒక్కరి చేతులలోనే కాన్సన్ట్రేట్ కాకూడదని, అందరికీ రావాలన్న ఒక సోషలిస్టిక్ ఫార్మ్‌లో తీసుకు రావడం కోసం తీసుకు వచ్చిన యాక్టు ఇది. ల్యాండు క్లారిఫికేషన్సులో ఎవరు ఎన్ని యూనిట్సు కలిగి ఉండాలన్నది ఆ రోజు చెప్పారు. అదే విధంగా ల్యాండును కొన్నా లేక అమ్మినా కూడా డిక్లరేషన్సు ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో ఆ నాడు ఈ యాక్టు పెట్టడం జరిగింది. కానీ ఇది ఎక్కడా కూడా ఇంప్లిమెంట్ కావడం లేదు అది వాస్తవమా కాదా అని అడిగితే వారు అవునని సమాధానం చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : మీరు సూచనలు ఇవ్వండి.

శ్రీ ఇ. ప్రతాప రెడ్డి : అధ్యక్షా, సజెషన్సు ఇస్తాను. ఎందుకంటే 1975 లో ఈ యాక్టు తీసుకు రావడం జరిగింది. ఆ నాటి పరిస్థితులకు అనుగుణంగా దానిని చేయడం జరిగింది. ఈ రోజు రాపిడ్ ఇండస్ట్రియలైజేషన్ జరుగుతున్నది. ఎస్.ఇ.జెడ్ లేదా సైన్స్ సిటీలు ఇవన్నీ వస్తున్నాయి. అంతేగాకుండా ఈ రోజు ల్యాండు రేటు చూసినట్లయితే ఒక చోట ఒక విధంగా, ఒక రీజన్‌లో ఒక విధంగా మరోచోట మరో విధంగా ల్యాండు వాల్యూస్ ఉన్నాయి. ఈ రోజు రాయలసీమలో ఈ భూమి విషయం చూసినట్లయితే రూ. 2 లక్షలకు డబుల్ బెడ్ రూం బిల్డింగ్ కాస్ట్ అవుతుంది. అక్కడ 100 ఎకరాల భూమిని అమ్ముకున్నా కూడా హైదరాబాదులో 100 గజాల భూమి కూడా ఈ రోజు రావడం లేదు. కనుక ఈ రోజు అర్బన్ సీలింగ్, ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌ను గురించి మనం మరొకసారి ఆలోచించాలి. అందుకుగాను నిపుణులతో కూర్చుని

మాట్లాడి యాక్టును సమూలంగా మరొకసారి మార్చవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే దీని వల్ల అందరికీ న్యాయం జరగడం లేదు. ఇక్కడ 10 ఎకరాల భూమి ఉన్నా, అక్కడ 1000 ఎకరాల భూమి ఉన్నా ఏమీ లాభం లేని పరిస్థితులు ఇప్పుడు ఉన్నాయి. కాబట్టి ఈ విషయమై మనం ఒక హౌస్ కమిటీని వేయాలి, లేకపోతే నిపుణుల కమిటీ వేసి ఈ భూమి గురించి ఏ విధంగా అందరికీ న్యాయం జరపాలో, అందుకు తగిన విధంగా భూమి వాల్యూస్‌ను నిర్ణయించి, ఆ విధంగా ల్యాండు సీలింగు యాక్టు చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. దీని మీద వెంటనే వారు చర్య తీసుకోవాలని తెలియజేస్తున్నాను.

ఉ.9.50

ఎందుకుంటే ఆరోజు తాతలు, తండ్రులు సంపాదించిన ఆస్తులన్నింటినీ కూడా చట్టం క్రింద చూపించడం జరిగింది. కానీ ఈరోజు వేల ఎకరాలు ఒక్కొక్కరి పేరు మీద వున్నాయి, కుక్కల పేర్ల మీద, పిల్లుల పేర్ల మీద యూనిట్లకు యూనిట్లు వున్నాయి. ఎక్కడా కూడా డిక్లరేషన్స్ ఇవ్వకుండా పెట్టుకుంటున్నారు. కావున దీని మీద సమగ్రమైన చర్చ జరగాలి అధ్యక్షా .

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడిన విషయం ల్యాండ్ సీలింగ్ మీద ఒక విస్తృతమైన చర్చకు తెరతీసినట్లయింది. ప్రశ్నకు సంబంధించి, చట్టంలోని రూల్స్ ప్రకారం ఎవరైనా ట్రాన్స్‌ఫర్ చేసినపుడు, కొనుగోలు చేసినపుడు ఒక డిక్లరేషన్ ఇవ్వవలసి వుంటుంది. అది సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో పాటిస్తున్నారు, ఎక్కడైనా ఇది పాటించని వారుంటే వారి మీద చర్యలు తీసుకోవడం ఒక యాస్పెక్ట్ . గౌరవ సభ్యుల అభిప్రాయంతో నేను వ్యక్తిగతంగా ఏకీభవిస్తున్నాను. వ్యవసాయంలో చాలా మార్పులు వచ్చాయి, వ్యవసాయంలో చాలా టెక్నాలజీ వచ్చింది, అర్బన్ ల్యాండ్స్‌కు విపరీతమైన ఖరీదు వచ్చింది. 1973 తర్వాత ఇప్పటి వరకు 35 సంవత్సరాలలో చాలా మార్పులు వచ్చాయి. దీనికి సంబంధించిన విస్తృతమైన చర్చ ఇంకొకసారి చేయాలే తప్ప ఈ ప్రశ్నకు సంబంధించి మాత్రం డిక్లరేషన్స్ తప్పనిసరిగా ఇవ్వవలసి వుంటుంది. ఏ అధికారైనా అతిక్రమిస్తే చర్యలు తీసుకొంటాం, ఏవైనా స్పెసిఫిక్ ఇన్సిడెంట్స్ వుండి ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తే తప్పకుండా యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఇ. ప్రతాప రెడ్డి ః ఎక్కడైతే డిక్లరేషన్ ఇవ్వకుండా రిజిస్ట్రేషన్ జరిగిందో అది null and void అని సెక్షన్‌లో క్లియర్‌గా వుంది. కానీ మంత్రిగారు ఈవిధంగా చెబుతుంటే ఏమి చేయాలో అర్థం కావడం లేదు. వారు చెప్పినట్లు ఎక్కడా జరగడం లేదు. ఒకసారి ఈ అంశాన్ని సమీక్ష చేయమని చెప్పండి, నిపుణులతో ఒక కమిటీని వేయమని చెప్పండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః సార్, నేను అదే చెప్పాను. తప్పనిసరిగా నిబంధనల ప్రకారం ఒక డిక్లరేషన్ తీసుకోవలసిన అవసరం వుంది. దీన్ని అతిక్రమించిన వారుంటే వారి మీద డిపార్టుమెంటల్‌గా యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. స్పెసిఫిక్ ఇన్సిడెంట్స్ వుంటే చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం వెనకాడబోదని మనవి చేస్తున్నాను.

## రాష్ట్రంలో ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ ఏర్పాటు

ప్రశ్న నెం. 190(7521–ఎక్స్)

సర్వశ్రీ టి. దేవేందర్‌గౌడ్ (మేడ్చల్), కె. హరీశ్వర్ రెడ్డి, బి.సి. గోవిందప్ప, ఇ . దయాకర్‌రావు, సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల), సిహెచ్. బాబు రమేష్ (ఎల్లవరం) – గౌరవనీయులైన రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో కొత్తగా ఒక ఫీల్డ్ ఫైరింగ్ రేంజిని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందా?

ఆ) ఇందుకోసం నల్గొండ జిల్లా, రంగారెడ్డి జిల్లాలోని రాచకొండ ప్రాంతంలో అటవీ భూమి, అసైన్‌మెంటు భూములతో సహా 30వేల ఎకరాల భూమిని సమకూర్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందా?

ఇ) సదరు ఫైరింగ్ రేంజిని ఏర్పాటు చేయడం వల్ల షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలకు చెందిన అభివృద్ధి చేసిన భూములను కోల్పోనున్న విషయం, గిరిజన తండాలు తమ మనుగడను కోల్పోనున్న విషయం వాస్తవమేనా?

ఈ ) దీనివల్ల, ప్రజల ప్రాణాలకు తీవ్రమైన ముప్పు పొంచి ఉందనే విషయం కూడా వాస్తవమేనా?

ఉ) సదరు ఫైరింగ్ రేంజి ఏర్పాటును ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న దృష్ట్యా, రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃపరిశీలిస్తుందా?

**రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు ) ః**

అ ) ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా, షామీర్‌పేటలో వున్న ఫీల్డ్ ఫైరింగ్ రేంజికి సంబంధించిన నోటిఫికేషన్ చెల్లుబాటు 2008లో ముగుస్తున్నందున, దీనిని తరలించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. అంతేగాకుండా , షామీర్‌పేట లోని ఫీల్డ్ ఫైరింగ్ రేంజి మీదుగా ఔటర్ రింగ్ రోడ్డు వెళుతున్నందున ప్రత్యామ్నాయ స్థలాన్ని పరిశీలించాల్సిన అవసరం ఏర్పడింది.

ఆ) నల్గొండ, రంగారెడ్డి జిల్లాలలోని రాచకొండ ఫీల్డ్ ఫైరింగు రేంజిని ఏర్పాటు చేయడం కోసం, 16,636 ఎకరాల విస్తీర్ణం గల భూమిని నోటిఫై చేయాలని ఆర్మీ అధికారులు కోరారు.

ఇ,ఈ మరియు ఉ) రాచకొండ ఫీల్డ్ ఫైరింగ్ రేంజి(ఆర్.ఎఫ్.ఎఫ్.ఆర్.) ను ఏర్పాటు చేసే ప్రతిపాదన ప్రాథమిక

దశలో వుంది. ఈ విషయంలో ఒక నిర్ణయాన్ని తీసుకునే ముందు ప్రజల భద్రత, పర్యావరణ అంశాలు, స్థానిక ప్రజల హక్కు వంటి సంబంధిత అన్ని విషయాలను దృష్టిలో ఉంచుకోవడమవుతుంది.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ : స్పీకర్ సార్, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న, నాకు ఒక రెండు నిముషాల సమయం ఇవ్వాలని కోరుతున్నాను. ప్రస్తుతం వున్న ఫీల్డ్ ఫైరింగ్ రేంజి నా నియోజకవర్గంలోని షామీర్‌పేటలో వుంది. చాలా సంవత్సరాల క్రితం పెట్టిన ఫీల్డ్ ఫైరింగ్ రేంజి అది. అది జనవాసాల మధ్య వుంది గనుక దాన్ని అక్కడి నుంచి షిఫ్ట్ చేయాలని చాలా రోజుల నుంచి ఆందోళన, ఒత్తిడి వుంది. దానికి సంబంధించిన నోటిఫికేషన్ చెల్లుబాటు వచ్చే సంవత్సరానికి అయిపోతుంది కాబట్టి it is compulsory on their part to shift the field firing range from Shameerpet. షామీర్ పేట నుంచి ఫీల్డ్ ఫైరింగ్ రేంజిను మార్చాలనే ఒత్తిళ్లు రావడంతో రంగారెడ్డి మరియు నల్గొండ జిల్లాల మధ్యలో వున్న రాచకొండ ఏరియాలో ఫీల్డ్ ఫైరింగ్ రేంజిని పెట్టాలనే ప్రతిపాదన 1980 లో వచ్చింది. కానీ ఇప్పటికే హైదరాబాదుకు దగ్గరగా వున్న ఫైరింగ్ రేంజిను మార్చడానికి ఇన్ని సంవత్సరాలు పట్టింది, మళ్లీ దాన్ని తీసుకొచ్చి హైదరాబాదు ప్రక్కనే పెట్టడం సమంజసం కాదని ఆరోజు నుంచి ప్రజలు ఆందోళనలు చేస్తూ, చాలా ఉద్యమాలు కూడా చేశారు. ఆరోజు నేను జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా వున్నపుడు కూడా ఈ విషయానికి సంబంధించి చాలా గొడవలు అయ్యాయి. మేమందరమూ కూడా పార్టిసిపేట్ అయ్యాం . ఫైనల్‌గా దాన్ని ప్రభుత్వంలో ప్రక్కన పెట్టించాం . అదే విధంగా నేను రెవెన్యూ మినిష్టర్‌గా వున్నపుడు ఒకసారి ఆర్మీ ఆఫీసర్స్ నాదగ్గరకు వస్తే నేను చాలా స్పష్టంగా చెప్పాను వారికి. You better identify some other area, ఎక్కడా కూడా ఎవ్వరికీ ఇబ్బంది లేని ప్రాంతాలలో పెట్టుకోవాలే తప్ప, 30, 40 ఊర్లను తీసేసి అక్కడ ఫీల్డ్ ఫైరింగ్ రేంజిని పెట్టుకుంటామంటే అది సాధ్యమయ్యే పని కాదు, you can go to Rajasthan, అక్కడ ఎడారి ప్రాంతాలున్నాయి, అక్కడ పెట్టుకోండి మీ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్, దాన్ని హైదరాబాదు ప్రక్కన పెడతామంటే It is not acceptable to the Government అని చెప్పి ప్రక్కన పెట్టాం . వాళ్లు మళ్లీ లాస్ట్ ఇయర్ నుంచి దీనిపై ఇనీషియేషన్ తీసుకున్నారు . మేము అక్కడే పెడతామంటూ బిడిఎల్ వాళ్లు వచ్చి ప్రభుత్వాన్ని కలిసినట్లు, దానికి ప్రభుత్వం కూడా ముందుకు వెళుతున్నట్లుగా మాకు సమాచారం వుంది. దీని ఫలితంగా 60 తండాలు, 22 గ్రామాలు పోతాయి . ముకునూరు, దండు మైలారం, తిప్పాయిగూడెం, చిట్టాపురం, ఆరుట్ల తదితర పెద్దపెద్ద గ్రామాలున్నాయి అక్కడ . అదే విధంగా నల్గొండ జిల్లాలో నారాయణ్‌పూర్, శిలాపురం, వాయిల్‌పల్లి, జనగాం వంటి పెద్ద పెద్ద గ్రామాలన్నింటినీ పూర్తిగా ఖాళీ చేయిస్తారట . మంత్రిగారేమో అక్కడి ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుంటామని చెబుతున్నారు, ఇంకేమి భద్రత, ప్రజలందరినీ అక్కడి నుంచి తోసేసిన తర్వాత . అక్కడ వున్న గ్రామాలన్నింటినీ పూర్తిగా ఖాళీ చేయిస్తారట ఫైరింగ్ రేంజి పెట్టడానికి . ఆ ప్రాంతంలో చాలా మంది బంజారాస్ వున్నారు, లంబాడీ సోదరులు తరతరాల నుంచి ఆ గుట్టల మీద నివశిస్తున్నారు, అక్కడ బ్రహ్మాండంగా గ్రౌండ్ వాటర్ వుంది. ప్రభుత్వం వారికి ఐటిసిలో బోర్లు కూడా వేయించింది. చాలా చక్కగా వాళ్లు అక్కడ వ్యవసాయం చేసుకుంటున్నారు. అటువంటి ప్రాంతంలో ఫీల్డ్ ఫైరింగ్ రేంజి పెడుతుంటే అది పరిశీలనలో వుంది, అక్కడి ప్రజల భద్రత సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుంటామంటే, ఇంకేమి సంక్షేమం, అక్కడి నుంచి తీసేసిన తర్వాత . గౌరవ ముఖ్యమంత్రిగారు దయచేసి ఆలోచన చేయాలి. ఈ ప్రాంతం ఔటర్ రింగ్ రోడ్డుకు పన్నెండు కిలోమీటర్ల దూరంలో వుంది , హైదరాబాదు నుంచి ఆ ప్రాంతం 35 కిలోమీటర్లుంది. అటువంటి ప్రాంతంలో ఫీల్డ్ ఫైరింగ్ రేంజిని తీసుకొచ్చి పెడతామంటే అది ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. స్టేట్‌గవర్నమెంటు దీన్ని ఖచ్చితంగా refuse చేయాలి . నల్లమల ఏరియాను సెలెక్టు చేస్తే అక్కడి అడవుల్లో పులులు వున్నాయని

అటవీ శాఖ వారు అభ్యంతరం తెలిపినట్లు తెలిసింది. రాచకొండ ప్రాంతంలో దీన్ని పెడితే లక్షమంది ప్రజలు డిస్ప్లేస్ అవుతారు, దీనికి మీరు సహకరిస్తున్నారు. వెంటనే దీన్ని స్టాప్ చేయాలి. ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడ ఫైరింగ్ రేంజి రావడానికి వీలులేదు. ప్రభుత్వం ఏమాత్రం దీనికి స్కోప్ ఇవ్వకూడదు. ఎందుకంటే వాళ్లు సర్వే మొదలుపెట్టారు, ఎట్టిపరిస్థితుల్లో ప్రభుత్వం అవకాశం ఇవ్వకూడదని కోరుతున్నాను. దీనికి మినిష్టర్‌గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, నేను చెప్పినటువంటి జవాబులోనే – ఇది ప్రాథమిక దశలోనే వుందని చెప్పాను. ప్రభుత్వం ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ అంశాలన్నింటినీ పరిశీలన చేయడం జరుగుతుంది. ఇప్పుడు సభ్యులు చెప్పిన విషయాలను కూడా సందర్భం వచ్చినపుడు డిస్‌కస్ చేసి పరిశీలించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, మినిష్టర్‌గారు most irresponsible గా జవాబు చెబుతున్నారు . రాష్ట్ర ప్రజల వెనకాల నిలబడి ఇది సాధ్యం కాదని చెప్పి ఇప్పటికే ఇనీషియేషన్ తీసుకొని వుండాల్సింది, ఆవిధంగా తీసుకోకుండా దాన్ని వదలేసి, ఇంకా పరిశీలిస్తున్నాం అంటున్నారు, ఏమి పరిశీలిస్తారండీ? లక్షలమంది జనాభాను ఖాళీ చేయించి అక్కడ ఫీల్డ్ ఫైరింగ్ రేంజిను పెడుతుంటే పరిశీలిస్తామంటే ఎలా? ఇప్పటికే షామీర్‌పేటలో వున్న ఫైరింగ్ రేంజ్ వల్ల చాలా సఫర్ అయ్యాం, చాలా మంది చనిపోయారు కూడా. ఇప్పుడు మళ్లీ రాచకొండలో పెడతామంటే కనీసం అక్కడ పశువులను మేపడానికి వెళ్లే అవకాశం కూడా లేకుండా పోతుంది ఆ ప్రాంత ప్రజలకు . ఇన్ని సంవత్సరాల అక్కడ సఫర్ అయ్యాం, మళ్లీ ఇప్పుడు ఇక్కడ పెడతామంటే ఒప్పుకోం, దాన్ని ఆపుజేయాలి. అసలు మీరు దానికి కాన్‌సెంట్ ఇవ్వకూడదు. దీని మీద ఎటువంటి కరెస్పాండెన్స్ కాదు, blatant గా చెప్పాలి it is not possible అని . అది వదలేసి పరిశీలిస్తున్నామంటే ఎలా? అక్కడ వాళ్లు సర్వేలు చేస్తుంటే, దానికి మీ అధికారులు సహకరిస్తుంటే, గ్రామాలకు గ్రామాలను ఖాళీ చేయించే పరిస్థితి వస్తే అనేక ఇబ్బందులు ఏర్పడుతాయి . I am telling you, ఎట్టి పరిస్థితుల్లో దీనికి మేము అంగీకరించం, ఎంత ఘోరం జరిగినా మేము మాత్రం దీన్ని వదలిపెట్టే పరిస్థితే లేదు. అక్కడ ఫీల్డ్ ఫైరింగ్ రేంజిని తీసుకొచ్చి మమ్ములను ఇబ్బంది పెట్టకండని మినిష్టర్‌గారిని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు దీనిపై జవాబు చెప్పాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు దీనిపై ఇనీషియేషన్ తీసుకోవాలి. దీన్ని తప్పకుండా ఆపాలి. Let them go to Rajasthan. అక్కడ ఎడారి వుంది, అక్కడ ఫైరింగ్ రేంజిని పెట్టుకోమనండి . దాన్ని తీసుకొచ్చి హైదరాబాదు దగ్గర 30 వేల ఎకరాలలో పెడతామంటే ఎలా? ట్యాంక్ ఫైరింగ్ చేస్తారు, ఎన్ని కిలోమీటర్లు కొడతారు వాళ్లు? హైదరాబాదుకు 35 కిలోమీటర్ల దూరంలో ఫీల్డ్ ఫైరింగ్ రేంజి తీసుకొచ్చి పెడుతుంటే, ఇంకా దాన్ని పరిశీలిస్తున్నాం, ప్రజల బాగోగులను చూస్తున్నామంటే ఎలా? ఏమి బాగోగులు పట్టించుకుంటారు మీరు అక్కడి ప్రజలను బయటకు వెళ్లగొట్టిన తర్వాత . కావున ఎట్టి పరిస్థితుల్లో దీన్ని ఖచ్చితంగా ఆపాలని కోరుతున్నాను.

ఉ.10.00

శ్రీ ధర్మాన ప్రసాద రావు: అధ్యక్షా నేను ఇంతకుముందు చెప్పినప్పుడే స్పష్టంగా చెప్పాను. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోకుండానే తీసుకున్నట్లుగా , ఆ ప్రతిపాదనను వ్యతిరేకించమన్నట్లుగా వారు చెబుతున్నట్లుంది. అది కరెక్ట్ కాదు. ప్రభుత్వం విస్తృత మైనది. ప్రభుత్వం అసలు నిర్ణయమే తీసుకోలేదు. ఆ అంశానికి మీరు కూడా కొన్ని జోడించారు. సిమిలర్ అంశాలన్నీ ప్రభుత్వం సందర్భం వచ్చినప్పుడు

పరిశీలిస్తుంది. తగువిధంగా స్పందించి ప్రజలకు ప్రమాదకరమైన పరిస్థితికలుగకుండా చూస్తుందని, అక్కడున్న వారి తాలూకు ఆస్తులకు నష్టం జరిగే పనులు చేయదని మనవిచేస్తున్నాను. గతంలో షామీర్‌పేటలో ఇచ్చినవి కూడా హైదరాబాదు పక్కనే వుండటం, దానివల్ల పెద్ద నష్టం జరిగిందనే అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం చాలా సమగ్రంగా ఆలోచిస్తుంది. మీరు కూడా కూడా కొంత సమాచారాన్ని అందచేశారు కాబట్టి అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకొని సముచితంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లుగా, దానిని వ్యతిరేకించమన్నట్లుగా చెప్పడం కరెక్ట్ కాదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి (ముషీరాబాద్)ః సార్.........

MR. SPEAKER : After 9.30 it is single supplementaries. దేవేందర్ గౌడ్‌గారూ, Government says that they have not yet taken any decision.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః స్పీకర్ సర్, నల్గొండ జిల్లా, రంగారెడ్డి జిల్లాలలో రాచకొండ ఫీల్డ్‌ఫైరింగ్ రేంజ్ కోసం ల్యాండ్ అడిగిన విషయానికి సంబంధించి మంత్రి గారు సి. డి. ప్రశ్నలకు సమాధానమిస్తూ రాచకొండ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌ను ఏర్పాటు చేసే ప్రతిపాదన ప్రాథమిక దశలో ఉందన్నారు. ప్రాథమిక దశ అంటే ఏమిటధ్యక్షా? ప్రిలిమినరీగా వారు కావాలని అడిగిన తరువాత, వాళ్లు సర్వే కూడా చేసిన తరువాత మీరు మళ్లీ ఫైనల్ నోటిఫికేషన్ ఇస్తారు. అసలు అది అక్కడ ఉండడానికే వీలు లేదని మేం కోరుతుంటే ప్రజల తరఫున నిలబడవలసిన రాష్ట్ర ప్రభుత్వంగా మీరు లేదండీ, మేం దీనిని ఖచ్చితంగా అపోజ్ చేస్తున్నాం, we are going to refuse it అని రాష్ట్ర ప్రభుత్వం కాదంటే వారెట్లా పెడతారండీ? కనుక మేం రెఫ్యూజ్ చేస్తున్నామని ఖచ్చితంగా చెప్పాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని, మేం కేంద్రానికి ఇదే రాయదలచుకున్నామని, రాస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఫీల్డ్ ఫైరింగ్ రేజ్‌ను ఇక్కడ పెట్టే ప్రసక్తి లేదని అస్యూరెన్స్ ఇవ్వకుండా ప్రభుత్వం ఇంకా ప్రాథమిక దశలో ఉందంటే ..... తరువాత ఏమి చేస్తారండీ.... ? ల్యాండ్ అక్విజిషన్ ప్రాసెస్ ఎట్లా ఉంటుందంటే ముందు ప్రిలిమినరీ నోటిఫికేషన్ ఇస్తారు..... ఆ తరువాత ఫైనల్ నోటిఫికేషన్ ఇస్తారు..... ఇప్పుడు సర్వే చేస్తున్నారు. రేపు ఖాళీ చేయమంటారు...... మళ్లీ పోలీసులను తీసుకెళ్లి ఖాళీ చేయించే ప్రయత్నం చేస్తారు. This is what is going to happen.

శ్రీ ధర్మాన ప్రసాద రావుః అధ్యక్షా, ఇది మిస్‌ఇంటర్‌ప్రిట్ చేయటమవుతుంది. ఒక ప్రతిపాదన వస్తుంది. ఆ ప్రతిపాదనపై నిర్ణయం తీసుకునే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. ప్రాథమిక దశ అంటే ఏమిటి? ఆ ప్రాంతంలోని అన్ని విషయాలూ సమగ్రంగా ఆలోచించిన తరువాతనే ఇవ్వాలా లేదా అనేది ప్రభుత్వం డెసిషన్ తీసుకుంటుంది. ఈ అంశాలన్నిటిపై మాకు డిఫరెంట్ సోర్సెస్ నుంచి ప్రభుత్వానికి అందాయి.

ఆ ప్రాంతంలోని ప్రజలకు ఎదురయ్యే అంశాలన్నీ పరిగణనలోకి తీసుకుంటున్నాము. ఆ విధంగానే ప్రభుత్వం స్పందించి ప్రజల ఆస్తులకు కాని, గ్రామాలకు కాని నష్టం కలిగే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోదు. ఇది కేవలం ప్రాథమిక దశ మాత్రమే. ఎలాంటి ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం దీనిలో రాలేదు. ఇంకా ఆ స్థితి కూడా కాదు. భయపడవలసిన అవసరం లేదు. ప్రభుత్వం అన్ని విషయాలు పరిగణనలోకి తీసుకొని, ప్రజల రెస్క్యూకు వస్తుంది. ప్రజల తాలూకు ఆస్తులను రక్షిస్తుంది. వారికి ఏ రకమయిన నష్టం జరగకుండా ప్రభుత్వం చూసుకుంటుంది.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డిః  అధ్యక్షా, దాదాపు నాలుగైదు మాసాల క్రితం  సివిల్ మిలిటరీ లైజన్‌లో కూడా దీనికి సంబంధించిన సమస్య మిలిటరీ అధికారులు నా దృష్టికి తీసుకొచ్చారు. అప్పుడు కూడా నేను వారితో చెప్పిందేమంటే ఇది బాగా పాపులేటెడ్ ఏరియా కాబట్టి ఇబ్బందికరంగానే ఉంటుంది. జనరల్‌గా ఇటువంటివి బాగా  తక్కువ హేబిటేషన్ ఉన్న చోట కాని లేక ఏదైనా స్టేట్ టు స్టేట్   బోర్డర్ ఉన్న చోట కాని పెడితే బాగుంటుందనే  ఆలోచన చేద్దామనే దిశలో  చెప్పటం జరిగింది. As Minister said  వారు ఇక్కడ కావాలని చెప్పి అడిగారు. అంతకంటే ఎక్కువగా  ఈ  ఫైల్ ముందుకు పోనే పోలేదు.  ఇప్పుడు సభ్యులు మాట్లాడే విషయాలు మా దృష్టిలో ఉన్నాయి. ఇవి ఇంతకుముందే మా దృష్టికి వచ్చాయి.  సురవరం సుధాకర రెడ్డి గారు కూడా మా దృష్టికి తీసుకొచ్చారు. Almost 3-4 months back when Sri Suravaram Sudhakar Reddy garu brought to my notice,    ఆరోజు కూడా ఆయనతో చెప్పటం జరిగింది.  దాని స్టేజ్ గురించి వారడిగారు.ఈ  విధంగా నేను జవాబు చెప్పాను.... we will look into all the aspects అండ్ అల్టిమేట్‌గా  ఎక్కడ వారికి ఇచ్చినా కూడా మినిమం రెహాబిలిటేషన్ విషయంలో  ప్రజలకు ఏవిధంగా ఇబ్బందిలేని ప్రాంతం  చూసి ఇవ్వగలిగితేనే ఇస్తాము లేకపోతే   దేవేందర్   గౌడ్ గారు చెప్పినట్లు రాజస్తాన్‌కో, ఇంకొక చోటికో పొమ్మని  చెబుతాము.

(శ్రీ టి.దేవేందర్ గౌడ్ గారు మరియు శ్రీ నాయిని నరసింహా రెడ్డి గారి నుంచి అంతరాయం )

MR.SPEAKER :  The matter is very clear. చాలా క్లియర్‌గా స్పెల్  ఔట్ అయ్యింది.

( సిపియం సభ్యులు శ్రీ ఎమ్ నరసింహ మరియు తెరాస సభ్యులు శ్రీ నాయిని నరసింహా రెడ్డి గారిచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః   నర్సింహా రెడ్డి గారు, నరసింహ గారూ ఒక నిమిషం కూర్చోండి.   ఇప్పుడు మినిమం రెహాబిలిటేషన్  అయ్యే చోటనే పెడతామని  ప్రభుత్వం కాని, ముఖ్యమంత్రి గారు కానీ చాలా స్పష్టంగా చెప్పారు. The matter is very clear.  Narasimha Reddy garu you please sit down.

(అంతరాయం )

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః  స్పీకర్ సార్, ఇది చాలా  ముఖ్యమైన విషయం.  గౌరవ ముఖ్యమంత్రి గారు ఒకసారి ఆలోచన  చేయాలి. ఆల్‌రెడీ వారు ఒక ప్రపోజల్ ఇచ్చారు.  ఈ ప్రపోజల్ ప్రకారం ఎన్ని గ్రామాలు పోతాయి? ఎన్ని తాండాలు పోతాయి? ఎంత ఏరియా అఫెక్ట్  కాబోతున్నది  అనేది ఆల్‌రెడీ ఐడెంటిఫై అయింది. ఇప్పుడు జరుగుతున్నదల్లా  వారు ఆల్‌రెడీ అక్కడ సర్వే కూడా  మొదలుపెట్టారు.  ఈవిధంగా జరుగుతున్నది అక్కడ.  కాని మీరు ఇంకా  మినిమం రెహాబిలిటేషన్ అయ్యే ఏరియాస్‌కి మారుస్తామన్నప్పుడు దానిని ఇమ్మీడియట్‌గా డ్రాప్ చేసుకుంటున్నామనే విషయాన్ని  వారికి వెంటనే  చెప్పాలి. అదర్‌వైజ్   వారు వేరొక చూసుకుంటారు. కాని   అది స్టేజ్ దాటిపోయిన తరువాత  మనం మాట్లాడినా  మాకు అదే కావాలని వాళ్లు మొండిపట్టు పడితే  మనకు ఇబ్బందులు ఎదురవుతాయి. కనుక  కేంద్ర  ప్రభుత్వం వారితో ఖచ్చితంగా ఈ విషయం చెప్పాల్సిన అవసరమున్నది.  ఏదైతే మీరు ఆల్‌రెడీ ఐడెంటిఫై చేశామని చెబుతున్నారో .....  అది ఈ రోజు కాదు అధ్యక్షా .....  20 సంవత్సరాల నుంచి నడుస్తున్నది.  ఈ విషయాన్ని ఇప్పుడే ఖచ్చితంగా చెప్పకపోతే  టైం దాటిపోయిన తరువాత నెక్ట్స్ ఇయర్ నుంచి వాళ్లు ఖచ్చితంగా షిఫ్ట్ చేయాలి కాబట్టి వారు

చాలా స్పీడప్ చేస్తున్నారు. మీరు ఏ మాత్రం ఆలస్యం చేసినా మనకు ఆ స్థలం కావాలన్నప్పుడు పరిస్థితులు ఇబ్బందికరంగా మారిపోతాయి. కనుక రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ మాకు అంగీకారం కాదనే మాట చెప్పాలి. You go and identify some other area అని వారికి స్పష్టంగా చెబితే తప్ప వారు ఇంకొకచోట ఐడెంటిఫై చేయరు.కనుక మీరు ఎందుకు స్కోప్ ఇస్తారు?

శ్రీ ధర్మాన ప్రసాద రావు: అధ్యక్షా, చాలా క్లియర్‌గా ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. అలా చెప్పిన తరువాత కూడా దీనిని కేవలం రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. అది కరెక్ట్ కాదు. ముఖ్యమంత్రి గారు స్వయంగా చాలా క్లియర్‌గా విషయాన్ని చెప్పిన తరువాత అర్థం కానట్లు, ప్రజలను అయోమయంలో పెట్టేటట్లు చేయవద్దని మనవి చేస్తున్నాను. గవర్నమెంట్ వీళ్ల కంటే సీరియస్‌గా ఉంది. ఆ ప్రజల తాలూకు ఆస్తులకు కాని, వారికి కాని ఏలాంటి నష్టం జరిగేదానికి ప్రభుత్వం అంగీకరించదనే మాట చెప్పిన తరువాత కూడా ఈ విధంగా చేస్తున్నారంటే రాజకీయం కాక మరొకటి కాదు. ప్రజలకు నష్టం జరిగే విధంగా ప్రభుత్వం డెసిషన్ తీసుకోదు. వారు ప్రభుత్వం ముందు కొన్ని ప్రతిపాదనలతో కూడిన వివరాలు ఇచ్చారు. సర్వే జరగలేదు. ఆ వివరాలు మా దృష్టికి వచ్చాయి. అన్నీ ఆలోచించే ప్రభుత్వం ఫైనల్ డెసిషన్ తీసుకుంటుంది. ప్రభుత్వం ఫైనల్‌గా డెసిషన్ తీసుకునేముందు ఆలోచించవలసిన విషయాల మీద మాకు క్లారిటీ ఉంది. అనేక వర్గాల నుంచి ఈ విషయాలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి. అందుచేత ప్రభుత్వం తగువిధంగా స్పందిస్తుంది. భయపడాల్సిన పని లేదు.

(అంతరాయం )

ఉ.10.10

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## కర్నూలు జిల్లాలోని విద్యుచ్ఛక్తి శాఖలో ఖాళీలను భర్తీచేయుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 190–ఎ(7519 - E )

SRI CHALLA RAMAKRISHNA REDDY- Will the Minister for Information and Public Relations, Energy and Coal be pleased to state:

a) The number of total power connections in Kurnool district;
b) The number of domestic, agriculture, industrial and commercial therein;
c) The amount of revenue derived by the DISCOM from all connections except agriculture connections;
d) The amount derived from L.T. Lines and H.T. Lines, therein
e) Whether it is a fact that not even single employee of Electricity Board is available in rural areas for providing basic services to consumers; and
f) If so, the action taken by the Government to fill the vacant posts of different categories in Electricity Board in the District?

**MINISTER FOR ENERGY AND COAL (SRI ALI SHABBIR MOHD.) :**

a) 6,45,991 Nos.
b) Domestic Services : 5,13,899
Commercial Services : 49,361
Industrial Services : 5,660
Agriculture Services : 69,766
HT Services : 135

c) The revenue derived by the APCPDCL from April'06 to Dec'06 in all categories except agriculture is Rs. 22274.99 lakhs.

d) L.T.Lines : Rs. 13277.89 lakhs
H.T. Lines : Rs. 9055.09 lakhs

e) No Sir. There are 920 staff working in the Offices located in rural areas. Thee are 390 vacant posts.

f) Filling up of 204 vacancies in Kurnool district is under process.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: నమస్కారం సర్. ఈ క్వశ్చన్ వేయటం వెనుక ఉన్న సెంట్రల్ ఐడియా ఏమంటే గత ప్రభుత్వం 9 సంవత్సరాల హనీమూన్ చేసుకుంటే ఈ ప్రభుత్వం ఆ పిల్లలను సాకవలసి వస్తోంది. ఎన్ని సమస్యలంటే అన్ని సమస్యలతో ఈ ప్రభుత్వం బాధ్యతలను స్వీకరించింది. మీకు ఒకటి మనవిచేస్తున్నాను. I am before the Honourable Chair. I want to go on record. దయఉంచి తమరు అనుమతిస్తే తమరిద్వారా ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తాను.

నేను ప్రభుత్వాన్ని రెండే క్వశ్చన్స్ అడుగుతాను. నేను అడిగిన మొదటి ప్రశ్న ఏమంటే, 'కర్నూలు జిల్లాలోని మొత్తం విద్యుత్ కనెక్షన్ల సంఖ్య ఎంత' అంటే ఎప్పుడో పాతకాలంనాటి సమాధానం ఇచ్చారు. That is not correct. Domestic, Agricultural, Industrial, Commercial and other categoriesకు సంబంధించి ఇచ్చిన ఫిగర్స్ కరెక్ట్ కాదు. తమరిద్వారా ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ వివరిస్తాను. అక్కడ ఎన్ని కనెక్షన్స్ ఉన్నాయి, ఎ.పి.సి.పి.డి.సి.ఎల్.కు పోయిన సంవత్సరం ఎంత ఆదాయం వచ్చింది, అక్కడ ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి, ఇంత ఆదాయం వచ్చినా వారు వినియోగదారులకు ఎందుకు సరైన సేవలు అందించలేకపోతున్నారు అనే ఫ్యాక్ట్స్ వివరంగా చెబుతాను. మొత్తం కనెక్షన్స్ 6,45,991 ఉన్నాయని మంత్రిగారు చెప్పారు. That is not correct. 7,25,800 కనెక్షన్స్ ఉన్నాయి. అది కూడా జనవరి ఎండింగ్‌నాటికి ఉన్న ఫిగర్స్‌ను నేను చెబుతున్నాను. అట్లాగే డొమెస్టిక్ సర్వీసెస్ 5,13,899 ఉన్నాయని మినిస్టర్‌గారు చెప్పారు. అక్కడ 5,21,300 డొమెస్టిక్ కనెక్షన్స్ ఉన్నాయి. అలాగే అగ్రికల్చర్ కనెక్షన్స్ 69,766 ఉన్నాయని మంత్రిగారు చెప్పారు. కాని అక్కడ అగ్రికల్చర్ కనెక్షన్స్ 78,900 ఉన్నాయి. ఇండస్ట్రియల్ కనెక్షన్స్ 5,660 ఉన్నాయని మంత్రిగారు చెప్పారు. అక్కడ 7,240 ఇండస్ట్రియల్ కనెక్షన్స్ ఉన్నాయి. కమర్షియల్ కనెక్షన్స్ వచ్చేప్పటికి 49,361 అని చెప్పారు. నిజానికి అవి 52,800. These are the facts. గౌరవ మంత్రిగారు ఈ ఫిగర్స్‌ను వెరిఫై చేసుకోవచ్చు. జనవరి, 2007 నాటికి ఉన్న ఫిగర్స్‌ను చెప్పాను. ఆదాయం విషయానికి వస్తే మినిస్టర్‌గారు చెప్పింది హెచ్.టి. లైన్స్ ద్వారా రూ.90.55 కోట్లు ఆదాయం వస్తుందని చెప్పారు. తమరిద్వారా నేను చెప్పేది ఏమంటే హెచ్.టి. లైన్స్‌ద్వారా రూ.110 కోట్లు ఒక్క కర్నూలు జిల్లానుండి ఎ.పి.సి.పి.డి.సి.ఎల్.కు రావటం జరిగింది. ఎల్.టి. లైన్స్‌ద్వారా వస్తున్న ఆదాయం, మినిస్టర్‌గారు చెప్పింది రూ.132.77 కోట్లు. నేననేది రూ.158.54 కోట్లు ఆదాయం వచ్చింది. ఫిబ్రవరినాటికి మొత్తం ఈ కనెక్షన్స్‌ద్వారా రూ.268 కోట్లు ఒక్క సంవత్సరంలోనే ఎ.పి.సి.పి.డి.సి.ఎల్.కు ఆదాయం రావటం జరిగింది. ఇన్ని కనెక్షన్స్ కర్నూలు జిల్లాలో ఉంటే ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయో ఒక్కసారి మీరే ఆలోచన చేయండి. వారు చెప్పిన ఫిగర్స్ కూడా కరెక్ట్ కాదు.

మిస్టర్ స్పీకర్: సమాచారం పూర్తిగా మీవద్ద ఉన్నది. పరిష్కారం కూడా మీరే చెబుతున్నారు.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: నేను మాట్లాడిన తరువాత మంత్రిగారు సమాధానం చెబుతారు కదా? నావద్ద సమాచారం ఉండటం కాదు సార్. అక్కడ ఉన్న ఫ్యాక్ట్స్‌ను తమరిద్వారా గౌరవ మంత్రిగారికి చెబుతున్నాను. సభ దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే ఇంత

ఆదాయం వస్తుంది, ఇన్ని కనెక్షన్స్ ఉన్నాయి, ఇంతమంది స్టాఫ్ ఉన్నారు, భర్తీ ఏవిధంగా చేస్తారనే విషయాన్ని తమరిద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. జూనియర్ లైన్‌మెన్లు 340 మందిని గవర్నమెంట్ శాంక్షన్‌చేస్తే అందులో 176 పోస్టులు వేకెంట్‌గా ఉన్నాయి. జూనియర్ లైన్‌మెన్లు ఫీల్డ్ స్టాఫ్. అసిస్టెంట్ లైన్‌మెన్లు 311 మందిని గవర్నమెంట్ శాంక్షన్‌చేస్తే అందులో 44 వేకెంట్‌గా ఉన్నాయి. లైన్‌మెన్లు 362 మందిని గవర్నమెంట్ శాంక్షన్‌చేస్తే ప్రస్తుతం 111 వేకెన్సీస్ ఉన్నాయి. నేను చెప్పేది ఒక్క జిల్లా పరిస్థితి. లైన్ ఇన్‌స్పెక్టర్స్ 136లో 11 వేకెంట్‌గా ఉన్నాయి. వీరంతా ఫీల్డ్ లెవెల్ స్టాఫ్. గ్రామీణ వినియోగదారుల కనెక్షన్స్‌లో ఎక్కడైనా ఫ్యూజ్ పోయినా, ఎక్కడైనా వైర్ కట్ అయినా, కరెంట్ షాక్ కొట్టినా ఇటువంటి లీన్ స్టాఫ్‌తో ఏవిధంగా రక్షిస్తారు? ఆదాయం రావటంలేదు, నష్టం వస్తుందా అంటే అట్లా కాదు. కర్నూలు జిల్లానుండి రూ.258 కోట్ల ఆదాయం వస్తోంది. దయ ఉంచి మీరు చెప్పండి. ఎకౌంట్స్ సెక్షన్‌లో చూస్తే 257 పోస్టులలో 122 ఖాళీలు ఉన్నాయి. ఇవన్నీ ఉన్నాయి. ఇన్ని కనెక్షన్స్ ఉండి, ఇంత ఆదాయం వస్తున్న కర్నూలు జిల్లాలో ఇన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కర్నూలు జిల్లాలో ఖాళీగా ఉన్న ఈ పోస్టులన్నింటిని ఎప్పటిలోగా ఫిలప్ చేస్తారు?

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, గౌరవసభ్యులు గతంగురించి చెప్పిన విషయం వాస్తవం. గత ఎన్నో సంవత్సరాలనుండి ఈ పోస్టులు వేకెంట్‌గా ఉన్న విషయం వాస్తవం. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎంతోమంది కంప్లైంట్ చేయటం జరిగింది. గ్రామాల్లో లైన్‌మెన్స్ లేనందువల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. టెక్నికల్‌గా నాలెడ్జ్ లేనివారు కూడా ఫ్యూజ్‌లు పెడుతున్నందువలన యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. ఇటువంటి విషయాలు దృష్టికి వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు సిరీస్ ఆఫ్ మీటింగ్స్ ఏర్పాటుచేసి తక్షణమే లైన్‌మెన్స్‌ను అపాయింట్ చేయాలని, వేకెన్సీస్ ఉండనీయవద్దని చెప్పారు. గతంలో ఎప్పుడూ ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ చరిత్రలో అంత పెద్దయెత్తున భర్తీని చేపట్టిన సందర్భాలు లేవు. పోయిన సంవత్సరమే మేమీ నిర్ణయం తీసుకున్నాము. 7,114 మంది జూనియర్ లైన్‌మెన్ల ఖాళీలను ఫిలప్ చేయాలనే నిర్ణయం తీసుకున్నాము. డిస్కమ్‌వైజ్ డీటెయిల్స్ చూస్తే కర్నూలు జిల్లా కలిసి ఉన్నటువంటి సెంట్రల్ డిస్కమ్‌లో 2,423, ఎస్.పి.డి.సి.ఎల్.లో 1,805, ఇ.పి.డి.సి.ఎల్.లో 1,235, ఎన్.పి.డి.సి.ఎల్.లో 1,651, మొత్తం కలిపి 7,114 వేకెన్సీస్‌ను ఫిలప్ చేయటానికి ఆల్‌రెడి ప్రాసెస్ జరుగుతోంది. అందరు సూపరింటెండెంట్ ఇంజనీర్లకు మేము అధికారాలు ఇచ్చాము. కొన్ని గైడ్‌లైన్స్ పెట్టాము. గతంనుండి పనిచేస్తున్నటువంటి లైన్‌మెన్స్‌కు మొదటి ప్రిఫరెన్స్ ఇవ్వాలని చెప్పాము. వారు ఎన్ని సంవత్సరాలనుండి పనిచేస్తే అంత వెయిటేజ్ ఇస్తున్నాము. టెక్నికల్‌గా చూస్తే ఐ.టి.ఐ. ఎలక్ట్రికల్ ఉన్నవారందరికీ అవకాశం ఇవ్వాలనే గైడ్‌లైన్స్ ఇచ్చి ఆ గైడ్‌లైన్స్ ప్రకారం భర్తీచేపట్టటం జరుగుతోంది. ఆ ప్రకారం చూస్తే కర్నూలులో 173 జూనియర్ లైన్‌మెన్ వేకెన్సీస్ ఉన్నాయి. అదేవిధంగా ఇతర వేకెన్సీస్ కూడా ఉన్నాయి. టోటల్‌గా 240 వేకెన్సీస్ ఉన్నాయి. మేము వాటిని ఫిలప్ చేయటానికి నోటిఫికేషన్ ఇవ్వటం జరిగింది. అప్లికేషన్స్ కాల్‌ఫర్ చేశాము. ఆ ప్రాసెస్ జరుగుతోంది. తొందరగానే ఆ వేకెన్సీస్ ఫిలప్‌చేసి గ్రామాల్లో ఈ లైన్‌మెన్స్ కొరత ఉండగా చూస్తామని మీద్వారా గౌరవసభ్యులకు హామీ ఇస్తున్నాను.
ఉ.10.20

రామకృష్ణారెడ్డిగారి చెప్పిన సంఖ్య విషయమై, నేను డిసెంబరు,2006 వరకు చెప్పాను. వారు 2007 జనవరి, ఫిబ్రవరి వరకు అన్నారు. ఈ మధ్యలో కనెక్షన్స్ పెరిగాయి. దాన్ని కాదనడం లేదు. దానికి సంబంధించిన కరెక్షన్స్ ఏమైనా ఉంటే నేను డెఫినెట్‌గా పరిశీలిస్తాను.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : సార్, మంత్రిగారు డిసెంబరు 2006 వరకు చెప్పితే, నేను 2007, జనవరి వరకు చెప్పాను. ఈ రెండింటి మధ్య డిఫెరెన్స్ ఎంత ఉంది అధ్యక్షా? ఒక నెలే కదా ! ఈ 30 రోజుల్లో ఇన్ని డిఫెరెన్స్‌లు ఉంటాయా? మంత్రిగారు 82,800 కనెక్షన్స్ అని చెప్పారు. కనెక్షన్స్ గురించి అట్లాగే చెప్పారు, పోస్టుల సంఖ్య కూడా అట్లాగే చెప్పారు. నేను అనేది, మీరు సమర్థించుకోవద్దు. ఎందుకంటే ఈ ప్రభుత్వం సమస్యల్ని రూపుమాపకుండా పోతే, ఇంక ఈ దశాబ్దం కాదు కదా, వచ్చే శతాబ్దం వరకు ఏ ప్రభుత్వం కూడా చేయలేదు. ఎందుకంటే రాజశేఖర్‌రెడ్డిగారి నాయకత్వంలో ప్రతి డిపార్టుమెంట్ చాలా పర్‌ఫెక్ట్‌గా పనిచేస్తోంది. అందువల్ల ఇప్పుడు నేను చెపుతున్నది పెద్ద సమస్య కాదు. ఫిట్స్ వచ్చిన వాడిని హాస్పిటల్‌కు తీసుకుని వెళ్లితే, షాక్ ఇస్తారు. మరి మన ఎలక్ట్రిసిటీ మినిస్టర్‌గారికి ఇంత పెద్ద షాక్ ఇచ్చినా , ఆయనకు అర్థం కాకపోతే ఎట్లా? పోస్టులు తప్పు ఇచ్చారు. అన్నీ తప్పు ఇచ్చారు. కనుక నేను ఏమంటున్నాను అంటే, పట్టణాల్లో అయితే ఇంజనీరింగ్ స్టాఫ్ ఫీల్డులో ఉంటారు. కాని మారుమూల ప్రాంతాల్లో ఎవరు ఉంటారు? కాబట్టి చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ఐటిఐ పూర్తి చేసిన వారిని విలేజ్ ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్‌గా గాని, ఎలక్ట్రికల్ అసిస్టెంట్‌గా గాని రూ. 2 వేల నుండి 3 వేల కన్సాలిడేషన్ పే తో అపాయింట్ చేస్తే, ఇది పెద్ద కష్టమేమి కాదు. అట్లాగే ప్రతి మండలంలో కంప్లసరీగా ఒక ఏ.ఇ.ను నియమించాలి. మా దగ్గర 8 మంది ఏ.ఇ.లు, 25 మంది సబ్ ఇంజనీర్లు లేరు. కాబట్టి ప్రతి మండలంలో ఒక ఏ.ఇ., అదే విధంగా సబ్ ఇంజనీర్లు ఉండే విధంగా నియామకాలు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ షబ్బీర్ అలీ మహమ్మద్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు, ప్రతి గ్రామంలో జె.ఎల్.ఎమ్. ఉండాలన్నది మా ఆలోచన కూడా. అదే విధంగా ప్రతి మండలంలో ఎ.ఇ. ఉండాలి. ఆ పోస్టుల భర్తీ ప్రక్రియ మొదలయింది. మీరు చెప్పినట్లుగా కర్నూలు జిల్లాలోనే కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా భర్తీ చేసేందుకు మేము ప్రయత్నం చేస్తున్నాము. ఉన్న ఖాళీలను భర్తీ చేయడమే కాకుండా, కొత్తగా 7114 పోస్టుల్ని క్రియేట్ చేశాము. వాటిని కూడా తొందర్లోనే భర్తీ చేస్తాము.

MR. SPEAKER: The second SNQ190-బి(7519-యు) is postponed at the request of the Member.

## జీరో అవర్

శ్రీమతి పి.అరుణ (గజపతినగరం) : అధ్యక్షా, రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి హాస్టళ్లో నివసించే అనేక మంది విద్యార్థులు చనిపోతున్నారు. రాష్ట్రంలో ఆ విధంగా ఇప్పటివరకు ఎంత మంది చనిపోయారు అనే వివరాలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయా? విజయనగరం జిల్లాలో ఇప్పటి వరకు 29 మంది గిరిజన బాల బాలికలు హాస్టళ్లో చనిపోయారు. పేద వారైన వారి తల్లిదండ్రులకు ఇంతవరకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వని పరిస్థితి ఉంది. నాలుగు రోజుల క్రితం మరో అబ్బాయి చనిపోయాడు. ఈ సమస్య అన్ని నియోజకవర్గాల్లో ఉంది. కాబట్టి ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ ఉండవలసిన అవసరం ఉంది. ఎందుకంటే హాస్టళ్లో చదివేది పేద వర్గాల పిల్లలే. వారిలో నిరక్షరాస్యతను నిర్మూలించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం భోజన, ఇతర సదుపాయాలు కల్పిస్తోంది. వైద్య సదుపాయం కూడా కల్పిస్తోంది. అయినా వార్డన్ల నిర్లక్ష్య వైఖరి వల్ల అనేక మంది పిల్లలు

చనిపోతున్నారు. ఇప్పటివరకు ఈ విధంగా హాస్టళ్లో చనిపోయిన వారి వివరాలను సభ ముందు ఉంచవలసిందిగా కోరుతున్నాను. కావాలంటే నేను పేర్లతో సహా వివరాలందిస్తాను.

మిస్టర్ స్పీకర్ : మీరు పంపించండి.

శ్రీమతి పి. అరుణ: పంపిస్తాను అధ్యక్షా. నా నియోజకవర్గంలోని బొండపల్లి మండల కేంద్రంలోని హాస్టల్‌లో తొమ్మిదవ తరగతి చదువుతున్న ఇద్దరు అమ్మాయిలు చనిపోయారు. దీని గురించి ఇప్పటి వరకు నేను మూడు సార్లు సభలో ప్రస్తావించాను. కాని ఆ పిల్లల తల్లిదండ్రులకు ఇంతవరకు ఎక్స్‌గ్రేషియా చెల్లించలేదు. అదే విధంగా ఆపద్బంధు పథకాన్ని కూడా వర్తింపచేయలేదు. దీనిని కూడా పరిశీలనలోకి తీసుకోవాలి. ఈ విధంగా ఈ విషయంలో ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుని, చనిపోయిన పిల్లల తల్లిదండ్రులకు వెంటనే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి. ఎస్. రెడ్యా నాయక్ : అధ్యక్షా, గౌ.సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. వారికి తిరిగి సమాచారం పంపిస్తాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి : అధ్యక్షా, రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లోని మహారాజ్‌గంజ్ నియోజకవర్గంలోని ధూల్‌పేట బస్తీలో గుడంబా తయారవుతుందని చెప్పి, ఎక్సైజ్ వారు, పోలీసు వారు దారుణంగా దాడులు చేసిన సందర్భంగా ఆనంద్ సింగ్ అనే వ్యక్తి మరణించాడు. దాంతో స్థానికులు కొంత మంది ఎక్సైజ్ కార్యాలయం మీద దాడులు చేశారు. దాంతో పోలీసు, ఎక్సైజ్, యాంటీ గుండా స్క్వాడ్ వాళ్లు బస్తీలో బీభత్సం సృష్టించారు. దాంతో బస్తీ వాళ్లు ఇళ్లలోకి కూడా పోవడం లేదు. అంతా పారిపోయారు. బస్తీ అంతా నిర్మానుశ్యంగా మారింది. అక్కడ గుడంబా తయారవుతుందని అందరికీ తెలుసు. అది అక్కడ తయారవడం వల్లనే పోలీసు వాళ్లు, ఎక్సైజ్ వాళ్లు కోటీశ్వరులయ్యారు. అదే విధంగా మధ్యదళారీలు బాగా సంపాదించుకుంటున్నారు. తాగేవాడు నష్టపోతున్నాడు, తయారుచేసే వాడు నష్టపోతున్నాడు. ఈ సమస్య పరిష్కారం కావాలంటే, స్థానిక యువకుల్లో ఉన్న నిరుద్యోగ సమస్యను ముందుగా పరిష్కరించాలి. లేదా ఏదైనా ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, ప్రభుత్వం యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించి, యువకుల్ని సక్రమ మార్గంలో పెట్టాలి. అట్లా కాకుండా, తమకు డబ్బులు కావాలన్నప్పుడల్లా, ఆరు నెలలకు ఒకసారి, సంవత్సరానికి ఒకసారి దాడులు చేసి, భయభ్రాంతుల్ని సృష్టించడం వల్ల సమస్య పరిష్కారం కాదు. కాబట్టి కలెక్టరు కాని, ఎక్సైజ్ డిపార్టుమెంట్ కాని వాళ్లకు ఏదైనా ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పిన విషయంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుంది. వారి సూచనల్ని తప్పకుండా పరిగణనలోకి తీసుకుని, ప్రత్యామ్నాయ జీవనోపాధి అవకాశాలు కల్పించే విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తుంది. త్వరలోనే దీనికి సంబంధించిన ప్యాకేజీతో ప్రభుత్వం ముందుకు వస్తుంది.

ఉ.10.30

శ్రీ కె. లక్ష్మణ మూర్తి (నాగూరు)ః అధ్యక్షా, ఇది ఇరిగేషన్‌కి సంబందించిన అంశం. విజయనగరం జిల్లాలోని పూసపాటిరేగ మండలంలో తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు సర్వే పనులు జరుగుతున్నాయి. ఆ సందర్భముగా అక్కడ ప్రాజెక్టు బాధిత రైతులు గత వారం రోజుల నుండి ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నిన్ననే ఆ రైతులు ఆందోళన చేస్తున్న దగ్గర సిపియం., పార్టీ కార్యదర్శి కృష్ణమూర్తి గారు, రైతు సంఘం కార్యదర్శి మర్రా సూర్యనారాయణ గారు వెళితే వారిని అరెస్ట్ చేయడమే కాకుండా మరి ఐదుగురు రైతులను కూడా అరెస్ట్ చేసి నిర్బంధం చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన విషయం అధ్యక్షా ఇప్పటికే ఆ ప్రాజెక్టుకు తగినంత నీరు జంజావతి నదిలో లేదని చెప్పి హైడల్ రిపోర్టులు వున్నాయి. దీని వలన లాభం కంటే నష్టం ఎక్కువగా వుందని చెబుతున్నారు. ఈ ప్రాజెక్టు వలన కలిగే ఇబ్బందులను ఏ విధంగా అధిగమించాలో చెప్పకుండా, అదే విధంగా రైతులకు ఇచ్చే నష్టపరిహారం కూడా ప్రస్తావన చేయకుండా ఆందోళన చేస్తున్న వారి మీద నిర్బంధం చేయడం సరైంది కాదు. దీనికి 260 కోట్ల రూపాయలు ఖర్చు అయితే మూడు వేల ఎకరాలు, తొమ్మిది గ్రామాలు ముంపుకు గురవుతున్నాయి. ఆందోళన చేస్తున్న వారికి అసలు నష్టం జరగదని చెప్పవలసింది పోయి వారిమీద నిర్బంధం చేసి, పోలీస్ స్టేషన్‌లలో పెట్టి బంధించడం సరైంది కాదు. అందుకని నిన్న అరెస్ట్ చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని, నిర్బంధాలు ఆపాలని, అదే విధంగా ప్రాజెక్టు బాధిత రైతులతో చర్చించి వారు అనుమతి ఇచ్చిన మేరకే ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని, అంతవరకూ ఆపాలని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు ః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడమైనది. ఇది మీడియం అండ్ మేజర్ ఇరిగేషన్ మినిష్టరు గారి పర్వ్యూలోకి వస్తుంది. తప్పకుండా వారికి ఈ విషయం తెలియజేసి ఈ విషయం మీద సరైన నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ చాడా వెంకటరెడ్డి ః అధ్యక్షా, ఇది చేనేత కార్మికులకు సంబంధించిన సమస్య. రాష్ట్రములో మూడు లక్షల ఇరవై వేల మగ్గాల పైన పదహారు లక్షల మంది చేనేత కార్మికులు పనిచేస్తున్నారు. వీరి బ్రతుకులు దయనీయంగా వున్నాయి. వస్త్రాలకు మార్కెట్ లేక నిరాశా,నిస్పృహలకు లోనవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ప్రస్తుతం నూలు పైన 9.2 శాతం సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీని విధించినందు వలన, వీరు ఉత్పత్తి చేసినటువంటి వస్త్రాలకు రేట్లు పెరిగి మార్కెట్‌లో అమ్ముడుపోవడం లేదు. ఈ నూలు పైన విధించినటువంటి సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీని రద్దు చేయడానికి మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పైన వత్తిడి చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. అలాగే సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఈ చేనేత పరిశ్రమ మన రాష్ట్రంలోనే కాదు, దేశ వ్యాప్తంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నది. అందువలన పదకొండు వస్త్రాలను రిజర్వ్ చేయాలని చెప్పి నిర్ణయించి దానికి తీర్పు ఇచ్చినందువలన కేంద్ర ప్రభుత్వం కూడా 1986 లోనే జీవో ఇచ్చింది. ఆ జీవో అమలుకావడం లేదు. అమలుకావడం లేనందు వలన, వారు ఉత్పత్తి చేసిన వస్త్రాలను పవర్‌లూమ్ యజమానులు కూడా తయారుచేసినందు వలన ఇబ్బందులు ఎదురౌతున్నాయి. ఎక్కడైతే పవర్‌లూమ్ యజమానులు తయారుచేస్తున్నారో వారి మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. అందువలన తగిన చర్యలు తీసుకుంటే చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలు అమ్ముడుపోయే అవకాశం వుంది. కాబట్టి దానిని గమనించాలని కోరుతున్నాను. అలాగే బడ్జెట్‌లో కూడా కేటాయింపులు అరకొరగా వున్నాయి. చేనేత పరిశ్రమకు సంబంధించి కనీసం మూడు వందల కోట్ల రూపాయలు పెంచాలని కోరుతున్నాను. ఇవాళ అపెరల్ టెక్స్‌టైల్ పార్కుల కొరకు ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. చేనేత కార్మికులు గణనీయ సంఖ్యలో వున్నారు కాబట్టి

ఇక్కడ చేనేత పార్కులు ఏర్పాటు చేయాలని, జనతా వస్త్రాల ఉత్పత్తికి ఈ ప్రభుత్వం కూడా పూనుకుంటే మంచిదని చెప్పి తమ ద్వారా కోరుకుంటున్నాను. అలాగే సిరిసిల్ల, పోచంపల్లి, రాష్ట్రంలోని అనేక చోట్ల చేనేత కార్మికులు దాదాపు నాలుగు వందల మంది ఆత్మహత్యలకు పాలైన విషయం నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా చేనేత కార్మికుల ఆత్మహత్యలకు సంబందించి ఎక్స్‌గ్రేషియో ఇవ్వడానికి కూడా జీవో విడుదల చేశారు. ఆ జీవోలో కొన్ని నిబంధనలు పెట్టినందువలన ఆ నిబంధనలు అడ్డుగోడలుగా నిలుస్తున్నాయి. ఏదైతే చేనేత వృత్తి చేసుకొని, ఆ వృత్తికి సంబంధించిన వారు చనిపోయారో వారికి సంబంధించి వర్తించేలాగా ఆ జీవోను సవరింప చేయాలని, ఆ కుటుంబాలను కూడా ఆదుకోవాలని నేను తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : సర్, సంబంధిత మంత్రికి ఈ సమాచారం చెప్పి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరతాము.

جناب سیّد احمد پاشاہ قادری ۔ محترم اسپیکر صاحب میں آپ کے ذریعہ محکمہ پولیس میں لا ءاینڈ آرڈر اور ٹریفک پولیس کے تعلق سے وزیر داخلہ کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ شہر حیدرآباد میں پولیس کی جانب سے چالانات کا سلسلہ جاری ہے اور اُس کے ذریعہ بے قصور اور غریب لوگوں کو نشانہ بنایا جارہا ہے ۔ ہلمٹ کے عنوان پر بیجا چالانات کئے جارہے ہیں ۔ ان دِنوں امتحانات چل رہے ہیں اور اِن بیجا چالانات کی وجہہ سے طلباء کو کافی دشواری ہو رہی ہے ۔ امتحانات میں شرکت کے لئے جانے والے طلباء کو ہلمٹ رہنے کے باوجود بھی 15'15' 20'20 کانسٹیبلوں کا اسٹاف کھڑے رہ کر روک رہے ہیں جس کی وجہہ سے کئی بچے تو امتحانات دینے سے محروم ہوگئے ۔ مجلس اتحاد المسلمین کا ایک دیرینہ مطالبہ یہ ہے کہ ہلمٹ کے قانون میں ترمیم کرتے ہوئے اُس کو اختیاری بنایا جائے ۔ آج چالانات کا لا متناہی سلسلہ جاری ہے اور یہ نشانہ متوسط طبقہ اور غریب لوگوں کو بنایا جاتا ہے ۔ ٹریفک کا مسئلہ دن بدن پیچیدہ ہوتا جارہا ہے لیکن اِس پر کنٹرول کرنے کے بجائے ٹریفک پولیس والے ہر طرف چالانات کے لئے کھڑے ہوتے ہیں اور چالانات کرتے ہیں ۔ جہاں پر ٹریفک جام ہوتی ہے وہاں پر ہی قریب میں کھڑے ہو کر چالانات کئے جاتے ہیں ۔ لا ء اینڈ آرڈر پولیس کا یہ عالم ہیکہ رات میں 10 بجتے ہی دوکانات اور ہوٹلیں بند کرواتے ہوئے ایک دہشت کا ماحول پیدا کرنے کی کوشش کی جاتی ہے ۔ جبکہ میڈیکل ہالس اور ایس ۔ٹی ۔ڈی ۔ بوتھس کو رات 12 اور 1 بجے تک کھولا رکھنے کی اجازت دی گئی ہے لیکن جبری طور پر میڈیکل ہالس اور ایس ۔ٹی ۔ڈی ۔ بوتھس کو بھی بند کروادیا جاتا ہے ۔ بے روزگار نوجوانوں کے روزگار کیلئے ایس ۔ٹی ۔ڈی ۔ بوتھس کو قائم کیا گیا جو اُن کے روزگار کا ذریعہ بنے ہوئے ہیں ۔ رات کے وقت انٹر نیشنل کالس کم شرح پر ہوتے ہیں اِس لئے وہاں پر مجمع ہوتا ہے لیکن رات میں 10 بجے اور 11 بجے کے اندر ہی ایس ۔ٹی ۔ڈی ۔ بوتھس کو بند کرنے کیلئے جبر کیا جاتا ہے ۔ میری حکومت سے گزارش ہیکہ اس جانب توجہ کرتے ہوئے پولیس کو ہدایت دیں کہ میڈیکل ہالس اور ایس ۔ٹی ۔ڈی ۔ بوتھس جو نوجوانوں کے روزگار کا ذریعہ ہیں اُن کو سہولت فراہم کرے اور چالانات کے لا متناہی سلسلہ کو بند کریں ۔ نوجوانوں کو اور طلباء کو امتحان ہال جانے اور امتحانات میں شرکت کرنے کے لئے کافی دشواری ہو رہی ہے اور ہمارا حکومت سے یہ مطالبہ ہیکہ ہلمٹ کے قانون میں ترمیم کرتے ہوئے اِس کو اختیاری بنایا جائے ۔ چالانات کا لا متناہی سلسلہ کی وجہہ سے کئی بدعنوانیاں پیدا ہو رہی ہیں ۔ چالانات کے نام پر روک کر رشوت لی جارہی ہے اور معصوم عوام کو شہریوں کو پریشان کیا جارہا ہے ۔ اگر محکمہ پولیس پر ایک انکوائری کمیٹی قائم کی جائے تو مجھے یقین ہیکہ ہر جگہ جہاں پر چالانات کئے جارہے ہیں وہاں کرپشن نمایاں طور پر سامنے آئے گا ۔ میری آخری گذارش ہیکہ حکومت اس کو serious لے اور ہلمٹ کے قانون میں ترمیم کرتے ہوئے اِس کے استعمال کو اختیاری بنائے ۔

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, సభ్యుడు వెలిబుచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని పరిశీలిస్తాము.

SRI G. KISHAN REDDY :

جناب جی۔کشن ریڈی۔ شہر حیدرآباد میں اسمبلی سے دوکلومیٹر دور دھول پیٹ میں پرسوں اکسائز کے عہدیدار نے دھاوا کیا جسمیں مہیلاؤں کے اوپر بچوں کےاوپر اور بزرگوں کے اوپر زور زبردستی کرتے ہوئے گھروں میں گھس کر گھروں کا سامان باہر پھینک دیا۔ ہر دو مہینوں میں ایک بار اکسائز عہدیدار دھاوے کرتے ہیں اور اِن غریب لوگوں کو چالانات کرتے رہتے ہیں۔ وہ لوگ بیکار میں پھنسائے جاتے ہیں۔ ریکارڈ بتلانے کے لئے غیر ضروری اِن لوگوں پر کیسس درج کئے جاتے ہیں۔ اکسائز عہدیدار ہر دو' تین مہینوں میں حکومت کو بتلانے کے لئے کہ کتنے دھاوے کئے اور کتنے مقدمات درج کئے ہیں دھاوے کرتے رہتے ہیں اور اسکے دوسرے روز وہاں پر جاکر معمول وصول کرتے ہیں۔ ہر ایک فیملی کو ڈرا دھمکاکر اور زور زبردستی کرتے ہوئے پیسہ وصول کرتے ہیں۔ تین دن پہلے دھول پیٹ میں اکسائز عہدیدار نے اتنی دہشت پیدا کی کہ ٹکر واڑی میں ایک شخص آنند سنگھ کا انتقال ہو گیا۔ اُس آدمی کا خاندان روڈ پر آ گیا ہے۔ آندھراپردیش کے ہر گاؤں میں شراب کی ندیاں بہہ رہی ہیں' سرکار کیا کر رہی ہے۔ ایک دھول پیٹ میں دھاوا کرنے سے غیر قانونی شراب بند نہیں ہوتی۔ میں آپ سے انورود کرنا چاہتا ہوں کہ آندھراپردیش میں کئی چیف منسٹر بنے جیسے کاسو برہمانندا ریڈی' پی۔وی۔ نرسمہا راؤ' جلکم وینگل راؤ' این۔ٹی۔ راما راؤ' ڈاکٹر ایم۔ چنا ریڈی' ٹی۔ انجیا' چندرا بابو نائیڈو وغیرہ اور اب آج ڈاکٹر راج شیکھر ریڈی صاحب چیف منسٹر ہیں۔ جب سے لیکر آج تک دھول پیٹ کی غریب جنتا میں کوئی تبدیلی نہیں آئی۔ میں آپ سے وہاں کی جنتا میں بدلاؤلانے کے لئے پرارتھنا کرتا ہوں۔ اُن کی زندگی میں بدلاؤلانے کے لئے کوئی متبادل روزگار فراہم کریں۔ کوئی بھی شخص شراب بناکر اپنی زندگی نہیں گزارنا نہیں چاہتا۔ شہر حیدرآباد میں ہر وائن شاپ بار میں تبدیل ہو گئی ہے اُس کو پہلے روکیں۔ اُس کے بعد اُن غریب لوگوں کا سروے گھر گھر جاکر کریں اور اُنہیں مناسب روزگار فراہم کریں۔ میں یہ تیقن دلانا چاہتا ہوں کہ شہر حیدرآباد کے ہم تمام ایم۔ایل۔ایز دھول پیٹ میں شراب بنانے سے روکیں گے بشرطیکہ اُنہیں کوئی اچھا روزگار فراہم کریں تاکہ وہ اپنی بسر کر سکیں۔

ఉ. 10.40

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది, తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎల్. రాజారావు (పాడేరు): అధ్యక్షా, రాష్ట్రంలోని కరెంట్ సమస్యను సభలో ప్రస్తావిస్తాను. టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఎగ్జామ్స్ జరుగుతున్నాయి. ఈ కరెంట్ సమస్య గురించి ఇదే హౌస్‌లో మంత్రి గారి దృష్టికి తీసుకొచ్చినప్పుడు నోట్ చేసుకుంటున్నాము, చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కాని, కరెంట్ సమస్య కొనసాగుతూనే ఉంది, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. కరెంట్ కోత లేకుండా చూడాలి. నాలుగు గంటల నుండి ఆరు గంటల వరకూ కరెంట్ కోత ఉంది. నాకు చాలా చోట్ల నుండి ఫోన్ల ద్వారా తెలియజేశారు. తెల్లవారుజామున ఏడు గంటల వరకూ కరెంట్ ఉండేలా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. ఎగ్జామినేషన్స్ ను దృష్టిలో ఉంచుకొని మా అధికారులకు ఆదేశాలు ఇస్తాము.

శ్రీ వై. వెంకటేశ్వరరెడ్డి (సత్తెనపల్లి): అధ్యక్షా, గత ప్రభుత్వంలో మున్సిపాలిటీలకు హడ్కో ద్వారా నాబార్డ్ ద్వారా డ్రింకింగ్ వాటర్ కాని రోడ్స్‌కి లోన్స్ తీసుకొచ్చి డెవలప్ చెయ్యడం జరిగింది. కాని, కొత్తగా మున్సిపాలిటీలు ఎలక్ట్ అయిన తరువాత, గతంలో ఉన్న లోన్‌ని, మనకు ప్రభుత్వం ద్వారా వస్తున్న నాన్ ప్లాన్ క్రింద రికవరీ చేస్తునారు. ఈరోజున కొత్తగా ఎలక్ట్ అయిన మున్సిపాలిటీ పరిధిలో గ్రాంట్స్ లేక జనరల్ ఫండ్స్ నుండి వచ్చే గ్రాంట్ మొత్తం కూడా అక్కడ జీతాలకు సరిపోతున్నాయి. స్థానిక సంస్థల నుండి పంచాయతీ రాజ్ ద్వారా ఇస్తున్న నాబార్డ్, హడ్కో గ్రాంట్ మొత్తం కూడా ప్రభుత్వం భరాయిస్తుంది కాబట్టి అలాగే మున్సిపాలిటీలను కూడా స్థానిక సంస్థలుగా భావించి ఆ నాటి లోన్ మొత్తాన్ని కూడా గ్రాంట్‌గా తీసుకురావాలని కోరుతున్నాను. కేంద్రప్రభుత్వం ద్వారా ఇ.ఐ.డి.ఎస్, ఎస్.ఎస్.ఎం.టి నుండి మనకు దాదాపు 90 పర్సెంట్ గ్రాంట్‌గా, టెన్ పర్సెంట్ లోన్‌గా ఇస్తున్నారు. ఆ విధంగా మా సత్తెనపల్లి మున్సిపాలిటీని ఇ.ఐ.డి.ఎస్ కి ప్రపోజల్ పంపించడం జరిగింది. కాబట్టి డ్రింకింగ్ వాటర్‌కి ప్రయారిటీ ఇచ్చి, గతంలో ఉన్న లోన్‌ను కూడా గ్రాంట్‌గా మార్చి ఇ.ఐ.డి.ఎస్ కి ప్రిఫరెన్స్‌లో పెట్టాలని కోరుకుంటున్నాము. గతంలో ఉన్న లోన్ మొత్తాన్ని ఈరోజు రికవరీ చెయ్యడం వల్ల జీరో గ్రాంట్ తో ఈరోజు నాన్ ప్లాన్ ద్వారా ప్రభుత్వం ద్వారా వస్తుంది. గతంలో ఉన్న లోన్ మొత్తాన్ని గ్రాంట్‌గా మార్చి మా సత్తెనపల్లి మున్సిపాలిటీని ఆదుకోవాలని పురపాలక శాఖ మంత్రి గారిని కోరుకుంటున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, నోట్ చేసుకున్నానండి.

శ్రీ జి. మురళీరామకృష్ణ: అధ్యక్షా, ఇవ్వాళ పంచాయతీ రాజ్ వ్యవస్థలో గ్రామీణ ప్రాంతాలలో, గ్రామ పంచాయతీలలో, మండల పరిషత్తుల ద్వారా గాని తహశిల్దారు వ్యవస్థ ద్వారా గాని పంచాయతీ సెక్రటరీస్, రెవెన్యూ సెక్రటరీస్ అని రెండు ఉన్నాయి. గ్రామాలలో ఏ అకౌంట్ కావాలన్నా లేక ల్యాండ్‌కి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన స్కీమ్స్ ఏవైనా సరే, వేలాది కోట్ల రూపాయలు ఐడెంటిఫై చెయ్యాలంటే ముందు గ్రామంలో సెక్రటరీ ఫస్ట్ ప్రయారిటీ. సెక్రటరీ లిస్ట్ కరెక్ట్‌గా చేసినప్పుడు ఏ ప్రాబ్లం ఉండదు. సైక్లోన్స్, ప్రకృతి వైపరీత్యాలు ఏవి వచ్చినా సరే సెక్రటరీస్ మెయిన్ అక్కడ. గ్రామాలలో పంచాయతీ సెక్రటరీలు, రెవెన్యూ సెక్రటరీలకు సరైన ట్రైనింగ్ లేక వివిధ డిపార్ట్‌మెంట్స్ నుండి గ్రామాలలో యాభై శాతం పోస్టుల వరకూ ఖాళీగా ఉన్నాయి. వారికి ఏ పని రాక, ఏ రికార్డ్ ఎలా తయారుచెయ్యాలో చేతగాక ప్రైవేట్ వ్యక్తుల మీద ఆధారపడుతున్నారు. ఉదాహరణకి ఇందిరమ్మ గ్రామాలు ఎంపిక చేసి ఎక్కువ బాధ్యత ఈ రెవెన్యూ సెక్రటరీలకు, పంచాయతీ సెక్రటరీలకు ఉంటుంది. ఈ లిస్ట్ కరెక్ట్‌గా తయారుచేసినట్లయితే ఏ ప్రాబ్లమ్స్ ఉండవు. వారికి సరైన ట్రైనింగ్ లేక ఇబ్బందిగా ఉంది. గ్రామాలలో చాలా సెక్రటరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. చాలా మేజర్ పంచాయతీలలో సెక్రటరీలు లేక మార్చి డిమాండ్‌కు పన్నులు కలెక్షన్ గాని అగ్రికల్చర్ రెవెన్యూ వసూళ్లు కాక ఇబ్బందిగా ఉంది. గత ప్రభుత్వంలో ఈ సెక్రటరీల వ్యవస్థ పెట్టి అంతా అస్తవ్యస్తం చేశారు. ఇప్పుడికైనా సరైన ట్రైనింగ్ ఇచ్చి, సెక్రటరీలను ఎడ్యుకేటెడ్ వాళ్లని వేసి చేస్తే బాగుంటుంది. గ్రామాలను సెటిలైట్ చెయ్యకపోతే చాలా ప్రాబ్లం అవుతుంది. ముగ్గురి దగ్గర ల్యాండ్స్ మారిన నలభై సంవత్సరాలు, యాభై సంవత్సరాల అయినా రికార్డ్స్ చూస్తే పాత పేర్లు ఉంటున్నాయి. ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఇది చాలా ఇంపార్టెంట్.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని రెవెన్యూ శాఖ, పంచాయతీ శాఖామాత్యులకు తెలియజేస్తాను. నేను కూడా అందులో మెంబర్‌ని, ఆ వివరాలు తెలియజేస్తాను.

శ్రీ ఇ. రాజేందర్: అధ్యక్షా, నా ఆవేదనను అర్థం చేసుకొని నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. మా కమలాపూర్ నియోజకవర్గంలో అయిదు మండలాలున్నాయి. జమ్మికుంట అనే మండలం లక్ష జనాభా ఉన్నటువంటి మండలం అది. జమ్మికుంట పట్టణంలో కూడా ముప్పై, ముప్పై అయిదు వేల మంది జనాభా ఉన్నారు. ఉత్తర తెలంగాణాలోనే second biggest agricultural marketగా ఉన్నటువంటి ప్రాంతం అది. దాదాపు అరవై రైస్ మిల్స్, పది స్పిన్నింగ్ మిల్స్ ఉన్నాయి. కోట్లాది రూపాయల ట్రాన్సాక్షన్ నెల నెలా జరుగుతుంది. సబ్ ట్రెజరీ ఆఫీసు కోసం నేను గత మూడు సంవత్సరాలుగా మంత్రి గారికి విన్నవిస్తున్నాను. మా జిల్లాలో పాత తాలుకాలో అక్కడక్కడా పని లేనటువంటి, బిజినెస్ లేనటువంటి వాటి దగ్గర ఉన్నాయి, మా దగ్గర పెట్టండి అని విన్నవించుకున్నాము. కాని, అమలు కాలేదు. మా నియోజకవర్గంలో ఎక్కడా సబ్ ట్రెజరీ ఆఫీసు లేదు. రెండవది, చాలా బిజినెస్ సెంటర్, అయిదు వేల పెన్షనర్స్ ఉన్నారు, రెండు వందల పాఠశాలలున్నాయి. వాళ్లు ముప్పై కిలోమీటర్లు బయటకు పోయి పనిచేసుకోవాలంటే చాలా ఇబ్బంది. జమ్మికుంట మండల హెడ్‌క్వార్టర్స్‌లో ఒక సబ్ ట్రెజరీ ఆఫీసును ఏర్పాటు చెయ్యమని మంత్రి గారిని కోరుతున్నాను. అడిషనల్ స్టాఫ్‌ను పెట్టవలసిన అవసరం ఉంది. వేరే దగ్గర పని లేకుండా ఉన్నారు. కనీసం అక్కడ నుండి అయినా స్టాఫ్‌ను మాకిస్తారని విన్నవించుకుంటున్నాను.

శ్రీ కె.రోశయ్య: సార్, నేను నోట్ చేసుకున్నాను. దాని మీద పరిశీలన చేయించి తగు చర్యలు తీసుకుంటాము.
ఉ.10-50

శ్రీ చెంగల వెంకటరావు (పాయకరావుపేట): అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో ఇందిర ప్రభ పథకం క్రింద జనవరి, 2005లో సర్వే నెం. 93, పెదబొంగుళూరు, ఎస్.రాయవరం మండలాలలో మేడికొండ అనే కొండ ప్రాంతంలో 35 మంది దళితులకు పట్టాలు ఇచ్చారు. కాకపోతే ఈరోజు వరకు కూడా వారికి పొజెషన్ ఇవ్వలేదు. గత డిడిఆర్‌సీ మీటింగ్‌లో కూడా ఎన్నోసార్లు ఆ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుక వెళ్లాను. ఆ సమావేశంలో ఒక వారంలోగా వారికి పొజెషన్ ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఆ హామీ ఇప్పటివరకు అమలుకాలేదు. అక్కడ ఉన్న మొత్తం 120 ఎకరాలకు గాను ముప్పై ఎకరాలు మాత్రమే కేటాయిస్తున్నట్లు చెప్పారు. కానీ మిగతా 90 ఎకరాలు ఎవరికీ ఇవ్వలేదు. సుదర్శనరాజు అనే కాంగ్రెస్ లీడర్ ఆధీనంలో ఆ స్థలం ఉంది. అతను పేద దళితులకు పొజెషన్ ఇవ్వకుండా అన్నివిధాలా అడ్డుకుంటున్నారు. అతనిమీద నిన్న పోలీసులకు కూడా కంప్లైంట్ ఇచ్చారు. గతంలో ఒంగోలులో దళితులకు కేటాయించిన భూములు ఇతరులకు అప్పగిస్తున్న విషయాన్ని ఈ సభలో జీరో అవర్‌లో శ్రీ జి.కిషన్‌రెడ్డిగారు ప్రస్తావించినప్పుడు కూడా ప్రభుత్వం దళితులకు ఆ భూములను తిరిగి అప్పగించడంలో జరిగిన జాప్యంవలన అక్కడ ఒక దళితుడు ఆత్మహత్య చేసుకున్నారు. ప్రస్తుతం ఇరవై మూడు మంది దళితులకు ఆ భూమి అప్పగించలేని పరిస్థితి వస్తే వారు కూడా ఆత్మహత్య చేసుకొనే పరిస్థితి వస్తుంది. కావున ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే స్పందించాలి. ఆ భూమిలో ఉన్న కొండమీద ఒకటి, రెండు ఇండ్లు కూడా కట్టారు. అలాగే ఇందిరమ్మ గృహాలు కేటాయింపు కూడా దుర్వినియోగం జరుగుతుంది. దానికి సంబంధించిన అధికారుల మీద చర్య తీసుకుంటే ఇందిరమ్మ గృహాలకు న్యాయం జరుగుతుంది.

శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగు చర్య తీసుకుంటాం.

MR. SPEAKER: Now, I will request the Minister for Commercial Taxes, Prohibition and Excise, Law and Courts to move the Bill for Introduction.

## ప్రభుత్వ బిల్లు

### 2007, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను రెండవ సవరణ బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI KONATHALA RAMA KRISHNA : Sir, I beg to move :

" That leave the granted to Introduce the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2007."

MR. SPEAKER : Motion moved.

Now, the question is :

" That leave the granted to Introduce the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2007."

(Pause)

The motion was adopted and the Bill was Introduced.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1) A copy of the Annual Report of the Eastern Power Distribution Company of Andhra Pradesh Ltd., for the year 2005-06, in compliance with Sections 617, 619-A and 619-B of the Companies Act.

2) A copy of the Annual Report of the Northern Power Distribution Company of Andhra Pradesh Ltd., for the year 2005-06 in compliance with Sections 617, 619-A and 619-B of the Companies Act.

3) A copy of the 18th Annual Report of the Andhra Pradesh Beverages Corporation Ltd., for the year 2004-05, in compliance with Section 619 (3) of Companies Act, 1956.

4) A copy of the Notification issued in G.O.Ms.No.179, Law (c) Department, dt.27-12-06 as required under Sec.,26(1) of A.P. Advocates Welfare fund Act., 1987.

**MR. SPEEAKER : The Government Motions deemed to have been moved.**

**DR. YS RAJASEKHARA REDDY, CHIEF MINISTER AND LEADER OF THE HOUSE :**

ప్రభుత్వ ప్రతిపాదనలు

1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యవిధాన, కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 226 నియమం క్రింద ఆవశ్యకమైన విధంగా 2007-2008 సంవత్సరానికి ప్రభుత్వ లెక్కల సమితి సభ్యులుగా తమ నుండి 15మంది సభ్యులను ఎన్నుకొనుటను గురించి

Sir, with your permission, I beg to move :

1) "That the Members of this House do proceed to elect in the manner required by Rule 226 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 Members from among its Members to be Members of the Committee on Public Accounts for the year 2007-08."

2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యవిధాన, కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 228 నియమం క్రింద ఆవశ్యకమైన విధంగా 2007-2008 సంవత్సరానికి అంచనాల సమితి సభ్యులుగా తమ నుండి 15మంది సభ్యులను ఎన్నుకొనుటను గురించి

2) " That the Members of this House do proceed to elect in the manner required by Rule 228 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 Members from among its Members to be Members of the Committee on Estimates for the year 2007-08."

3. ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యవిధాన, కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 231 నియమం క్రింద ఆవశ్యకమైన విధంగా 2007-2008 సంవత్సరానికి ప్రభుత్వ సంస్థల సమితి సభ్యులుగా తమ నుండి 15మంది సభ్యులను ఎన్నుకొనుటను గురించి

3) " That the Members of this House do proceed to elect in the manner required by Rule 231 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 Members from among its members to be Members of the Committee on Public Undertakings for the year 2007-08."

MR. SPEAKER : Government motions moved.

## విశేషాధికారాల సమితి నివేదిక సమర్పణ

**MR. SPEAKER : The Report of the Committee on Privileges deemed to have been presented.**

SRI GADE VENKATA REDDY (Baptla): Sir, with your permission, I beg to present :

" The Scond Report of the Committee of Privileges on the case relating to the Violation of Protocol against the officials of Panchayat Raj Department and Mandal Development Officer, Nellor District."

MR. SPEAKER : The Report of the Second Report of the Committee on Privileges has been presented to the House.

## 2006 – 2007 సంవత్సరమునకు అనుబంధ అంచనాల సమర్పణ

SRI K ROSAIAH : Sir, with your permission, I beg to present :

" The Supplementary Estimates for 2006-2007"

MR. SPEAKER : The Estimates for 2006-2007 has been presented to the House.

**MR. SPEAKER : I have an announcement to make.**

### ప్రకటన

I am to announce that election will be held for the constitution of three Financial Committees, namely, Public Accounts Committee, Public Undertakings Committee and Estimates Committee, the schedule of which as follows :

1) Last date of filing Nominations ..... 5-00 PM, 28-3-2007 (Wednesday)

2) Scrutiny of Nominations ..... 11-00 AM, 29-3-2007 (Thursday)

3) Last date of Withdrawal of such Nominations .... 5-00 PM, 29-3-2007 (Thursday)

4) Date on which the election shall take place, if necessary, in in the Committee Hall No,I of Assembly Buildings, Hyderabad. ... 9-00 AM to 2-00 PM, 30-3-2007 (Friday)

**THE HOUSE REASSEMBLED AT 11.14 A.M.**
**(HON'BLE SPEAKER IN THE CHAIR)**

MR. SPEAKER: The matters posted under Rule 74 and 304 are postponed. Now, we have Government Resolution to be moved by the Minister for Major and Medium Irrigation.

## ప్రభుత్వ తీర్మానము

**" దేశంలో ఉన్న అన్ని పెద్ద ఆనకట్టలు సురక్షితంగా పనిచేసేటట్లు చూచుటకు వాటికి సక్రమమైన నిఘా, తనిఖీ, కార్యవర్తన, నిర్వహణ ఏర్పాటు చేయుట"ను గురించి**

(ఆమోదించబడినది)

SRI PONNALA LAKSHMIAH: Speaker sir, I beg to move:

" That this House commends the Dam Safety legislation as approved by the Union Ministry of Water Resources (MOWR), which seeks to provide for proper surveillance, inspection, operation and maintenance of all large dams in the country to ensure their safe functioning.

Now, therefore, in pursuance of clause (1) of Article 252 of the Constitution of India, this Assembly hereby resolves that the Dam Safety Legislation providing for the proper surveillance, inspection, operation and maintenance of all large dams in the country to ensure their safe functioning and all matters connected therewith or ancillary and incidental thereto, should be regulated in the State of Andhra Pradesh by Parliament by law. "

MR. SPEAKER: Resolution moved.

శ్రీ చాడా వెంకట రెడ్డి:- అధ్యక్షా, ఈ రిజల్యూషన్‌కు సంబంధించి ఇప్పుడున్న రిజల్యూషన్‌ను మార్పు చేసి నందువల్ల ప్రయోజనాలు ఏమిటి అన్నది వివరణ చెబితే బాగుంటుంది అని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- చెప్పారు కదా, maintenance and other aspects.

SRI PONNALA LAKSHMIAH: Under Dam Safety Act, 2002, different functions are there. ముఖ్యంగా ఈ ప్రాజెక్టుల భద్రత విషయంలో, అప్రమత్తంగా ఉండవలసిన అంశాలను ఈ యాక్ట్‌లో పొందుపరచారు. It covers two points. (1) Classification of Dam (2) Identification of Dams (3) Safety Organizations. This Act covers three aspects and it deals with the Dam Safety Organizations. ఈ ఫంక్షన్స్‌లో - Establishing dam safety organizations, dam safety inspection and evaluation of pre and post-monsoon reports తయారు చేయడానికి ఇందులో పొందుపరచడం అయింది. 1997 లో The Government of India has constituted a national committee. అందులో safety measures, exchange of views and technical remidial measures to safeguard the

dams ఇందులో పొందుపరచబడ్డాయి. Dam safety Organisation ముఖ్యంగా time to time comprehensive evaluation చేయడానికి కూడా ఇందులో పొందుపరచడం జరిగింది. కానీ కనీసం పది సంవత్సరాలకు లోపల comprehensive evoluation reports of the dam safety measures తీసుకోవాలని ఉంది. ఈ యాక్ట్ లోపల రిజర్వాయర్‌లను ఏ పద్ధతిలో నింపగలిగే స్థితిలో ఉండాలి అనేది తరువాత emergency action plans time to time చేయాలని కూడా పొందుపరచడం జరిగింది. అదే విధంగా ఈ రిపోర్టులన్నీ కూడా annual reports, Ministry of Water Resources, Government of India కి చేరవేసే విధంగా ఇందులో పొందుపరచడం జరిగింది. తరువాత మన రాష్ట్రం కొన్ని సవరణలు చేయాలని సూచిస్తే ఆ సవరణలు అవసరం లేదనే మాట కేంద్ర ప్రభుత్వం తెలియ జేసింది. అందుకే ఈ యాక్ట్ ను 27.4.2005 న in toto మనం యాక్సెప్ట్ చేయవలసి వచ్చింది. దీనిలో రెండు కండిషన్స్ ఉన్నాయి. మన రాష్ట్రమే బిల్ తయారు చేయవలసిన అవసరం, పాస్ చేయవలసిన అవసరం ఉంది. లేకపోయినట్లయితే Government of India propose చేసిన యాక్ట్‌ను మనం in toto సపోర్ట్ చేస్తూ రిజల్యూషన్ పాస్ చేయవలసిన అవసరం ఉంది. అందుకే 9.3.2007 న మంత్రి మండలి సమావేశంలో ఈ యాక్ట్ మీద Draft Resolution of the Government of Dam safety Act 2002 ను ఆమోదించడం జరిగింది. అది మీ ముందు ఉంచడం జరిగింది. ఇందులో రాష్ట్రంలో దాదాపు 180 డ్యామ్‌లలో అంటే 16 Major Projects, 80 Medium Projects, 84 Minor Projects మొత్తం 180 ఈ యాక్ట్ క్రిందకు రావడం తరువాత వీటిని time to time ప్రమాదాలు సంభవించకుండా, ప్రమాదాల వల్ల వచ్చే పర్యవసానాలను ముందే దృష్టిలో పెట్టుకుని నీటి నిలువలను, నీటి విడుదలను క్రమబద్ధీకరించే విధంగా, అప్రమత్తంగా ఉండే విధంగా ఆ యాక్ట్‌లో పొందుపరచడం జరిగింది.

ఉ. 1120

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ఈ ప్రభుత్వం జలయజ్ఞం పేరుతో పెద్ద ఎత్తున ప్రాజెక్టులు టేకప్ చేస్తున్నది. డ్యామ్స్, రిజర్వాయర్స్ పెద్ద ఎత్తున నిర్మాణం అవుతున్నాయి. దీనికి సంబంధించి మంత్రిగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని మేము బలపరుస్తున్నాము. కాన్సెప్ట్ మంచిదే. సేఫ్టీకి, నాణ్యతా ప్రమాణాలకు సంబంధించి ఇప్పటికే అక్కడక్కడ కొంత చర్చ జరుగుతూ వుంది. నాణ్యతా లోపాలు వున్నాయనేది తమ దృష్టికి తీసుకువస్తున్నాను. వాటిని అధిగమించడానికి ఈ రిజొల్యూషన్ లోనే ఒక నిపుణుల కమిటీని పర్యవేక్షణ కోసం వేసే అంశాన్ని పొందుపరచి వుంటే బాగుండేదని నేను అభిప్రాయపడుతున్నాను. పర్యవేక్షణ అనేది తప్పకుండా వుండాలి. రిజొల్యూషన్ బాగుంది, నేను ఏకీభవిస్తున్నాను. కేంద్ర చట్టాన్ని బలపరుస్తూ, అవసరం అనుకుంటే మనం కూడా చట్టం చేసుకుంటే తప్పు లేదు. పెద్ద మొత్తంలో చేస్తున్నాము కాబట్టి సేఫ్టీ మెజర్స్ చాలా అవసరం . డ్యామ్స్, రిజర్వాయర్స్ కడుతున్నాము. మేజర్ అండ్ మీడియం యిరిగేషన్‌లో చాలా కన్‌స్ట్రక్షన్స్ జరుగుతున్నాయి. ఊహించనరి రీతిలో మన రాష్ట్రంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు జరుగుతున్నాయి కాబట్టి దీనికి సంబంధించి తప్పకుండా ముందుకు పోవలసిన అవసరం వుంది. ఈ రిజొల్యూషన్‌ను బలపరుస్తూ, సేఫ్టీ మెజర్స్ విషయంలో ప్రభుత్వం ఆలోచిస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ ఎం . ఎ. గఫూర్: అధ్యక్షా, కేంద్రం మనం చేసిన సవరణలను నిరాకరించిన తరువాత యిన్ టోటో యాక్సెప్ట్ చేయవలసి వచ్చింది. మీరు మూవ్ చేసిన రిజొల్యూషన్ స్పిరిట్‌ను మేము బలపరుస్తున్నాము. నా అనుభవంలో, ఈ హౌస్‌లో ఒకసారి చర్చ జరిగింది. శ్రీశైలం డ్యాం ఔట్‌లెట్ ఓపెన్ చేయకపోవడం వల్ల ఒకేసారి వరద నీరు వచ్చి విజయవాడ మునిగిపోయిన పరిస్థితి ఏర్పడింది. ఇదే హౌస్‌లో

ఆ అంశం గురించి చర్చించాము. మా జిల్లాలో గాజుల దిన్నె ప్రాజెక్ట్ వుంది. వరద నీరు వస్తూ వుందని గేట్స్ ఎత్తుతే గేట్స్ లేవలేదు. గేట్స్ లేవని విషయం ముందే కనిపెట్టి వుంటే వరద నీరు మరొక రకంగా మేనేజ్ చేసే వారు. అందువల్ల డ్యామ్స్ సేఫ్టీ అనేది చాలా ముఖ్యాంశం . ఈ రిజొల్యూషన్‌ను బలపరుస్తున్నాను. అంతే కాకుండా సెంట్రల్ వాటర్ కమిషన్‌వారితో డ్యామ్ యింజనీర్స్ సమన్వయం పెంచుకోవాలి. వాటర్ లెవెల్స్‌కు సంబంధించిన సమాచారాన్ని పరస్పరం మార్చుకుంటూ వుంటే సమన్వయం వుంటుంది. ప్రాపర్ మెయిన్‌టెనెన్స్ ఆఫ్ ది డ్యాం కూడా వుండాలి. గేట్స్ పనిచేస్తున్నాయా, లేదా అనే అంశాన్ని వరద వచ్చినప్పుడే కాకుండా , పీరియాడికల్ రెవ్యూ కోసం ఇంజనీర్స్‌తో కూడిన ఒక కమిటీ వుంటే బాగుంటుంది. స్పిరిట్ ఆఫ్ ది రిజొల్యూషన్‌ను మేము బలపరుస్తున్నాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో చాలా పెద్ద ఎత్తున ప్రాజెక్టులను నిర్మాణం చేస్తున్నాము. అధ్యక్షా, అందరికీ తెలుసు, ఈమధ్య పాకిస్థాన్ ఐయస్ఐ ఏజెంట్స్ నాగార్జునసాగర్‌ను టార్గెట్ చేసినట్లుగా సెంట్రల్ యింటెలిజెన్స్ ఏజన్సీ వారు స్టేట్ యింటెలిజెన్స్ ఏజన్సీని హెచ్చరించడం, పోలీసులు రక్షణ కల్పించడం జరుగుతూ వుంది. చాలా ప్రాజెక్టులు వస్తున్నాయి కాబట్టి సెక్యూరిటీ యాంగిల్‌లో వీటన్నింటిని కోఆర్డినేట్ చేయడం కోసం పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో సపరేట్ సెల్ ఏర్పాటుచేస్తే బాగుంటుంది. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పుడు ఎటువంటి ప్రమాదం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం చాలా అవసరం . ఇంతకుముందే చెప్పినట్లుగా నాణ్యతకు సంబంధించి, సిమెంట్ క్వాలిటీ విషయంలో, కలిపే పర్సెంటేజ్ విషయంలో, స్టీల్ విషయంలో ప్రమాణాలను పాటించాలి. డబ్బు కోసం పార్లమెంట్‌పై దాడి చేయడానికి కూడా వెనుకాడని వారున్నారు. ప్రాజెక్టుల నిర్మాణంలో నాణ్యతను పాటించాలి. కాంట్రాక్టర్లకు క్రింది స్థాయిలో ఫీల్డ్ ఇంజనీర్స్ వుంటారు. నిర్మాణ సమయంలో డ్యాం సామర్థ్యం తగ్గకుండా వుండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తున్నాము.

శ్రీ ఇ. రాజేందర్: అధ్యక్షా, ఈ రిజొల్యూషన్‌ను టిఆర్‌యస్ పూర్తిగా బలపరుస్తూ వుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రభుత్వం నీటి అవసరాలను గుర్తించి నీటి పారుదల రంగంలో ఏ రకంగా ఖర్చు చేస్తున్నదనేది చూస్తున్నాము. ఇన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మాణం చేస్తున్న డ్యామ్స్ విషయంలో తప్పకుండా కొన్ని యిబ్బందులు ఏర్పడతాయి. గతంలో చిన్న చిన్న తప్పిదాల వల్ల వందల వేల కోట్ల రూపాయలు నష్టపోయిన విషయం తెలుసు. శ్రీశైలం డ్యాం విద్యుదుత్పత్తి కేంద్రం లోకి నీరు పోయి చాలా యిబ్బందులు ఏర్పడినాయి. సేఫ్టీ మెజర్స్ అనేవి డ్యామ్స్‌కి మాత్రమే పరిమితం కాకుండా మెయిన్ కెనాల్స్ విషయంలో కూడా భద్రత పాటించాలి. నల్గొండ జిల్లాలో లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ రెండుసార్లు తెగిపోయింది. యస్ఆర్‌యస్‌పి కెనాల్ రెండుసార్లు తెగి నష్టపోయినాము. మెయిన్ కెనాల్స్ విషయంలో ఎప్పటికప్పుడు సేఫ్టీ మెజర్స్ ఫాలో అవుతే మంచిది. కిషన్‌రెడ్డి గారు చెప్పినట్లుగా యిన్ని వందల వేల కోట్లు వెచ్చించి కట్టే ప్రాజెక్టుల విషయంలో నాణ్యత ప్రమాణాలను పాటించవలసిన అవసరం వుంది. అందుకని వీటి విషయంలో రాజీపడకుండా తప్పకుండా విజిలెన్స్ కమిటీ ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): అధ్యక్షా, యిరిగేషన్ శాఖ మంత్రిగారు డ్యామ్స్ సేఫ్టీ మీద కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టాన్ని అన్వయించడం కోసం రిజొల్యూషన్‌ను ప్రవేశపెట్టడాన్ని మేము ఆమోదిస్తున్నాము. ఈ సందర్భంగా రెండు, మూడు విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాము. ఉదయం నుండి బాబ్లీకి సంబంధించి మంత్రిగారు స్టేట్‌మెంట్ యిస్తారేమో అని ఆసక్తిగా ఎదురు చూశాము. వారు మాట యిచ్చారు.

మంత్రిగారు సభలోకి రాగానే ప్రభుత్వ కార్యకలాపాలు సభ ముందుకు తెస్తున్నారు. ప్రతిపక్షాల డిమాండ్స్ వెనక్కు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు మంత్రిగారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, సభా సాంప్రదాయాలు, పద్ధతులు, నియమాలు తెలిసినవారు మీరు కాబట్టి, మీరు ఎప్పుడు సమయం యిస్తే అప్పుడు మాట్లాడడానికి నాకు అభ్యంతరం లేదు. ఎడ్జర్న్‌మెంట్ మోషన్ వారు యిచ్చినప్పుడు నా అంతట నేను లేచి ప్రభుత్వం చర్చకు సిద్ధంగా వుందని చెప్పాను. మీరు అనుమతిస్తే చర్చిస్తాను.

శ్రీ పి. కేశవ్: ప్రభుత్వం అన్నిటికీ సిద్ధంగా వున్నాము అన డం నేర్చుకుంది. లాస్ట్ టైమ్ 27 స్టేట్‌మెంట్స్‌కు కమిట్ అయి ఒక స్టేట్‌మెంట్ మటుకే యిచ్చారు. బాబ్లీ విషయంలో స్టేట్‌మెంట్ యిచ్చి చర్చకు వచ్చే విధంగా చూడండి. స్టేట్‌మెంట్ యివ్వవలసిందిగా కోరుతున్నాము. డ్యామ్స్ సేఫ్టీ మెజర్స్ విషయానికి వస్తాను. ప్రధానంగా మనకున్న శ్రీశైలం డ్యామ్, నాగార్జునసాగర్ డ్యామ్, కర్నాటకలో వున్న తుంగభద్ర డ్యామ్ , వీటన్నింటిని మన ప్రత్యేక అవసరాలను దృష్టిలో వుంచుకొని పొందుపర్చవలసిన అవసరం వున్నందున, ఎక్స్‌పర్ట్ కమిటీ వేయవలసిందిగా కోరుతున్నాను. రెండు రాష్ట్రాల మధ్య వున్న డ్యాంల విషయం కూడా పొందుపర్చాలి. వాటికి ఈ చట్టం ఎలా అన్వయిస్తున్నారో చూడాలి. శ్రీరాం సాగర్ కావచ్చు, తుంగభద్ర కావచ్చు. ప్రభుత్వానికి కొన్ని సూచనలు యివ్వవలసి వున్నది. మేము ఈ తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తున్నాము.

శ్రీ పి. శశిధర్ రెడ్డి: స్పీకర్ సర్, రాష్ట్ర యిరిగేషన్ శాఖా మంత్రి ప్రవేశపెట్టినటువంటి రిజొల్యూషన్‌ను మేము పూర్తిగా సపోర్ట్ చేస్తున్నాము. ముఖ్యంగా రాష్ట్రంలో రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రాజెక్టులు కడుతున్నాము. ప్రతి డ్యామ్‌కు సేఫ్టీ చాలా ముఖ్యం కాబట్టి కేంద్రప్రభుత్వం తీసుకువస్తున్న డ్యామ్ సేఫ్టీ యాక్ట్‌ను పూర్తిగా సమర్థిస్తున్నాము. మా మెదక్ జిల్లాలో సింగూరు ప్రాజెక్టు వుంది. దానికి సంబంధించి ఘనాపూర్ ఆనకట్ట వుంది. దానికి సంబంధించి మహబూబ్ నగర్ కెనాల్, ఫతేనగ ర్ కెనాల్స్ వున్నాయి. మీ జిల్లాలో నిజాంసాగర్ ప్రాజెక్టు వుంది. ఇవి పెద్ద ప్రాజెక్టులు కాబట్టి యివన్నీ ఈ పర్‌వ్యూ లోకి వస్తున్నందున పూర్తిగా సమర్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: గౌరవ శాసనసభ్యులు శ్రీరాంసాగర్ మెన్షన్ చేశారు. ఇందులో రెండు యిస్యూలు వున్నాయి. ఒకటి రీసెంట్‌గా డ్యాం సేఫ్టీ కొరకు ఒక సర్కిల్ యిన్‌స్పెక్టర్‌ను యిచ్చారు. ఆయనకే సేఫ్టీ లేదు కాబట్టి చేయలేను అని వెళ్లిపోయారు. you have to examine it.. రెండవది, డ్యాం దగ్గరలో చాలా హ్యాబిటేషన్స్ వున్నాయి కనుక వారిని రిహ్యాబిలిటేట్ చేస్తే మీకు సేఫ్టీ యాస్పెక్ట్ వుంటుంది. people are living too close to the Dam and they have to be shifted.
ఉ.11.30

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చాడా వెంకటరెడ్డి గారు, గఫూర్ గారు, కిషన్‌రెడ్డి గారు, రాజేందర్ గారు , కేశవ్ గారు, శశిధర్ రెడ్డి గారు, వారితోబాటు అధ్యక్షస్థానంలో వున్న మీరు కూడా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ లెజిస్లేషన్‌ను సమర్థిస్తూ కొన్ని సూచనలు చేసినందుకు చాలా సంతోషం . ఈ మూడు సంవత్సరాల కాలంలో జల యజ్ఞంలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలకు గాను కనీసం ఈ ఒక్క అంశానికి అందరి మద్దతు దొరికిందనే సంతోషం వ్యక్తపరుస్తున్నాను. జలయజ్ఞం కార్యక్రమాలను

శాశ్వత ప్రాతిపదిక మీద చేపట్టడం జరిగింది. వీటినన్నింటిని త్వరితగతిన పూర్తి చేయడానికి సూచనలతోబాటు మంచి సలహాలు యిస్తే ఈ ప్రభుత్వం స్వీకరించడానికి సిద్ధంగా వుందని మరొకసారి గుర్తు చేస్తున్నాను. ఎక్స్‌పర్ట్ కమిటీ వుంటే బాగుంటుందనే మాట ప్రస్తావించారు. ముఖ్యంగా డ్యాం సేఫ్టీ మెజర్స్ రాష్ట్రంలో ఏర్పాటు చేయడం అయింది. అంతే కాకుండా డ్యాం సేఫ్టీ విషయంలో స్టేట్ యిన్‌స్పెక్షన్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్స్‌పర్ట్ కమిటీని కూడా రాష్ట్రంలో యిప్పటికే వేయడం జరిగింది. ఈ రకంగా డ్యాం సేఫ్టీ విషయంలో గాని, తీసుకోవలసిన నిర్ణయాల విషయంలో గాని,ఏమాత్రం సందేహాలకు, అనుమానాలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం యిప్పటికే చర్యలు మొదలుపెట్టింది. అదే విధంగా సెక్యూరిటీ యాంగిల్‌లో ప్రత్యేకంగా ఒక సెల్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని చెప్పారు. తప్పకుండా ఈ సూచనను పరిగణనలోనికి తీసుకుంటాము. క్వాలిటీ విషయంలో రాజీపడకుండా ముందుకు వెళ్లాలనే అంశాన్ని ప్రస్తావించారు. థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్‌ను రాష్ట్రంలో మొట్టమొదటిసారి ప్రాజెక్టుల విషయంలో ప్రవేశపెట్టి నాణ్యత విషయంలో రాజీపడకుండా వుండే విధంగా కార్యక్రమాలు చేస్తున్నాము. నాణ్యత విషయంలో ఏదైనా విషయం ప్రభుత్వ దృష్టికి వస్తే తప్పకుండా ప్రభుత్వం అప్పటికప్పుడు స్పందించి తగు రెమెడియల్ మెజర్స్ తీసుకుంటుంది. మరొకసారి గౌరవ శాసనసభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ , మద్దతు యిచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Now, the question is:

"That this House commends the Dam Safety legislation as approved by the Union Ministry of Water Resources (MOWR), which seeks to provide for proper surveillance, inspection, operation and maintenance of all large dams in the country to ensure their safe functioning.

Now, therefore, in pursuance of clause (1) of Article 252 of the Constitution of India, this Assembly hereby resolves that the Dam Safety Legislation providing for the proper surveillance, inspection, operation and maintenance of all large dams in the country to ensure their safe functioning and all matters connected therewith or ancillary and incidental thereto, should be regulated in the State of Andhra Pradesh by Parliament by law."

(PAUSE)

The Motion was adopted and the Resolution was passed.

## 2007-2008 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ )
## వ్యవసాయ పద్దు -పై చర్చ

(కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: లక్ష్మీకాంతారావుగారూ, త్వరగా ముగించండి. మధ్యాహ్నం 12.30 కి మంత్రిగారు స్టేట్‌మెంట్ యివ్వవలసి వున్నది.

కెప్టెన్ వి. లక్ష్మీకాంతారావు: అధ్యక్షా, కనీసం అరగంటయినా సమయం కేటాయించండి. అధ్యక్షా, ఏదయినా కార్యక్రమం తీసుకున్నప్పుడు దాన్ని నిర్వహించడానికి కావలసిన సిబ్బంది చాలా అవసరం . లేకపోతే మనం పెట్టిన డబ్బుకు అనుకున్న ఫలితాలు సాధించడానికి అనుకూలత వుండదు. రాష్ట్రం మొత్తానికి

సంబంధించి పద్దు పెడుతున్నప్పుడు , విస్తరణ అధికారులు తగినంతగా లేనందున రైతాంగం యిబ్బందులు పడుతున్నారు. ఇందువల్ల ప్రభుత్వం నుండి అనుకున్న ఫలితం రైతుకు రాదు . డబ్బు వృధా అవుతుంది. రాష్ట్రంలో ఖాళీగా వున్న మండల వ్యవసాయ అధికారుల పోస్టులను భర్తీ చేయడమైనది అని డిమాండ్ పత్రంలో పేర్కొన్నారు. ఈ పోస్టులు ఎన్ని ఖాళీగా వున్నాయి? ఎన్ని భర్తీ చేశారు? ఆ వివరాలేవీ యివ్వలేదు. భర్తీ చేసిన పోస్టులలో మండల వ్యవసాయ అధికారులను పర్మనెంట్ ప్రాతిపదికపై కాకుండా 9 నెలల కోసం తాత్కాలిక ప్రాతిపదికన నియమించినట్లు తెలుస్తున్నది. ఎగ్రికల్చరల్ బియస్‌సి చదివిన గ్రాడ్యుయేట్స్‌ను క్యాజువల్ లేబర్‌ను నియమించిన పద్ధతిలో నియమించడం అనేది వారిని అవమానించడమే. ఈ పోస్టులను భవిష్యత్తులో రద్దు చేసే ఆలోచన ఏమయినా ఈ ప్రభుత్వానికి వున్నదా? అలాంటి యోచన లేకుంటే పర్మనెంట్‌గా ఈ పోస్టులను ఎందుకు భర్తీ చేయడం లేదో ప్రభుత్వం స్పష్టం చేయాలి. విత్తనాల ఎంపిక దగ్గర నుండి పంటలను అమ్ముకునే దాకా ప్రతి దశలో రైతు దారుణంగా మోసపోతున్నాడు.

రైతులకు అన్ని విషయాలపై అవగాహన కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది. ప్రతి వెయ్యి వ్యవసాయ కుటుంబాలకు ఒక విస్తరణ అధికారిని నియమించాలని జయతీ ఘోష్ కమిటీ సూచించింది. అంటే 10,603 మంది వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించాలి. ప్రస్తుతం 2811 మంది మాత్రమే వున్నారు. కొత్తగా కేవలం 491 ఖాళీలను మాత్రమే భర్తీ చేశారు. జయతీ ఘోష్ కమిటీ సూచనలను అమలుచేశామని ప్రభుత్వం చెప్పడం పచ్చి అబద్ధం . 10,603 మందిని నియమించడం వలన అదనంగా రు. 55 కోట్ల నుండి రు. 60 కోట్ల వరకు టఅవసరం అవుతుంది. అదే విధంగా నాలుగైదు మండలాలకు ఒక అసిస్టెంట్ డైరెక్టర్ పనిచేస్తున్నాడు. ప్రతి మండలానికి ఒక ఎడిని నియమిస్తేనే విస్తరణాధికారులపై సరియైన పర్యవేక్షణ వుంటుంది.

మా జిల్లాలో ఎక్కువలో ఎక్కువ విత్తనాలు పండించడం జరుగుతోంది. ఆ విత్తనాల ఉత్పత్తి మల్టీ నేషనల్ కంపెనీల ద్వారా జరుగుతోంది. ఈ కంపెనీల ద్వారా పండించే విత్తనాలు, ఫౌండేషన్ సీడ్ ఎట్లా యిస్తున్నారు? రైతులకు నష్ట పరిహారం యివ్వడం లేదు. అందుకోసమే ప్రభుత్వం ఆయొక్క మల్టీ నేషనల్ సీడ్స్ కార్పొరేషన్‌కు , రైతులకు మధ్య రావలసిన అవసరం వుంది. దానికి మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ ప్రభుత్వం ద్వారా జరగవలసిన అవసరం వుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. కూరగాయల విత్తనాలు కొనుగోలు చేయుటకు మండల స్థాయిలో ఒక సెంటరు పెట్టవలసిన అవసరం వుంది. ప్రస్తుతం రైతులు బ్యాంకులో డిడి కట్టి జిల్లా కేంద్రం నుండి విత్తనాలు పొందడం ఇబ్బందికరంగా వుంది . అందువల్ల విత్తనాలు సరియైన సమయంలో సబ్సిడీ ద్వారా ప్రతి ఆగ్రో సెంటర్‌లో పంట వేయడానికి ముందే ఈ విత్తనాలను సరియయిన సమయంలో ఆగ్రో సెంటర్స్‌లో వుంచడానికి అనుకూలత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

బిందు సేద్య పరికరాలను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం డబ్బు యిస్తుంది. ఆ పరికరాలు చెడిపోయినప్పుడు వాటిని బాగుచేయడానికి అనుకూలత కలగడం లేదు కాబట్టి కొన్నప్పుడే మెయిన్‌టెనెన్స్ అండర్‌స్టాండింగ్ వుండాలి. వాటిని అమ్మిన వారే కనీసం మూడు సంవత్సరాలయినా మెయిన్‌టెయిన్ చేయడానికి అనుకూలత కల్పిస్తే బాగుంటుంది. ఇది ప్రభుత్వం ద్వారా తీసుకోవలసిన చర్య అని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఈరోజుల్లో రైతులు చాలా మంది విద్యావంతులు వున్నారు. రైతులకు సంబంధించిన పుస్తకాలతో గ్రామాలలో గ్రంథాలయాలు పెట్టడం అవసరమని ప్రతిపాదిస్తున్నాను. కల్తీ రసాయనిక ఎరువులు,

క్రిమిసంహారక మందుల విషయంలో ఒక పరిశోధనాశాల నిర్మించవలసిన అవసరం వుందని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

వ్యవసాయ అధికారులను, విస్తరణ అధికారులను ఖాళీగా వున్న చోట త్వరగా నియామకం చేయాలని తమ ద్వారా తెలియజేస్తున్నాను. వీరివల్ల రైతులకు ప్రభుత్వం ద్వారా ఏమి జరుగుతుందో తెలుస్తుంది.

ఉద్యానవన శాఖ విషయంలో 1904 నుండి ఇప్పటివరకు వారు యిచ్చిన ఫలితాల పుస్తకం చూస్తే , అన్ని లక్ష్యాలు సాధించడం జరిగిందని వ్రాశారు. నేను డిటెయిల్స్‌లోకి పోవడం లేదు. అధ్యక్షా, ఒక విషయం మనవి చేస్తున్నాను. మాకు రెండు, మూడు నియోజకవర్గాలకు కలిపి దాదాపు 988 హెక్టార్లలో సిట్రస్ గార్డెన్ మా దగ్గర వుంటే ఎగ్రికల్చర్ ఆఫీసర్‌కు చెప్పడం జరిగింది.
ఉ.11.40

వాళ్లు 988 హెక్టార్లకు రైతులను ఐడెంటిఫై చేసి, వాళ్లకు కావలసిన సదుపాయాలను కల్పిస్తామని చెప్పేక, వాళ్లు గోతులు తీసుకున్నారు. తీసుకున్నాక 988 హెక్టార్లలో 680 హెక్టార్లకు కుదించడం జరిగింది. 308 హెక్టార్లు తగ్గిపోయి, గోతులు తవ్వుకున్నాక చెట్లు పెట్టుకోడానికి లేకపోతే వారు తప్పకుండా ప్రభుత్వాన్ని తప్పు పట్టే అవకాశం ఉంది. ప్రభుత్వం అంటే నమ్మకం పోయే అవకాశం ఉంది. ఇది ఎవరు ముందు వెడితే వారికి అన్నట్టుంది. ఈ విధంగా వారికి దొరికే అవకాశం లేదని ప్రభుత్వం చెప్పడం జరిగింది. మరి ముందు 988 హెక్టార్సు అని ఏ విధంగా చెప్పడం జరిగింది మా నియోజకవర్గంలో? తర్వాత ఏ విధంగా 680కి తగ్గింది? ఈ విధంగా తగ్గడం వల్ల అక్కడున్న అధికారుల పైన నమ్మకం పోతుంది కాబట్టి, టార్గెట్లు పెట్టుకునేటప్పుడు ఖచ్చితంగా తీసుకోవాలి. తర్వాత ఈ విధంగా తక్కువ చేస్తే ప్రజాప్రతినిధులకు గాని, వ్యవసాయాధికారులకు గాని, వ్యవసాయ విస్తరణాధికారులకు గాని ఇబ్బంది కలిగే అవకాశం ఉంది. నమ్మకం కూడా పోయే అవకాశం ఉంది.

( శ్రీ నాదెండ్ల మనోహర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

పట్టు పరిశ్రమ పరిస్థితి చూస్తే, 1994-95 సంవత్సరంలో మా ఏరియాలో బాగా ఉంది. అప్పుడు ధర కూడా ఎక్కువ ఉంది. కిలో రూ.220 ఉండేది. అది దిగుతూ దిగుతూ వచ్చి రూ.70 నుంచి రూ.120 అవుతూ వుంటే, అక్కడ ఉండే పట్టు పరిశ్రమ క్లోజ్ అయ్యే పరిస్థితికి వచ్చింది. పట్టు పరిశ్రమను మా వద్ద సన్న, చిన్న కారు రైతులు తీసుకున్నారు కాబట్టి, ఇంట్లో ఉండే పిల్లలను కూడా ఈ పరిశ్రమకు వినియోగిస్తున్నారు. ఇప్పుడు ధర లేకపోవడం వల్ల, ఈ మధ్య ప్రభుత్వం నుంచి వచ్చే డబ్బు కూడా సరిగా రాకపోవడం వల్ల సన్న, చిన్న కారు రైతులు ఈ పరిశ్రమ వైపుకు పోవడం లేదు. దీనికి కూడా మద్దతు ధర ప్రకటించి, వాళ్లను ఆదుకోవాలని కోరుతున్నాను. దాదాపు రూ.60 లక్షలతో గుడ్ల ఉత్పత్తి కేంద్రాన్ని పెట్టారు. ఆ కేంద్రం నిరుపయోగంగా ఉంది. దానిని వాడటం లేదు. పాడైపోతోంది. ప్రభుత్వం దీనిని గురించి పరిశీలించవలసిన అవసరం ఉంది. దీనికి తప్పకుండా మద్దతు ధర ఇస్తారా? ఏ విధంగా చేస్తారు? పట్టు పరిశ్రమకు నష్టం కలుగుతోందని మనవి చేస్తున్నాను.

మద్దతు ధర కోసం వస్తే, పసుపుకు మద్దతు ధర ప్రకటిస్తామని, డిమాండ్సులో అడగమని చెప్పారు. ఈ రోజు కూడా మళ్లీ నేను ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఇప్పటి వరకూ పసుపుకు మద్దతు ధర గురించి ప్రభుత్వం మాట్లాడలేదు.

అధ్యక్షా, వ్యవసాయదారులకు వ్యవసాయం ఎంత ముఖ్యమో పశువులు కూడా అంతే ముఖ్యం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడంలో సన్న, చిన్నకారు రైతులకు, వ్యవసాయకూలీలకు ఉపాధి కల్పించడంలో పశు సంవర్ధక శాఖ ప్రముఖ పాత్ర వహిస్తుందని ప్రభుత్వ డిమాండు పత్రంలో పేర్కొనడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. గ్రామీణ జీవితంలో ఈ రంగం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంది. కాని మన ప్రభుత్వాలు మాత్రం ఈ రంగాన్ని మొదటి నుంచీ నిర్లక్ష్యం చేస్తూ వస్తున్నాయి. ఉదాహరణకు ఈ బడ్జెటులో రూ.339 కోట్లు కేటాయించగా, ప్రణాళికా పద్దు కింద రూ.68 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. దీని ప్రకారం 0.20 శాతం మాత్రమే ప్లాను బడ్జెటులో పెడితే, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచే ఈ రంగం పట్ల ప్రభుత్వం ఎంత శ్రద్ధ వహిస్తున్నదో అర్థం అవుతోంది. కాబట్టి బడ్జెటును పెంచి, డాక్టర్లను పెంచవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

రాష్ట్రంలోని పశు సంవర్ధక శాఖ చూస్తే, ఒక విషయం మనవి చేయాలి. ఆంధ్రతో పోలిస్తే, గొర్రెలు, పశువులు, మేకలు తెలంగాణా ప్రాంతంలో ఎక్కువ ఉన్నాయి. గొర్రెలు, మేకలు 50 శాతం ఇక్కడ ఉన్నాయి. వీటికి ఇన్సూరెన్సు అని పెట్టారు. సంతోషం. కాని అది సరిపోయేటంత లేదు. మా గ్రామంలో 4 వేల గొర్రెలు ఉన్నాయి. వాటిలో 2500 గొర్రెలకు తప్పకుండా ఇన్సూరెన్సు అవకాశం ఉంటే, కేవలం వెయ్యి గొర్రెలకు మాత్రమే ఇన్సూరెన్సు ఉంది. వాటిని పూర్తిగా చేయాల్సిన అవసరం ఉందని కోరుతున్నాను.

మీరు మంచి పథకాలు పెట్టడం జరుగుతోంది. ఆ మంచి పథకాలకు కావలసిన ద్రవ్యం ఎంత అవసరమో అనేది కరెక్టుగా ఎస్టిమేటు వేసి, ఫైనాన్షియల్‌గా వచ్చేదే కాదు, మన డిమాండ్సు కూడా ప్రభుత్వం చూసి, పూర్తి స్థాయిలో డబ్బు కేటాయించి, పూర్తి న్యాయం చేయాలని కోరుతున్నాను.

ఛైర్మన్ : కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ వి. లక్ష్మీకాంతరావు : ఉస్మానియా యూనివర్సిటీలో నేను చదువుకునే రోజుల్లో ...

CHAIRMAN: The time allocated to you is over. Please conclude.

శ్రీ వి. లక్ష్మీ కాంతరావు : ఆ కాలేజీలను 3 విధాలుగా చేశారు. అందువల్ల తెలంగాణా విద్యార్థులకు నష్టం జరుగుతోంది. అగ్రికల్చర్ యూనివర్సిటీ పెట్టారు. రెండు క్యాంపస్ కాలేజీలను ఓపెన్ చేశారు. అక్కడ వెటర్నరీ కాలేజీ పెట్టారు. వాటికి స్టేట్‌లెవెల్ అడ్మిషన్సు జరుగుతున్నాయి. ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్న అగ్రికల్చర్ కాలేజీ, వెటర్నరీ కాలేజీలను తీసుకుపోయి వేరే చోట పెట్టడం వల్ల, ఇక్కడ యూనివర్సిటీలో చదివే తెలంగాణా విద్యార్థులకు నష్టం జరుగుతోంది.

పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టంలో ఒక విషయం. మా హుజూరాబాద్ మండలంలో 990 రేషన్ కార్డుల్లో తప్పులున్నాయి. వాటికి తెల్ల కార్డులు కావాలని మా వద్ద ఉన్న ఎమ్మార్వో పరిశీలించి, గవర్నమెంటుకు పంపితే

2 నెలల నుంచి పట్టించుకోవడం లేదు.  990 కార్డులు ఏమయ్యాయి అంటే, గవర్నమెంటుకు పంపించాం అంటున్నారు.  కమిషనరు గారి ఆఫీసులో ఆ 990 కార్డులూ మగ్గుతూ వున్నాయి.  వాటి పరిస్థితి ఏమిటి? గవర్నమెంటు పరిశీలించే పరిస్థితి లేదు.

నేను టూరుకు వెడితే, 2 లీటర్ల కిరోసిన్ ఇస్తున్నారని, కరెంటు లేకుండా పిల్లకాయలకు చదువులు ఎట్లాగని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.  పౌరసరఫరాల మంత్రి గారు కిరోసిన్ ధర పెరిగిందని ఒప్పుకున్నారు.  ఎక్కువ ధరకు కూడా కిరోసిన్ దొరకడం లేదు.  పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం ద్వారా కిరోసిన్‌ను తెల్ల కార్డుల వారికి ఇప్పించమంటే, కెమెరాలు, కంప్యూటర్ వాళ్లు రావడం లేదని అంటున్నారు.  నిజమో అబద్ధమో తెలియదు గానీ, వీరికి ప్రభుత్వం ఇవ్వవలసిన డబ్బు ఇవ్వలేదు కాబట్టి వాళ్లు రావడం లేదని అనుకుంటున్నారు.  వాళ్లు వచ్చే వరకూ కార్డులు ఛేంజ్ చేయడానికి లేదని ప్రజలు చెప్పడం జరిగింది.  దాని మీద శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది.

సహకార శాఖ పెయిడ్ సెక్రటరీలు 30 సంవత్సరాల నుంచి పని చేస్తున్నా వారి పరిస్థితి అతీగతీ తెలియకుండా ఉంది.  నేను ఆర్గనైజేషను పెడితే, మా వద్దకు లేబరు డిపార్టుమెంటు వారో, మరొకరో  వస్తారు. ఇది ఎక్కడికి పోయింది, అదెక్కడికి పోయింది, 90 రోజులు కంటే ఎక్కువ పని చేస్తున్నాడు కాబట్టి, పెరమనెంటు చేయాలి అని అడుగుతారు.  కాని వాళ్లు ఏళ్ల తరబడి పని చేస్తూ వుంటే ఈ పెయిడ్ సెక్రటరీల అతీ గతీ ఏమిటో తెలియకుండా ఉంది.  దాని విషయం తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

ఛైర్మన్ :  ఏదైనా స్పెసిఫిక్‌గా ఉంటే రైటింగ్‌లో మినిస్టరు గారికివ్వండి.

శ్రీ ఎ. లక్ష్మీకాంతరావు :  సహకార శాఖ లోన్ ఇచ్చేటప్పుడు  షేర్ అమౌంట్సులో 10 శాతం రైతుల నుంచి కోసుకుని, బ్యాంకులలో పెట్టుకుంటున్నారు.  తిరిగి ఇచ్చేనాడు మిత్తి ఇవ్వడం లేదు.  10 శాతం రైతుల వద్ద కోసుకుని, షేర్ క్యాపిటల్‌గా అక్కడ పెట్టుకుని దానికి వడ్డీ ఇవ్వడం లేదు.  కనుక దానికి సరైన మిత్తి కట్టి ఇవ్వవలసిందిగా మినిస్టరు గారిని కోరుతున్నాను.

సహకార లోన్సు లాంగ్ టెర్మ్, మీడియం టెర్మ్ లోన్సు విషయంలో ఇంట్రెస్టు తగ్గించి, స్వశక్తి గ్రూపులకు పావలా వడ్డీ చొప్పున ఇస్తున్నట్లు గానే వీరికి కూడా ఇస్తే బాగుంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.  సెంట్రల్ బ్యాంకులో డబ్బులు నాబార్డు నుంచి, డిస్ట్రిక్ట్ బ్యాంక్ నుంచి, సొసైటీల నుంచి వస్తాయి.

ఉ. 11 . 50

ఇందులో ఏదన్నా మనం చేయగలిగితే కొంతవరకు వడ్డీ తగ్గించడానికి అనుకూలంగా ఉంటుందని తమద్వారా తెలియజేస్తున్నాను . రైతులు పూర్తిస్థాయిలో అప్పులు చెల్లించాలంటే కొంత బీమా కూడా అవసరం కాబట్టి సహకార సంఘాల ద్వారా కొంత ఇన్స్యూరెన్స్ పద్ధతులు అమలుచేస్తే బాగుంటుందని మీద్వారా తెలియజేస్తున్నాను . నేను మొన్న పర్యటనకు వెళ్లినపుడు 31 మార్చిలోపల పేమెంట్ చేసినవారికి వడ్డీలో సగం మాఫీచేస్తామని ఏదైతే ఎనౌన్స్ చేశారో , పంటలు 31 మార్చి లోపల రావు కాబట్టి మరొక రెండు నెలలు పొడిగిస్తే, రైతులు ఈ గవర్నమెంట్ ఇచ్చిన

లాభాలను పొందడానికి అనుకూలంగా ఉంటుంది కాబట్టి 31 మార్చిలోపల కాకుండా జూన్ వరకు పొడిగించితే రైతులకు లాభం కలిగే విధంగా ఉంటుందని తెలియజేస్తున్నాను .

మత్స్యశాఖకు సంబంధించినంతవరకు మత్స్యకారులను ఆదుకోవలసిన అవసరం ఉంది . దీనికి సంబంధించి ఇప్పటివరకు ఎక్కడచూచినా, ఏ రేవుకు వెళ్లినా లేక పల్లెటూళ్లకు వెళ్లినా వారు కూలీలుగా మారుతున్నారు . వారికి ఇబ్బందులు చాలా వున్నాయి కాబట్టి వారిని గురించి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది . కావాలంటే దీనిపై ఒక కమిటీ వేయండి . మత్స్యకారులు కూలీలుగా మారకుండా చూడాలంటే రొయ్యలపెంపకం గానీ, వేరే విధంగా గానీ వారు బోట్లకు పెట్టుబడి ఇస్తామని అంటున్నారు, అది సరిపోతుందా లేదా చూడాలి, అదేవిధంగా వారికి వలలు అంటున్నాము . వాటి పరిస్థితి ఏమిటి ? వీరిపై ప్రత్యేకశ్రద్ధ తీసుకుని వారి డెవలప్‌మెంట్ కొరకు ఒక కమిటీవేసి నిర్ధారణ చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ సమయం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ పి . శశిధర్ రెడ్డి ః అధ్యక్షా, మా సహచరుడు, కొవ్వూరు శాసనసభ్యుడు పివి కృష్ణారావుగారు స్పీకరుగారికి రాజీనామా పత్రం ఇచ్చివున్నారని తెలిసింది . సభ జరుగుతున్నపుడు ..........

CHAIRMAN : We will get back to you. Speaker will get back to you. Please sit down.

శ్రీ పి . శశిధర రెడ్డి ః క్లారిఫికేషన్ అడుగుతున్నాను సార్ .

ఛైర్మన్ ః శశిధర్ రెడ్డిగారూ, సిట్‌డౌన్, వెంకట నరసయ్యగారూ మాట్లాడండి .

శ్రీ కె . వెంకట నరసయ్య (మధిర)ః స్పీకర్ సర్, వ్యవసాయానికి అనుబంధంగా వున్న ఈ పద్దులు వ్యవసాయ, కోపరేషన్, పశుపోషణ, పౌర సరఫరాలు, ఈ అనుభంధ పద్దులకు చర్చకు వచ్చిన అన్నింటినీ ఆలోచిస్తే చాలామంది మంత్రులు ఈ సభలో ఉండాల్సిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను . ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు గానీ, విత్త మంత్రిగారు గానీ, రెవిన్యూ, నీటిపారుదల, వ్యవసాయ, లిఫ్ట్ ఇరిగేషన్, పశుపోషణ, కోపరేటివ్, విద్యుత్, పౌరసరఫరాల, చక్కెరశాఖ ఇంతమంది మంత్రులకు సంబంధించిన ఈ అంశాలు చర్చకు వస్తున్నాయి . ప్రధానమైనది వ్యవసాయానికి భూమి, నీరు, విత్తనాలు, రుణాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, మార్కెట్ గిట్టుబాటు ధరలు, ప్రకృతి వైపరీత్యాలు, వరదలు, కరువు, పంటలబీమా, జాతియ బీమాకు సంబంధించిన అనేక అంశాల ఆధారంగా ఈ వ్యవసాయాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉంది . దీనిని దృష్టిలో పెట్టుకుని దేశవ్యాప్తంగా గాని, రాష్ట్రవ్యాప్తంగా గానీ నూటికి 70 మంది ఆధారపడిన వ్యవసాయ అంతర్భాగంగా వున్న రాష్ట్రీయ వ్యవసాయం గానీ టోటల్‌గా సంక్షోభంలో ఈ వ్యవసాయ రంగం ఉందనే విషయం అందరూ, అన్నివైపుల నుండి ప్రకటిస్తున్న పరిస్థితి ఉంది . ఈ రకమైన అభిప్రాయంతో పార్లమెంటులో గాని, శాసనసభలో గానీ శాసనసభ బయట జరిగే చర్చలు గానీ అనేక అంశాల ద్వారా వ్యక్తపరుస్తున్న పరిస్థితులకు కేంద్రప్రభుత్వం స్వామినాధన్ కమీషన్ గానీ, రాష్ట్రప్రభుత్వం జయంతిఘోష్ కమీషన్ గానీ వివిధ కమీషన్ల అభిప్రాయం ద్వారా వ్యవసాయ పరిరక్షణకు చేసే ప్రయత్నం మనం గతంలో అర్థం

చేసుకున్నాము . అందుకనే సంక్షోభంలో వున్న వ్యవసాయ రంగానికి కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు తమవంతు బాధ్యత నిర్వహించాల్సిన అంశాలకు ప్రాధాన్యత ఇస్తేనే ఈ సంక్షోభం నుండి నివారించడానికి అవకాశం ఉంటుందని నేను అభిప్రాయపడుతున్నాను . అందుకనే ఈ వ్యవసాయాన్ని అనేక సంవత్సరాలుగా సంక్షోభం నుండి బయటపడడానికి చేసే ప్రయత్నాలు సాఫల్యం కాలేదనే విషయం అనేకమంది మేధావులు ఈనాడు వ్యక్తపరుస్తున్న పరిస్థితి మనం గమనిస్తే నిన్న కాక మొన్న హైదరాబాదులో రాంగోపాల్ రెడ్డిగారి ఒక స్మారకోపన్యాసం జరిగింది . అందులో స్వామినాథన్‌గారు కేంద్రప్రభుత్వం వేసిన కమిటీ అధ్యకులుగానీ, గవర్నరుగారు గానీ వ్యక్తపరిచిన విషయం చూస్తే వ్యవసాయరంగం తీవ్ర సంక్షోభంలో ఉండడానికి కారణం పాలకవర్గాల నిర్లక్ష్యం అనే విషయాన్ని వ్యక్తపరిచిన విషయం మనం దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉంది . ఇందులో ఎంతో శ్రమించి వ్యవసాయ రంగంపై పెడుతున్న పెట్టుబడులు చాలావరకు వృధా అవుతుందనే విషయంపై వారు ఆందోళన వ్యక్తపరిచారనే విషయం మనం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది . 70 శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగంలో కష్టపడి పండించినా గానీ, దానికి సంబంధించిన నిధులు కేటాయిస్తున్నాగానీ, వీటిని నిరుపయోగకరమైన పరిస్థితులలో ఈనాడు వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందనే విషయం పైన ఏ కమీషన్ అయితే కేంద్రప్రభుత్వం వేసిందో ఈ కమీషన్ యొక్క అధ్యక్షుడు వివరిస్తున్న పరిస్థితి చూస్తే వ్యవసాయ రంగాన్ని పరిరక్షించడానికి కావలసిన చర్యలు సానుకూలంగా లేవనే విషయం మనం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది . దీనికి, వ్యవసాయ రంగానికి పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నామని చెబుతున్నా, ప్రభుత్వసహాయం రైతాంగానికి అందడంలేదనే విషయం మేధావులు చెప్పిన విషయం చూస్తే రైతాంగం పట్ల నిర్లక్ష్యవైఖరి ప్రదర్శించిన బలరాంజాఖర్‌గారు చెప్పిన విషయాన్ని కూడా మనం దృష్టిలో పెట్టుకోవాలి . స్వామినాథన్‌గారు ప్రసంగిస్తూ అమెరికాలో వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారని ఈ రంగానికి సబ్సిడీలు ఇవ్వడంగానీ వ్యవసాయ రంగం నుండి కొంత తొలగింపు తగ్గించే విషయంలో గానీ ప్రత్యేకమైన ప్రాధాన్యత ఇస్తున్నారనే విషయం చెప్పారు . అందుకనే మనం 70 శాతంగా వున్న వ్యవసాయదారులను ఆదుకోడానికి ప్రణాళికలు తయారుచేయాలని ఆయన కేంద్రప్రభుత్వాన్ని కోరారు . రైతుల ఆత్మహత్యలను అధ్యయనం చేస్తే వ్యవసాయ రంగం ఏ దిశగా పయనిస్తుందో అర్థం అవుతుందనీ, ఆ విషయం వారు చెప్పిన సలహాగా మనం గమనించితే, వ్యవసాయ రంగాన్ని పర్యావరణ పరిస్థితులు దెబ్బతీస్తున్నాయనీ, అనావృష్టి పరిస్థితులు, ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్న పరిస్థితి ఉందనీ, విత్తనాల ధరలు ఆందోళనకరంగా వున్నాయనీ, అనేక అంశాలను వారు మన ముందు వ్యకపరిచారనే విషయం గుర్తు పెట్టుకోవాలి .

మ. 12.00

ప్రభుత్వం జలయజ్ఞం ద్వారా చేపట్టి అమలుచేస్తున్న విషయం, మరింత దానిని సాధికారికంగా సాధిస్తేతప్ప రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలను అందించి అధిక ఉత్పత్తి సాధించాలనే విషయం ఆనాడు చేసిన స్మారకోపన్యాసంలోనే ఇటువంటి వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యను ప్రధానంగా తీసుకుని ఉపన్యసించారనే విషయం దృష్టిలో పెట్టుకుంటే, వ్యవసాయ రంగం ఏ విధంగా ఉందో మనకు అర్థమవుతుంది. వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం చేసే విషయంలో స్వామినాథన్ చెప్పిన మరొక విషయం, ప్రత్యేక ఆర్థిక మండలిలో సామాజిక అభివృద్ధి లేదనీ, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త చెప్పిన పరిస్థితిగా ఉంది. ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్ర వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉన్న తీవ్ర పరిణామాలను గమనించి వ్యవసాయ రంగాన్ని పరిరక్షించడానికి మన రాష్ట్ర వ్యవసాయాభివృద్ధిని సాధించడానికి ప్రధానంగా ఆలోచించారు.

అందుకు తగిన ప్రాజెక్టులు కట్టాలని నిర్ణయం తీసుకొన్న మాట వాస్తవం. ఆ విధమైన ప్రాజెక్టుల అవసరం కీలకమయిందని వ్యవసాయ రంగంలో నీరు అవసరమని గుర్తు పెట్టుకుంటే, ఆ నీటి ప్రాధాన్యతా అవసరానికి అనుగుణమైన పరిష్కారం ముఖ్యమంత్రిగారు నిన్న ఒక మీటింగ్‌లో చెప్పిన విషయం ఏమంటే, ఈ ప్రాజెక్టులు కట్టడానికి అనేక అవరోధాలు వస్తున్నాయి. దానికి అనుగుణమైన పరిష్కారాలు, పర్యావరణం అనేక రకాల ధోరణులు ఎదురైనాయనే విషయం చెప్పారు. అం దుకు ముఖ్యమంత్రిగారు ఆశించిన పద్ధతిలో ప్రాజెక్టులో సాగుబాటు కొనసాగించేటటువంటి పరిస్థితికి అననుకూలమైన పరిస్థితిలో ఉన్నప్పుడు ఈనాడు వ్యవసాయ రంగాన్ని, స్వామినాథన్‌గారు చెప్పినట్లు, ముఖ్యమంత్రిగారు ఆనాడు ఆత్మహత్యల మీద తీవ్రంగా స్పందించి మాట్లాడిన వ్యవసాయ రంగ పరిరక్షణకు ప్రాధాన్యతఅనే విషయం గురించి చెప్పారు. అందుకు అనుగుణంగా, ఆత్మహత్యలకు సంబంధించిన ధోరణిని మారల్చే ఆలోచనతో వ్యవసాయం రంగాన్ని అన్ని రూపాలలో అభివృద్ధి చేయడానికి కావలసిన ప్రయత్నాలు చేస్తామని చెప్పే వాగ్దానాలు చేశారు. నీటి సమస్య పరిష్కారానికి వారు ఆశించిన పద్ధతిలో వారు చెప్పిన పద్ధతిలో రెండు, ఐదు సంవత్సరాలలోకానీ, కావలసిన ప్రాజెక్టులు కొంత వెనకబడిన పరిస్థితి కనబడుతూ ఉంటే, ఆత్మహత్యల పరిణామాలు వచ్చిన ధోరణి ఉంది. ఆంధ్ర దేశంలోనే కాదు, భారతదేశంలో ప్రపంచంలో మన రాష్ట్రంలో వచ్చిన ఆత్మహత్యల తీవ్రత ఆందోళనకరమైన పరిస్థితిలో ఈ వ్యవసాయ రంగాన్ని పరిరక్షించడానికి ఆత్మహత్యలను నివారించడానికి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయవలసిన అనుకూలమైన పరిపాలనా విధానాన్ని తీసుకురావలసిన అవసరాలను విషయాలను గురించి చెప్పారు. అందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. మొదటి భాగంగా, ప్రాజెక్ట్‌కి సంబంధించిన అంశాలు తీసుకుని అది కొంత ముందుకు నడుస్తున్న పరిస్థితి వచ్చినా, అవరోధాలతో వెనకబడుతున్న పరిస్థితి ఉంది ఆ తరువాత వచ్చిన దానిలో వ్యవసాయ రంగ అభివృద్ధికి తగిన బడ్జెట్ కేటాయింపుల సమస్య వ్యవసాయ రంగం, మన ముఖ్యమంత్రి అధికారంలో వచ్చిన తరువాత మూడు సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. ప్రస్తుతం చూస్తే, గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పిన విషయాలు, ఆర్థిక మంత్రిగారు చెప్పిన ప్రసంగంలో చెప్పింది, దానికి అనుగుణమైన కేటాయింపులు కొనసాగడం లేదని స్పష్టంగా కనబడుతోంది 2007-08లో ప్రణాళికేతర బడ్జెట్ రు.380 కోట్లు, ప్రణాళికా పరంగా బడ్జెట్ రు.720 కోట్లు మొత్తం రు.1,109 కోట్లు కేటాయించిన విషయాన్ని గమనిస్తే , 2006-07లో వ్యవసాయ ప్రణాళికా బడ్జెట్‌లో 3.01 శాతం కేటాయిస్తే, ఇప్పుడున్న లెక్కల ప్రకారంగా 2007-08లో 2.32 శాతానికి తగ్గిస్తూ కేటాయించారు. ఇందులో వ్యవసాయం దాని అనుబంధ రంగాలు అభివృద్ధి అవుతాయా? ఆలోచించవలసిన అవసరం ఉంది. ప్రస్తుతం నెలకొన్న వ్యవసాయ సంక్షోభం నివారించబడుతుందా? కనీసం ప్రణాళికా బడ్జెట్‌లో 10 శాతమైనా కేటాయింపులు చేసి వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుండి విముక్తి చేయాలి. 2004-05లో వాస్తవ లెక్కల ప్రకారంగా వ్యవసాయం దాని అనుబంధ రంగాలకు రు.1,764.29 కోట్లు (2.54 శాతం) కేటాయిస్తే, 2007-08లో దీనిని 2.64 శాతానికి కేటాయించారు. ఇందులో ప్రణాళిక, ప్రణాళికేతర పద్దులు చేరి ఉన్నాయి. కేటాయింపుల శాతం మాత్రం బడ్జెట్‌లో పెరగడం లేదు. గత మూడు బడ్జెట్‌లు వ్యవసాయ రంగం పెరుగుదలకు అనుకూలంగా క్రమక్రమంగా పెరుగుదల కనబడడం లేదు. గత ప్రభుత్వ విధానాల వల్ల సంక్షోభం పెరిగి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళనలు అప్పుడు జరిపారు. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవసాయానికి నిధులు ఎక్కువగా కేటాయించి, ఈ రంగంలో నెలకొన్న సంక్షోభాన్ని తగ్గించవలసిన అవసరం ఉందని అన్నారు. కానీ ఆ విధమైన పెరుగుదల లేదు. రాష్ట్ర నికర ఆదాయంలో ప్రాథమిక రంగం వాటా తగ్గింది. 2005-06లో రు.51,688 కోట్లు తాత్కాలిక అంచనాకాగా, 2006-07కి అడ్వాన్స్‌గా వేసిన అంచనా ప్రకారం రు.50,915 కోట్లుగా ఉంది. గత సంవత్సరంపై ఈసంవత్సరం స్థిర ధరల ప్రకారం తగ్గినట్లు తెలుస్తున్నది. 2006-07 ఎకనమిక్ సర్వే పేజీ 169 ప్రకారం రాష్ట్రంలో తలసరి ఆదాయం 2005-06లో

7.01 గ్రోత్‌రేట్ కాగా, 2006-07లో 5.85గా ఉంది. రాష్ట్ర ఉత్పత్తి ఆదాయంలో రాష్ట్ర రుణం పెరిగింది. అంటే ఈ సంవత్సరాంతానికి రు.77,952 కోట్లకు పెరిగినట్లు రివైజ్డ్ బడ్జెట్‌లో చూపారు.కానీ రాష్ట్ర రుణం పెరిగినా వ్యవసాయోత్పత్తి మాత్రం పెరగడం లేదు. ఈ రుణం పెరుగుదలతో ఏ రంగాలు అభివృద్ధి చెందాయో ప్రభుత్వం గమనించాలి. రాష్ట్రంలో వ్యవసాయ భూమి అభివృద్ధి చెందిందనే విషయం పరిశీలిస్తే, బీళ్లుగా మారుతున్న సాగు విస్తీర్ణం , 2004-05లో 40.77 ఎకరాలు గత పడావ ఉంటే , ప్రస్తుత పడావ 69.65 ఎకరాలయితే, మొతం పడావ రు.110.42 ఎకరాలు అయితే నికర సాగు విస్తీర్ణం 257.75 ఎకరాలు. ఇందిర ప్రభ పథకం క్రింద రు.500 కోట్లు కేటాయించి, బీడు భూములను సాగులోకి తెస్తామని గత బడ్జెట్‌లో ప్రకటించారు. గుంటూరు జిల్లాలో ముఖ్యమంత్రిగారు శంఖుస్థాపనోత్సవం కూడా చేశారు. అయినా రాష్ట్రంలో బీళ్లుగా మారుతున్న సాగు భూములు పెరుగుతున్నాయి. వాస్తవ సాగు భూమిలో బీళ్లుగా మారుతున్న భూమి 50 శాతానికి చేరింది. రాష్ట్ర ఆదాయంలో వ్యవసాయం నుండి జరుగుతున్న ఉత్పత్తి పెరుగుదల తగ్గుతున్నట్లు రాష్ట్ర ఆర్థిక సర్వేలో స్పష్టం చేయబడింది. అందుకు ఈ రంగాల నుండి వస్తున్న ఆదాయం కోట్లలో చూస్తే, 2004-05లో వ్యవసాయం 30,900, పశుసంవర్ధక శాఖ 15,596, అడవులు 1,657, మత్స్య 6,397 మొత్తం 54,550కాగా, 2006-07లో వ్యవసాయం 34,426, పశుసంవర్ధక శాఖ 18,826, అడవులు 1,889, మత్స్య 7,204 మొత్తం 62,405గా ఉంది. స్థిర ధరల ప్రకారంగా 1999-2000 నాటి ధరలను చూస్తే ఎక్కువగా లేదని అర్థమవుతోంది. గత సంవత్సరంపై వ్యవసాయ రంగం అభివృద్ధి రేటు (-)0.38 అభివృద్ధి రేటుగా, స్థిర ధరలను పరిశీలిస్తే 2005-06లో అభివృద్ధి రేటు 8.72 ఉండగా, 2006-07లో (-)6.56గా నమోదైంది. ఈ విషయాలను గమనించాలని కోరుతున్నాను. ఆహార ధాన్యాల ఉత్పత్తి 2004-05లో రు.133.94 లక్షలుకాగా 2006-07లో 160.27 లక్షలకు చేరుకుంది. ఆహారధాన్యాల ఉత్పత్తి జరిగినట్లు, తగ్గినట్లు ఆర్థిక సర్వే తెలుస్తోంది. దీనినిబట్టి ప్రకృతి అనుకూలించినప్పుడు, అననుకూల వాతావరణ పరిస్థితిలో పంటలు పండడంతప్ప ప్రభుత్వ విధానాల వల్ల పేరిగినట్లుగా సూచనలు లేవు. ఆ రకమైన సూచనలు లేదనే విషయం దృష్టిలో పెట్టుకోవాలి. 2004-05లో 13,600 పొలంబడి కార్యక్రమాలలో 4 లక్షల రైతులను చైతన్యం చేసినట్లు చెప్పారు. వ్యవసాయ శాఖలో ఒక వైపు ఖాళీలు పెడుతూ, మరొకవైపు రైతులకు వ్యవసాయానికి సంబంధించి సలహాలు ఇచ్చే విధంగా విధానాలు కొనసాగుతున్నాయి. ఒకవైపు ప్రభుత్వం పల్లెబాట పడుతుంటే, రైతులు వ్యవసాయం వదిలేసి పట్టణాలబాట పడుతున్నారు.ఈ ప్రభుత్వ హయాంలో 7,500 ఎం.పి.ఓలను తొలగించారు. ప్రొఫెసర్ జయతీ ఘెష్ సూచనలు అమలుచేస్తామని ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలోకి అవి రావడం లేదు. విస్తరణ సేవలు పటిష్టం చేయడానికి కమీషన్ సూచన చేసింది. ప్రతీ 1000 రైతు కుటుంబాలకు ఒక ఏ.ఇ.ఓని, 10,603 మందికి ఒక పోస్ట్ లేక 1000 హెక్టార్లకు ఒక ఏ.ఇ.ఓ.,ని, 10,523 మందికి ఒక ఏ.ఇ.ఓ.పోస్ట్ లేక ప్రతీ మూడు గ్రామాలకు ఒక ఏ.ఇ.ఓ పోస్ట్, ఇలా 8.862 మంది నియమించాలనీ, ప్రస్తుతం 2,811 మంది ఏ.ఇ.ఓలు మాత్రమే ఉన్నారనీ దీనికి రు.53 కోట్ల నుండి రు.63 కోట్లు ఖర్చు అవుతుందని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. వ్యవసాయ అధికారులు లేకుండా ఉంది. ఈ కొరతను తీర్చాలని కోరుతున్నాను. దీనితోబాటు విత్తన రంగానికి సంబంధించిన విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తేదలచాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవసాయ శాఖామంత్రిగారు విత్తనాల విషయంపై ప్రత్యేకమైన చట్టం తీసుకురావడం కోసం చాలా పట్టుదలతో ఉన్నట్లు మాట్లాడారు. వాస్తవంగా వ్యవసాయ విత్తనాల సమస్య కోసం కొన్ని ప్రయత్నాలు చేశారు. బహుళజాతి సంస్థలు ఉన్నాయి. వ్యవసాయ శాఖామాత్యులు సభలో ఉన్నట్లు లేరు. 11 మంది మంత్రుల పేర్లు చెబితే, అందులో ఇద్దరు, ముగ్గురు మాత్రమే ప్రస్తుతం సభలో ఉన్నారు. డబ్బులు ఇచ్చే రోశయ్యగారు ఇక్కడే ఉన్నారు కాబట్టి నేను చెబుతాను. వ్యవసాయ శాఖామాత్యులు విత్తనాల విషయంలో చాలా పట్టుదలగా చట్టం తేవాలనీ, కల్తీ

విత్తనాలను పోగొడదామనీ, ఈ ఆత్మహత్యలలో కల్తీ విత్తనాల సమస్య ఇమిడి ఉన్నదనే విషయం చాలాసార్లు ప్రస్తావించారు. వ్యవసాయ రంగం మీద పెట్టిన శ్రద్ధను తగు ఆశతో చూస్తున్నాము. పరిణామాలు విత్తన రంగంలో వస్తున్నాయి. మనం చట్టం చేసి కేంద్రానికి పంపించాము. కేంద్ర ప్రభుత్వానికి లోబడి దేశంలో విత్తనాలు ఉత్పత్తి చేయడంలో 60 శాతం మన రాష్ట్రంలో ఉత్పత్తి చేసే అవకాశం ఉంటే, మనం చేసే చట్టం కేంద్రం ఆమోదిస్తేతప్ప, లేకుంటే లేదనే పరిస్థితి ఉంది. విత్తన సమస్య పరిష్కరించే విషయంలో నాణ్యమైన విత్తనం అందించే విషయంలో వ్యవసాయ శాఖామంత్రి కొన్ని ప్రయత్నాలు చేశారు. అందుకు వారిని అభినందించవచ్చును. బహుళజాతి సంస్థలు పత్తి విత్తనాలకు సంబంధించిన బి.టి విత్తనాలు దానికి తగిన పద్ధతిలో ముందుకు తీసుకురావడానికి ప్రయత్నం చేశారు. కొంతమేరకు తగ్గించారు. అభినందించవలసిన అవసరం ఉంది. ఆ మేరకు చేసినంతవరకైనాసరే, ఈ విషయంలో మనం స్వతంత్ర్యంగా విత్తనాలు తయారుచేయవలసిన విషయంకానీ, మన రాష్ట్ర విత్తన సంస్థల ద్వారా పరిష్కారం చేసుకోవలసిన అవసరం ఉంది. నాణ్యమైన విత్తనాలు తయారుచేసి ఈసంక్షోభ నివారణలో ఆత్మహత్యలను ఆపాలి. ఈ విషయంలో విత్తనం కూడా కీలకమైన సమస్యగా పరిణమించిందనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. పత్తి, మిర్చి, మొక్కజొన్న, ఇతర రకాలైన కల్తీ విత్తనాలు ఉన్నాయి. ఇతర వాటిలోకూడా కల్తీ విత్తనాలు ఉన్నాయి. ఇతర వాటిలోకూడా కల్తీ ఏర్పడింది. మాఖమ్మం జిల్లాలో మిర్చి విషయంపై ఈసంవత్సరం పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరిగింది. ఒక్కోమొక్క రూపాయి ఖర్చు పెట్టి తెచ్చినా కూడా కల్తీ వచ్చి పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరిగింది. దీనిని ప్రైవేట్ సెక్టార్‌లో ప్రైవేట్ సంస్థలు విత్తనాల పేర్లతో నిర్వహిస్తున్న దోపిడీ ఉందో, దానిని నివారించాలనే అంశాన్ని తగిన ప్రాతిపదికగా మన రాష్ట్ర ప్రభుత్వం తగిన పద్ధతిలో తీసుకోవడం లేదనే విషయం దృష్టిలో పెట్టుకోవాలి. ఈ సమస్య పరిష్కారం కావాలి అంటే, మన విత్తన సంస్థలతో మనమే గ్రామ సీమలలో విత్తనాలు తయారుచేసుకునే ప్రతిపాదనతో పని చేస్తామని చెప్పారు. అటువంటి ప్రయత్నం ఇంతవరకూ కనబడలేదు. పత్తి విత్తనం ఒక్కటే కాదు. వ్యవసాయ శాఖామంత్రిగారు ఇక్కడ లేరుకానీ, ఒక్క ఉదాహరణ చెప్పాలని అనుకుంటున్నాను. '' మాన్‌సెంటో '' కంపెనీ ఈ రోజు చేస్తున్న మోసం గురించి చెప్పాలి. కో-ఆపరేటివ్ మినిస్టర్ కూడా పట్టించుకునేటట్లు కనబడడంలేదు.

మ. 12.10

చైర్మన్ః స్పెసిఫిక్‌గా ఉంటే ఏదైనా వారికి వ్రాసి పంపించండి.

శ్రీ కట్టా వెంకటనర్సయ్య ః విత్తన సంస్థల ద్వారా వ్యవసాయ రంగం నష్టపోతోంది. వారు రాయితీలు ఇచ్చినా కూడా పత్తికి సంబంధించి పంట ప్రకృతికి అనుకూలమైన పరిస్థితి, మార్కెట్, మొదలైనవన్నీ కూడా ఆధారపడి ఉంటాయి. అయినా విత్తనాలు బహుళజాతి సంస్థల నుండి కొంతమేరకు తగ్గించినందుకు వారు చేసిన కృషికి అభినందించవచ్చు, కానీ పత్తికి కాదు. కొత్తగా ఒక విషయం ప్రభుత్వం చెప్పే విషయాలలో ప్రత్యుమ్నాయ పంటలు వేయాలనే విషయంలో ఆలోచన తెస్తున్నారు. ఈ రోజు వరి పండించకుండా, ప్రత్యుమ్నాయ పంటలలో హార్టీ కల్చర్‌లోకానీ, అనేక రకాలైన మందుల కంపెనీల ద్వారా తెచ్చే విషయాల్లో ఇతర పంటలను ప్రోత్సహించే విధానం వస్తే బహుళజాతి సంస్థల దోపిడీ అందులో కొనసాగుతుంది. దీనికిగాను పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతున్న కల్తీ విత్తనం గురించి చెప్పాలంటే, 'మైకో కంపెనీ' వారు ప్రచారంలో చెప్పింది ఏమిటంటే, వ్యవసాయదారుడు ప్రచారం విని ఏది చేయడానికి అనుకూలంగా ఉంటే, అది చేస్తాడు. ఒక్క విత్తనంతో 10 కేజీల గుమ్మడికాయ వస్తుందనే ప్రచారంతో, కల్లూరు మండలంలో, నా స్వంత గ్రామమైన పోచవరంలో ఒక రైతు 10 ఎకరాలలో లక్ష రూపాయలకుపైగా ఖర్చు పెట్టి 10 కేజీలకు ఒకటి వస్తుందనే

ఆశతో మొత్తం గుమ్మడికాయ పంట వేశాడు. సత్తుపల్లి ఎం.ఎల్.ఏ.,గారు కూడా ఉన్నారు. చూడండి ఈ కాయను. ఒక్క కేజీ కూడా లేదు ( ఒక చేతితో మైకో కంపెనీ విత్తనాల ప్యాకెట్‌ను, మరొక చేతితో గుమ్మడికాయను చూపించారు ) వంకరగా ఉంది. వంపు పోయిన గుమ్మడికాయ ఇలా ఉంది. సరిగ్గా లేదు. వారు చేసిన ప్రచారం అలా ఉంది. బహుళ జాతి కంపెనీవారు ఇచ్చిన ప్రచారం. మన దేశంలో వ్యవసాయ రంగంలో మార్పు చేస్తామని చేసే ప్రయత్నానికి ఉదాహరణకి దేవబకిన వెంకటేశ్వర్లు చేసిన 10 ఎకరాల వ్యవసాయం. వారు ఆ రకంగా 10 ఎకరాల్లో లక్ష రూపాయలపైగా పెట్టుబడి పెట్టి నష్టపోయారు. ఆత్మహత్య చేసుకునే దుస్థితి ఉంది. బహుళజాతి విత్తన సంస్థల ద్వారా మన దేశాన్ని, రాష్ట్రాన్ని కాపాడాలని కోరుతున్నాను. ఈ సంవత్సరం మిర్చికి సంబంధించి మా ఖమ్మం జిల్లాలో ఆందోళన చేయడం జరిగింది. మిర్చి విత్తనాల్లో ఆ రకమైన దోపిడీ ఉంది. విత్తన రంగ పరిరక్షణలో బహుళ జాతి సంస్థలు కాదు. స్వతంత్ర్యంగా మనం విత్తనాలను తయారుచేసుకొని అనాదిగా ఉన్న వ్యవసాయ రంగాన్ని కాపాడవలసిన అవసరాన్ని ఆలోచించాలని ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను. ఈవిధంగా రైతుల ఆత్మహత్యలకు తావిచ్చే పరిస్థితులను తీసుకురాకూడదు. రుణ సమస్య కూడా ఒక కారణమే. కో-ఆపరేటివ్ మినిస్టర్ ఉన్నారు. సంఖ్యాపరంగా తగ్గించారు. ఈ రోజు ఇచ్చే రుణాలు సరిపోవు. రుణాలిచ్చే విషయాలను పరిశీలించాలి.
మ.12..20

కో-అపరేటివ్ వ్యవస్థను నిర్వీర్యం చేసే పరిస్థితి ఉంది. వ్యవసాయేతర రుణాలు గతంలో ఇచ్చి, ,నష్టం వస్తుందన్న పేరుతో వాటిని తగ్గించి, రైతులకు కావాల్సిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఇవ్వకుండా, ఋణ సమస్య నిమిత్తం వీరు వేసిన కమీషన్‌లలో, జాతీయంగా కానీ, రాష్ట్రీయంగా కానీ వేసిన క మీషన్‌లలో ఆత్మహత్యలకు కారణమైంది ఋణ సమస్య. రైతులను ఋణ విముక్తులను చేయాలి. ఋణ విముక్తులను చేయడానికిఅనువైన పరిమాణాలు బడ్జెట్‌లో వస్తే తప్ప, ఈ ఋణాల ద్వారా ఈ పంటల ద్వారా, రైతులు ఋణాలు చెల్లించే స్థితికి , ఋణ భారం నుండి బయట పడే పరిస్థితికి అనుకూలమైన మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది. కో-ఆపరేటివ్ సొసైటీలలో సంవత్సరాల తరబడి బాకి ఉన్నటువంటి వారు రూ.1400 కోట్లు ఇచ్చి ఉంటే, వాటిని పట్టించుకోకుండా, ఇంబ్యాలెన్స్‌లో రూ780కోట్లు ఉన్నాయి. ఆ ఇంబ్యాలెన్స్‌ని ప్రభుత్వమే భరించాల్సిన అవసరం ఉంది. వ్యసాయతర ఋణాలు ఇచ్చినా రూ.500 కోట్లు గానీ, వీటిని ప్రభుత్వం పట్టుబట్టి వసూలు చేసిన విషయం కాకుండా, వైద్యనాథన్ కమిటి చేసిన సిఫార్సుల ప్రకారం, డబ్బు కట్టిన వారిని మెంబర్స్‌గా చేర్చుకోవాలి. డబ్బు వేరే తీసుకువచ్చుకోలేని పరిస్థితిలో డబ్బులు ఇచ్చే సంస్థల దగ్గర డబ్బు తెచ్చుకొవాల్సిందే తప్ప కో-ఆపరేటివ్ సొసైటీలు ప్రభుత్వంపై ఆధారపడరాదని చెప్పారు. వైద్యనాథన్ కమిటి సిఫార్సులను ఆచరణలోకి తీసుకువస్తే తీవ్రమైన పరిణామాలు వస్తాయి. ఆ రకమైన పరిస్థితి కాదు. బ్యాంకులు మూత వేసే పరిణామాలను రాకూడదనే నేను చెపుతున్నాను. ఇతర రాష్ట్రాల్లో వ్యవసాయ రంగం కోసం కో-ఆపరేటివ్ సంస్థలను నెలబెట్టే పరిస్థితి అక్కడ ఉంది. మీరు కూడా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ అమలు చేయాలి. కరువు ప్రకటించిన మండలాల్లో సన్న, చిన్న కారు రైతుల ఋణాలును రద్దు చేయాలి. దీర్ఘ కాలిక రుణాలు ఇవ్వాలి. హరిజన, గిరిజనులకు 15శాతం ఋణాలు ఇవ్వాలి. నాలుగు సంవత్సరాలుగా దీర్ఘకాలిక ఋణాలు ఇవ్వకుండా ఆపు చేశారు. రాష్ట్ర బ్యాంకర్లు రైతులకు ఋణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. రైతుల పరిస్థతి దారుణంగా ఉంది. వ్యవసాయ రంగాన్ని రక్షించి, రైతుల ఆత్మహత్యలను నివారించాలి. బడ్జెట్‌ని అభివృద్ధి చేసి దీనిని నిలబెట్టాలి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కేంద్ర ప్రభుత్వం కేటాయింపులు కేటాయిస్తుంది. అవి సరైన సమయంలో ఇవ్వకపోవడం వల్ల ఇబ్బందులకు రైతులు గురౌతున్నారు. ఇచ్చే సొమ్ము కూడా నామ మాత్రంగానే ఉంటోంది. ప్రభుత్వం

వ్యవసాయ రంగాన్ని పరిరక్షించడం కోసం, ఆత్మహత్యల నివారణ కోసం, భూమికి సంబంధించిన అంశాన్ని ఆలోచించి, ఋుణ విముక్తి చేసే విషయం ఆలోచించి ఋుణ విముక్తి చేసి, కొత్తగా ఋుణాలు ఇచ్చి, మార్కెట్ సహాయం కల్పించాలి.

ఛైర్మన్ :- దయచేసి ముగించండి.

శ్రీ కె. వెంకట నర్సయ్య :- ముగిస్తాను. 2007-08వ సంవత్సరానికి ప్రణాళిక, ప్రణాళికేతరంగా కలిపితే మొత్తం రూ.339 కోట్లు అయింది. ప్రస్తుత సంవత్సరంలో రూ.80 కోట్లు పెంచారు. దీనికి కోళ్ల పెంపకంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. బర్డ్ ఫ్లూ వ్యాధి తో కోళ్ల పరిశ్రమ నష్టపోయింది. దీన్ని సమీక్షించాల్సిన పరిస్థితి ఉంది.20 లక్షల కుటుంబాలు దీనిపై ఆధారపడి ఉన్నాయి. బీటి ఆకులు తిని గొర్రెలు, మేకలు మరణించే పరిస్థితి ఉన్నది. పాల ఉత్పత్తిని పెంచాలంటే.....

ఛైర్మన్ :- ముగించండి. అరగంటకు పైగా మాట్లాడారు. You need to conclude now. Please conclude. You have already exhausted ½ hour. Please conclude.

శ్రీ కె. వెంకట నర్సయ్య :-ముగిస్తాను. అధ్యక్షా, పాల ఉత్పత్తిని పెంచాలంటే ప్రభుత్వం తగు సహాయం చేయాలి. బహుళజాతీ సంస్థల ప్రభావం దీనిపై పడుతోంది. దీనికి గాను పశుసంవర్ధక శాఖకు అదనపు నిధులు కేటాయించాలి. వైద్య సౌకర్యాలు మెరుగు పరచాలి. మొబైల్ మెడికల్ వ్యాన్స్ మండలానికి ఒకటి పెట్టాలి. సంకరజాతి పశువుల అభివృద్ధికి తగిన ఏర్పాట్లు ఉండాలి. పాలు, మాసం, గుడ్లు వీటి స్థానిక వినియోగం పెంచాలి. బహుళజాతి సంస్థల ప్రవేశాన్ని నిలుపు చేయాలి. వృత్తిపై ఆధారపడిన వారికి సంక్షేమ చర్యలు చేపట్టాలి. వ్యవసాయ విశ్వ విద్యాలయంలో పరిశోధనలకు నిధులు కేటాయించాలి. పాల సంఘాలు, గొర్రెలు, మేకలను రక్షించాలి. పశు సంరక్షణ నిమిత్తం డాక్టర్లను నియమించాలి. పశు వైద్య శాలలు లేవు. ఆరు వందల మంది డాక్టర్ పోస్టులు, 700ల ప్యారా సిబ్బంది పోస్టులు ఖాళీలు ఉన్నాయి. 2004వ సంవత్సరం నుండి ఖాళీలు ఉన్నాయి. పాల సేకరణ కేంద్రాలను ప్రభుత్వం తీసుకొని నడిపించాలని కోరుతున్నాను. చేపల విషయంలో మంచినీటి చేపల రైతులు సంక్షోభంలో ఉన్నారు. ఎగుమతుల విషయంలో ధనిక దేశాలు మన ఉత్పత్తులను దెబ్బతీస్తున్నాయి. 'అపెడా' సంస్థ నుండి నిధులు కొంతమంది పలుకుబడి కలిగిన వారికే లభ్యమౌతున్నాయి. మత్స్య కారుల సంఘాలకు ఋుణాలు ఇవ్వాలి. వారికి న్యాయ్యమైన పనిముట్లు అందజేయాలి. భీమ పథకాన్ని అమలు చేయాలి. ఈ రంగంలో ఉన్న మధ్య దళారీలను తొలగించాలి. సహకార రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలి. జిల్లా స్థాయిలో సమీక్షా కమిటి ఏర్పాటు చేయాలి. చేప విత్తనానికి సబ్సిడీపై ఇవ్వాలని కోరుతున్నాను. ప్రకృతి వైపరీత్యాల విషయంలో భద్రాచల నియోజకవర్గంలో, గోదావరి వరదల వల్ల రూ. 2 కోట్ల పంట నష్టం వచ్చింది. దీనికి సబంధించిన నష్ట పరిహారం ఇంత వరకు అందలేదు. వ్యవసాయ రంగాన్ని పరిర క్షించే విషయంలో గోదావరి వరదలలో తీవ్రమైన నష్టం గోదావరి పరీవాహక ప్రాంతంలో జరిగిందని చెప్పినా, ఇంతవరకు ఒక్క పైసా ఇవ్వలేదు. వ్యవసాయ రంగాన్ని రక్షించడానికి నిధులు కానీ, ఋుణాలు గానీ, విత్తనాలుగానీ, కావాల్సిన భీమా కానీ ఇవ్వడం లేదు. వీటిని రక్షించాలని, నిధులను పెంచి రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని కాపాడాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, బాబ్లీ ప్రాజెక్టు విషయాన్ని చర్చకు తీసుకోండి. ముఖ్యమైన సమస్య కాబట్టి ఎక్కువ సమయం పడుతుంది.

CHAIRMAN : There is no doubt. Certainly, we will take it up. We will have time.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు(బూర్గంపహాడ్) :-అధ్యక్షా, వ్యవసాయం, సహకారం, పశు సంవర్ధక శాఖ, విషయాలు మాట్లాడేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వ్యవసాయ రంగానికి సంబంధించి 2007-08వ సంవత్సరానికి బడ్జెటులో రూ.1109,40,02,00 లు కేటాయించారు. అందులో ప్రణాళిక పద్దుల్లో రూ.381.87 లక్షలు, ప్రణాళికేతర పద్దు క్రింద రూ.728,02,46000లు కేటాయించారు. ఈ కేటాయింపులు చూస్తే, వ్యవసాయ రంగంలో 2.25శాతం మాత్రమే ఉన్న పరిస్థితులు ఉన్నాయి. నా కంటే ముందు చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. భారతదేశంలో ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే మన రాష్ట్రం వ్యవసాయాధారిత రాష్ట్రంగా ఉంది. రాష్ట్రంలో గోదావరి, కృష్ణ, పెన్న, తుంగభద్ర నదులు వ్యవసాయానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. రాష్ట్రంలో 75 శాతానికి పైగా గ్రామీణ ప్రాంత ప్రజలు, పేద ప్రజలు వ్యవసాయరంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. రాష్ట్రంలో ఈ రంగం చాలా ప్రధానమైనది. నాటి నుండి నేటి వరకు వ్యవసాయరంగాన్ని పాలకులు నిర్లక్ష్యం చేశారు. చిన్న చూపుతో చూస్తున్నారు. ఋణాల విషయంలో వ్యవసాయ రంగంలో ఉన్న లోటుపాట్లను సరిచేయడం లేదన్న విషయం స్పష్టంగా అర్థమౌతోంది. వ్యవసాయానికి సంబంధించి, ప్రధానంగా భూమి, నీరు, సాగునీరు, కరెంటు ఎరువులు, క్రిమిసంహారక మందులు వంటివి వ్యవసాయానికి చాలా అవసరమని తెలియజేస్తున్నాను.
మ. 12.30

ఈ రోజు వ్యవసాయ రంగాన్ని చూసినప్పుడు వ్యవసాయం అనేది ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతంలో, ఇతర ప్రాంతాలలో ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రకంగా పరిస్థితులు ఉన్నాయి. ఈ రోజు వ్యవసాయం మీద ఆధారపడి జీవించే పేద, మధ్య తరగతి రైతులు పంటలు వేయడంలో కూడా విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో, ఖమ్మం జిల్లా భద్రాచలం, బూరుగుపాడు, ఇతర ప్రాంతాలలో చూసినప్పుడు సీజను రైతులూ, మెట్ట ప్రాంత రైతులూ అనేక ఇబ్బందులు పడుతున్నారు. మెట్ట ప్రాంతాలలో వ్యవసాయం చేయడం రైతులకు ఈ రోజు చాలా కష్టంగా ఉంది . ఈ రోజులలో రైతు వ్యవసాయం చేయాలంటే చిన్నచిన్న చెరువుల మీద, వర్షాల మీద, చెక్ డ్యామ్స్ మీద ఆధారపడవలసి వస్తోంది. గట్టిగా ఒక వర్షం పడినట్లైతే పేద రైతులు చెరువులు, కుంటలపై ఆధారపడి వ్యవసాయం చేసుకుని పంటలు పండిస్తున్నారు. అనేక రకాల ఖర్చులు పెట్టి ఎక్కువగా ఖర్చు చేసి చివరి దశలో సాగు నీరు లేక , వర్షాలు లేక చేతికి వచ్చినటువంటి పంట కూడా ఎండిపోయే పరిస్థితులలో రైతులు బాగా నష్టపోతున్నారు. దివాలా తీస్తున్నారు. వారి కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిని ఈ రోజు మనం చూస్తున్నాము.

వ్యవసాయ రంగంలో పెరిగిన ధరలకు అనుగుణంగా రైతులకు ఎరువులు కొనడానికి ధనం లేక ఇతరుల వద్ద అప్పులు చేస్తున్నారు. మద్దతు ధర లేక, గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి నేడు ఉంది. ఈ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర, మద్దతు ధర కల్పించకుండా, ఎన్ని పథకాలు పెట్టినా నిరుపయోగమేనని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

రైతులకు ఇచ్చిన రుణాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో ఇవ్వడం లేదు . బ్యాంకుల నుండి రుణాలు పొందేందుకు రైతులు దాని చుట్టూ తిరుగుతున్నారు తప్ప, వారికి రుణాలు అదనులో అందక పోవడం మూలంగా రైతు పంటలు వేసుకునేందుకు ప్రైవేటు వారి నుండి అప్పు తీసుకోవలసి వస్తున్నది. ప్రైవేటు వారు రైతులకు అప్పులు ఇస్తూ ధాన్యానికి ముందు మద్దతు ధర ప్రకటిస్తున్నారు. ఒక పంట పండించిన తర్వాత, బస్తా రూ. 400 – 500 ఉంటే రైతు అవసరానికి ఇతరుల నుండి అప్పు తీసుకున్నాడు గనుక , అప్పు ఇచ్చిన వ్యాపారి రైతు నుండి పంట పండించిన తర్వాత రూ. 200 లేక 250 లకు బస్తా ధాన్యం ఇవ్వాల్సిందిగా ముందే మద్దతు ధర ప్రకటించుకుని, ఆ విధంగా కాగితాల మీద రైతులచే రాయించుకుంటున్నారు. ఆ విధంగా రైతులు గిట్టుబాటు ధర, మద్దతు ధర లేక చాలా నష్టపోతున్నారు. రైతు కష్టపడి పండించిన పంట ప్రైవేటు వారి నుండి అప్పులు తీసుకోవడాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని, రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

ప్రైవేటు వారి నుండి అప్పు తీసుకున్న రైతు పంట నూర్చిన తర్వాత ధాన్యం వ్యాపారులు వచ్చి, వారి నుండి ధాన్యాన్ని ఊడ్చుకుపోతున్నారు. ఆరుగాలం పంటలు పండించిన రైతులకు తినడానికి తిండి లేక, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వారి కుటుంబాలు బజారున పడుతున్నాయి. రైతులు రైతు కూలీలుగా మారుతున్నారు. కాబట్టి, వీరి కోసం ప్రభుత్వం ఆలోచన చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా రైతుల సంక్షేమం చూస్తామని, రైతులకు మేలు చేస్తామని, అందుకే పని చేస్తూ ముందుకు పోతున్నామని చెబుతున్నది. జల యజ్ఞం పేరుతో ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పెండింగు ప్రాజెక్టులను కొత్త ప్రాజెక్టులను చేయాలన్న మంచి ఉద్దేశ్యంతో, మంచి ఆలోచనతో ప్రభుత్వం ఉంది. వ్యవసాయ ప్రధానమైనది సాగు నీరు. దీని కోసం జల యజ్ఞం పేరు పెట్టి ముఖ్యమంత్రి గారు కార్యక్రమాన్నీ తీసుకున్నారు. అయినప్పటికీ ఈ ప్రాజెక్టులు కూడా పూర్తి స్థాయిలో, పూర్తి వ్యవసాయానికి ఉపయోగ పడినప్పుడే దానికి సార్థకత, లక్ష్యం నెరవేరుతుందని తెలియజేస్తున్నాను.

నకిలీ విత్తనాలను నిరోధించడానికి రాష్ట్ర ప్రభుత్వం గతంలో కేంద్ర ప్రభుత్వానికి ఒక బిల్లు పంపించడం జరిగింది. అదే విధంగా విత్తనాల ధరలను అదుపు చేయడానికి, ఆ విధంగా గతంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి బిల్లు పంపించడం జరిగింది. అయినప్పటికీ అది ఏమయిందో తెలియలేదు. ఏ దశలో ఉందో తెలియదు. కాబట్టి, దీనికి సంబంధించి కూడా గౌరవ మంత్రి గారు సమాధానం చెప్పాలి. అదే విధంగా ఈవేళ రైతులకు సంబంధించి, ధాన్యం కొనుగోలు చేసే వ్యాపారులు ముందుగానే మద్ధతు ధరను ప్రకటించుకుంటున్నారు. రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఈ ప్రభుత్వం రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేస్తు న్నప్పటికీ అవి ఆచరణలోకి రావడం లేదు. రైతులకు అన్యాయం జరుగుతున్నది. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు రైతులకు చేరడం లేదు. కష్టపడి పంట పండించిన రైతుకు మద్దతు ధర, గిట్టుబాటు ధర రావాలంటే ప్రభుత్వం కూడా ప్రైవేటు వ్యాపారుల లాగా ముందుగా మద్ధతు ధరను ప్రకటించాలని, ఆ విధంగా ఇవ్వకపోవడం వల్ల రైతు పండించిన పంటకు సరైన ధర రావడం లేదని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం ముందుగా మద్దతు ధరను ప్రకటించడం మూలంగా రైతును ఆదుకోవడం, రైతు సంక్షేమం, రైతుకు మేలు జరుగుతుందని , ఆ విధంగా ప్రభుత్వం ముందుకు పోవాలని , అప్పుడే రైతుకు మనోధైర్యం కలుగుతుందని తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలో ఉత్పత్తి ఖర్చులపై కమీషన్లు వేశారని ఇంతకు ముందు సభ్యులు చెప్పారు. వ్యవసాయ రంగంలో ఉత్పత్తి ఖర్చులపై 50 శాతం అదనంగా ఇవ్వాలి. రైతుల ఆదాయం చూస్తే ఉద్యోగుల జీతాలతో పోలి ఉండాలని అందుకు ఈఅధిక నిధులు కేటాయించాలని డా. ఎమ్.ఎస్. స్వామినాథన్ కమీషన్, ప్రొఫెసర్ జెయితీ బోసు చేసిన సిఫారసులను ఏమి చేశారు? ఎందుకు అవి ఇంప్లిమెంటు చేయలేదని నేను అడుగుతున్నాను. వాటికి సంబంధిపంచి ఈ బడ్జెటులో రాష్ట్ర ప్రభుత్వం గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ నిధులు కేటాయించకపోవడం చాలా అన్యాయం .

అదే విధంగా ఈ రోజు ప్రకృతి వైపరీత్యాలు వస్తున్నాయి. ఒక ప్రక్క ఈతి బాధలతో సతమతమవుతూ వుంటే, ప్రకృతి వైపరీత్యాలు రైతును సతమతం చేస్తూ, వారు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి వస్తున్నారు. రైతుకు సంబంధించి ప్రకృతి వైపరీత్యాల వల్ల పెట్టుబడులు, అప్పులు, ఋణాలు ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్ల వాటిని తీర్చలేని పరిస్థితులలో రైతు చితికిపోతున్నాడు. రైతు జీవితం ఎదుగూబొదుగూ లేని పరిస్థితిలో ఉంది. వారు పేద స్థాయిలో నిస్సహాయ స్థితిలో ఉంటున్నారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినపుడు రైతాంగాన్ని రక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధి వారికి ఇవ్వాలని, ఎవరైతే అత్మహత్యలు చేసుకుంటున్నారో వారికి కూడా ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. డా. ఎం.ఎస్. స్వామినాధన్ కమిషన్ సిఫార్సుల నుంచి రాష్ట్రానికి సంబంధించి, కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం బడ్జెటులో నిధులు కేటాయించలేదు. ఇది చాలా అన్యాయం. అదే విధంగా, పంటల బీమా పరిస్థితి ఉన్నటువంటి పంటలు బీమా పథకం ద్వారా రైతులకు కొన్ని పంటలలో కొంత మేలు జరుగుతోంది. కొన్నిటికి జరగడం లేదు. ప్రత్తి పంటలో ఎక్కువ నష్టం జరుగుతున్నది. ఈ పథకం ఏ మాత్రం పూర్తి స్థాయిలో ఉపయోగపడటం లేదు. దీనిని గురించి ప్రభుత్వం, మంత్రి గారు ఆలోచన చేయాలని, దానిని సవరించడం ద్వారా రైతులకు ఏ విధమైన నష్టాలూ కలుగకుండా మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. బీమా పథకాన్ని సవరించాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

రైతాంగం ఆత్మహత్యలు గత ప్రభుత్వంతో పోలిస్తే ఈ రైతులను పట్టించుకోకపోవడం వల్ల ఇంకా ఆత్మహత్యలు పెరిగాయి. ఇప్పుడు పట్టించుకున్నప్పటికీ ఇప్పుడు కూడా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ ప్రభుత్వం వచ్చేక కొద్దోగొప్పో నిలకడగా అయినా ఇంకా ఆత్మహత్యలు ఆగడం లేదు. దీనికి శాశ్వత పరిష్కారం కావాలి. శాశ్వత పరిష్కారం చేయాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని తెలియజేస్తున్నాను. రైతుల ఆత్మహత్యలకు సంబంధించి, కేంద్ర ప్రభుత్వం ప్యాకేజి ప్రకటించినప్పటికీ కూడా దీని వల్ల మన రాష్ట్రంలో రైతుకు అన్యాయమే జరిగింది. ఏప్రిల్ 1 నుంచి 2006 జూన్ వరకూ తీసుకున్న రుణాలపై వడ్డీ మాఫీ చేశారు తప్ప అంతకు ముందు ఉన్న 2004 మార్చిలో తీసుకున్న రుణాల వడ్డీ రీషెడ్యూలు చేయడం వల్ల రైతులకు ఈ ప్యాకేజి వర్తింపు లేకుండా పోయింది. దీనికి సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా పేద రైతులకు అన్యాయం జరిగింది. మిగతా రైతులకు ఈ విషయంలో న్యాయం చేయాలని, గౌరవ ముఖ్యమంత్రి గారు, ప్రధాన ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు, సిపిఐ జాతీయ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర రెడ్డి గారు ప్రధాన మంత్రికి, ఆర్థిక మంత్రికి లేఖలు రాయడం జరిగింది. ఈ క్రమంలో రాష్ట్రంలో ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ రైతాంగం అంతటికీ రాజకీయ పార్టీలను రైతు సంఘాల ప్రతినిధులను సమావేశ పరచి, ముఖ్యమంత్రి గారిని కోరిన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం, ఈ ముఖ్యమంత్రి గారు స్పందించి కేంద్ర ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తి చేశారు.

మ.12.40

కాని ఆచరణలో ప్రభుత్వం స్పందించటంలేదు, ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఏ ఆత్మహత్యలనైతే నివారించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందో, ఏ ఆత్యహత్యల నివారణకు ప్రభుత్వం ప్యాకేజ్ పెట్టిందో ఆ ఆత్మహత్యలు ఇంకా ఎక్కువ అయ్యే అవకాశం ఉంది. ఈమధ్య కాలంలో మన రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రిగారు రఘువీరారెడ్డిగారు మరియు పి. లక్ష్మయ్యగారు ఢిల్లీవెళ్లి కేంద్ర వ్యవసాయశాఖామంత్రి శరద్‌పవార్‌ను, ఆర్థికశాఖామంత్రి చిదంబరంగారిని కలవటం జరిగింది. 2004 మార్చ్ లోపల ఏవైతే ఋణాలు తీసుకున్నారో వాటిని రీషెడ్యూల్ చేయటానికి కూడా ఈ ప్యాకేజ్ వర్తింపచేయాలని వారు కోరారు. నాకు ఆనందంగా ఉంది. మంత్రులు కోరారు, సంతోషమే. వారు హామీ ఇచ్చారని పేపర్లో వచ్చింది. ఆ ప్రకటనను చూశాను. రఘువీరారెడ్డిగారు, పి. లక్ష్మయ్యగారు కూడా పేపర్ ప్రకటన ఇచ్చారు, హామీ ఇచ్చారని చెప్పారు. గౌరవ మంత్రివర్యులు ఈ విషయాన్ని ఇంతటితో మరచిపోకుండా, దీనిని ఇంతటితో వదిలివేయకుండా ఇప్పటినుండే కేంద్రప్రభుత్వంపై గట్టిగా ఒత్తిడి తీసువచ్చి సాధ్యమైనంత తొందరగా ఈ ప్యాకేజ్‌ను వర్తింపచేసి 2004 మార్చ్ లోపల తీసుకున్న ఋణాలను రీషెడ్యూల్ చేయటంవలన ఎవరికైతే వడ్డీ మాఫీ కాలేదో వారి వడ్డీ కూడా మాఫీ చేసేవిధంగా వెంటనే చర్యలు తీసుకోవలసినదిగా తమరిద్వారా మంత్రుగారిని కోరుతున్నాను.

ప్రత్తి రైతుల ఆత్మహత్యలకు ప్రధాన కారణం ప్రైవేటు వ్యక్తులనుండి తీసుకునే అప్పులు, భరించలేని ఋణాలు. దీనికి సంబంధించి కూడా ఈరోజు ఈ పేద రైతుల ఋణాలను రద్దుచేయకుండా, వీరికి ఉన్న ఇబ్బందులను తొలగించకుండా వీరి ఆత్మహత్యలను నివారించటం సాధ్యం కాదు, అసాధ్యం. దీనిపైన కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఈ ప్రభుత్వం రైతు సంక్షేమం ప్రభుత్వమని, రైతు మేలుకోరే ప్రభుత్వమని చెప్పుకుంటోంది. ప్రక్కన ఉన్న తమిళనాడు రాష్ట్రంలో క్రొత్త పార్టీ అధికారంలోకి వచ్చింది. వారు అధికారంలోకి రాగానే రూ.6,500 కోట్ల సహకార ఋణాలను రద్దుచేశారు. వడ్డీలను మాఫీ చేయటం కాదు, తీసుకున్న సహకార ఋణాలనే రద్దుచేశారు. రైతు ప్రభుత్వం కాబట్టి, రైతు సంక్షేమంకోసం ముందుకుపోతున్న ప్రభుత్వం కాబట్టి ఈ ప్రభుత్వం కూడా ఆ దిశలో ఆలోచన చేయాలి. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి రైతులు ఎవరైతే ఒక లక్షల రూపాయలు ఋణంగా తీసుకున్నారో ఆ ఋణాన్ని పూర్తిగా రద్దుచేయటంద్వారా రైతుల ఆత్మహత్యల నివారణకు ఈ ప్రభుత్వం కృషిచేయాలని కోరుతున్నాను.

పంటలు పండాలంటే ఏ నేల భూమి ఏరకంగా ఉందో దాని ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవాలి. ప్రభుత్వం భూసార పరీక్షలకు సంబంధించి పథకాలు ప్రతి సంవత్సరం పెడుతోంది. అవన్నీ నామమాత్రంగానే ఉన్నాయి. గతంలో సేకరించిన మట్టి నమూనాలు ల్యాబ్‌లకే పరిమితమయ్యాయి తప్పితే అవి రైతులకు ఉపయోగపడలేదు. ప్రస్తుత ప్రభుత్వం ఒక్కొక్క మండలానికి భూసార పరీక్షలకు సంబంధించిన 8 నుండి 10 కిట్‌లను సరఫరాచేసింది. అవి పనిచేస్తున్నాయా, లేదా, వాటిద్వారా ఎంతవరకు మేలు జరుగుతోంది, ఎంతవరకు న్యాయం జరుగుతోందనేది ఆలోచన చేయాలి. అన్ని ప్రాంతాలకు కిట్స్ సరఫరాచేయలేదు. మా ప్రాంతంలో కూడా అన్ని ప్రాంతాలకు ఈ కిట్స్ సరఫరాచేయని పరిస్థితి ఉన్నది కాబట్టి అన్ని ప్రాంతాలకు ఈ కి ట్స్ సరఫరాచేయటానికి ప్రయత్నించాలి. భూసార పరీక్షలు చాలా అవసరం. భూమి ఆరోగ్యంగా ఉందో, లేదో తెలుసుకోవాలి. భూమి అనారోగ్యంగా ఉన్నప్పుడు పంటలు వేస్తే రైతుకు నష్టం జరుగుతుంది. ఈ భూసార పరీక్షలు అత్యంత ప్రధానమైనవి. మనిషి ఏ జబ్బులేనప్పుడే ఆరోగ్యంగా ఉంటాడు. ఆదేవిధంగా భూమి ఆరోగ్యంగాలేకపోతే వేసిన పంటలు ఎండిపోయి, దిగుబడిరాక పూర్తిగా నష్టపోయే అవకాశం ఉన్నది కాబట్టి ఈ భూసార పరీక్షలను విస్తరించాలి.

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవసాయరంగంలో అనేక కార్యక్రమాలు తీసుకువచ్చారు. రైతు చైతన్య యాత్రలు, రైతు సదస్సులు పెడుతున్నారు. ఇవి మంచి కార్యక్రమాలే. ఇవి ఇంకా విస్తృతం చేయాలి. ఇవి ఇంప్లిమెంట్ కావాలంటే, ఈ ప్రభుత్వం ఉద్దేశ్యం, లక్ష్యం నెరవేరాలంటే మండలానికి ఒక్క అధికారితో సాధ్యపడదు.

CHAIRMAN: Please conclude.

శ్రీ పి. వెంకటేశ్వర్లు: రెండు, మూడు నిమిషాల్లో అయిపోతుంది సర్. మంచి ఉద్దేశ్యాలతో పెడుతున్న పథకాలు ఆచరణలో అమలుజరగటానికి వాటిని ఇంప్లిమెంట్‌చేసే అధికారులు, సిబ్బంది లేకుండా ఎట్లా సాధ్యం అవుతుంది? ఇంప్లిమెంట్ చేసే అధికారులను మీరు నియమించకుండా, సిబ్బందిని పెట్టకుండా వ్యవసాయరంగంలో ప్రవేశపెడుతున్న ఈ సంక్షేమ పథకాలన్నీ అమలుకావాలంటే ఎట్లా సాధ్యమౌతుంది? ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం ఆలోచనచేయాలి. ఇందిరాక్రాంతి పథకం, ఉపాధి హామీ పథకాలకు ప్రత్యేకంగా అధికారులను నియమించారు. ఈ వ్యవసాయరంగంలో చేపడుతున్న కార్యక్రమాలకు కూడా ప్రత్యేకంగా అధికారులను పెట్టండి, ఇప్లిమెంట్ చేయండి. అవి సక్రమంగా అమలైతే రాష్ట్రప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. రైతాంగం ఆత్మహత్యలను కూడా నివారించవచ్చు. ఈ దిశలో ఆలోచన చేయాలి. అదేవిధంగా ఈరోజు గ్రామాల్లో ప్రతి రైతు పొలం తప్పనిసరిగా పర్యవేక్షించటానికి ఆదర్శ రైతులనే పథకం తీసుకువచ్చారు. ఈ పథకం ఇప్పటికే విమర్శలకు గురవుతోంది. ఎంతవరకు దీనిని ఇంప్లిమెంట్ చేస్తారో ఆచరణలో చూడాలి. ఏదిఏమైనప్పటికీ పంచాయితీకి ఒక అధికారి, పెద్ద పంచాయితీకి ఇద్దరు అధికారులను పెట్టడంద్వారా ప్రతి రైతు పొలం చూసేవిధంగా, పర్యవేక్షించేవిధంగా చర్యలు తీసుకోవాలి. వ్యవసాయరంగంలో పూర్తిస్థాయిలో టెక్నికల్ అధికారులను పెట్టాలి. వ్యవసాయ అధికారులను పెడుతున్నారు. వారిని ఇతర పథకాలవైపు మళ్లిస్తున్నారు. వారికి ఈ వ్యవసాయంగురించి చూసే టైమ్ లేకుండా పోతోంది. వారికి పనిభారం పెరిగిపోతోంది. టెక్నికల్ అధికారులు, ఇంజనీర్లు, సిబ్బంది వీరిని వ్యవసాయంపైనేపెట్టి ఇతర పథకాలకు, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు వీరిని మళ్లించకుండా వ్యవసాయరంగానికే పరిమితం చేయాలని కోరుతున్నాను. మా నియోజకవర్గంలోని పెనబాక మండలంలో వ్యవసాయరంగంలో ఒకే ఒక్క అధికారే ఉన్నాడు. అగ్రికల్చర్ ఆఫీసర్ ఒకరే ఉన్నారు, సిబ్బంది లేరు. ఒక్కరే మండలం మొత్తం తిరగాలంటే ఎట్లా సాధ్యమౌతుంది? ఈ కార్యక్రమాలు ఎట్లా ఇంప్లిమెంట్ అవుతాయో ప్రభుత్వం ఆలోచించాలి. మా నియోజకవర్గంలోని కుప్పునూరు మండలంలో చూస్తే అక్కడ అగ్రికల్చర్ ఆఫీసరే లేడు. జిల్లావ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా పోస్ట్లు ఖాళీగా ఉన్నాయి కాబట్టి వ్యవసాయరంగంలో ఉన్నటువంటి ప్రతి పోస్ట్ భర్తీచేయటం ద్వారా ఈ కార్యక్రమాలను ఇంప్లిమెంట్‌చేయటానికై చర్యలు తీసుకోవాలి. పూర్తిస్థాయిలో అధికారులు లేనందువలన రైతులకు అన్యాయం జరుగుతోంది. వ్యవసాయరంగ అభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రవేశపెడుతున్నాము. అవి ఆచరణలో ముందుకుపోవాలంటే, ఇంప్లిమెంట్ కావాలంటే తప్పనిసరిగా అధికారులను, సిబ్బందిని నియమించుకోవాలి. వారిని నియమించుకోకుండా పథకాల సక్రమ ఆచరణ సాధ్యం కాదు కాబట్టి తప్పనిసరిగా ప్రభుత్వం ఆలోచనచేసి ఖాళీగా ఉన్నటువంటి పోస్ట్లు భర్తీ చేయటంద్వారా వ్యవసాయరంగంలో ప్రవేశపెడుతున్న పథకాలను ముందుకుతీసుకెళ్లాలని కోరుతున్నాను.

ఈ రాష్ట్రంలో సహకార రంగానికి మంచి పేరు ఉంది. భారతదేశంలో దాదాపు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన సహకార రంగాన్ని గత ప్రభుత్వం ఏమి చేసిందో మనకు తెలుసు. గత ప్రభుత్వం ప్రపంచబ్యాంకు విధానాలను ఆచరిస్తూ ప్రైవేటైజేషన్‌లో భాగంగా వాటిని నష్టాల్లో చూపించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నష్టాల్లో చూపించిన సహకారరంగాన్ని ఈ ప్రభుత్వం ముందుకుతీసుకెళ్లిందనటంలో ఏమాత్రం అనుమానం లేదు. నష్టాలు ఎందుకు వచ్చాయి, మిగిలినవి లాభాల్లో ఎందుకు నడుస్తున్నాయి అనేది ఆలోచించి నష్టాల్లో నడుస్తున్న సహకార రంగాన్ని గట్టెక్కించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది.

CHAIRMAN: Please conclude.

శ్రీ పి. వెంకటేశ్వర్లు: అయిపోయింది అధ్యక్షా. ఇప్పటికైనా ఈ సహకార రంగాన్నిగురించి ప్రభుత్వం ఆలోచనచేయాలి. మండలానికి ఒకటి చేశారు. రైతులకు ఋణాలు ఇవ్వాలన్నా, పేదప్రజలకు ఋణాలు ఇవ్వాలన్నా చాలా ఇబ్బంది అవుతుంది. ఇప్పుడు వర్క్‌లోడ్ పెరిగిపోయింది. సిబ్బంది లేరు, అధికారులు లేరు.

ఛైర్మన్: మీ పాయింట్ ఏమిటో మెన్షన్ చేసి కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ పి. వెంకటేశ్వర్లు: ఉపయోగం జరగటంలేదని తెలియచేస్తున్నాను అధ్యక్షా. ఈ విషయాల్లో ప్రభుత్వం ఆలోచన చేయాలి. పౌరసరఫరాల శాఖ విషయానికి వస్తే ఈ సంవత్సరం బడ్జెట్‌లో దాదాపు రూ.720 కోట్లు కేటాయించారు. గత బడ్జెలో కూడా ఇంతే మొత్తం కేటాయించారు. గతంలో చూస్తే 1.24 కోట్ల రేషన్ కార్డ్స్ ఉండేవి. ఇప్పుడు అవి దాదాపు 1.57 కోట్లకు పెరిగాయి.
మ.1**2.50**

అంటే అదనంగా 33 లక్షల కార్డులు పెరిగాయి. పెరిగిన ఈ కార్డులకు కూడా మీరు సబ్సిడీ బియ్యం ఇస్తారా లేక కార్డుల సంఖ్యను తగ్గిస్తారా అన్నది మీరు ఆలోచన చేయాల్సిన అవసరముంది. సబ్సిడీ బియ్యం పథకాన్ని కొనసాగించాలని కోరుతున్నాను. ఇవ్వాళ రాష్ట్రంలోని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకులైన బియ్యం, చక్కెర, కిరోసిన్ మొదలైనవి బ్లాక్ మార్కెట్‌లోకి తరలిపోతే దాని మీద ప్రభుత్వం స్పందించకపోతే మా సిపిఐ పార్టీ తరపున నారాయణ గారి ఆధ్వర్యంలో ఆ గోడౌన్లపై దాడి చేస్తే ప్రభుత్వం దానిని స్ఫూర్తిగా తీసుకోకుండా కేసులు బనాయించి అరెస్ట్ చేయటం అన్యాయం. ఆ తరువాతైనా ప్రభుత్వం స్పందించి విజిలెన్స్ దాడులు చేయించి దాదాపు రు. 70 కోట్లకిపైగా సరుకులను వాటిలో పట్టుకోవటం జరిగింది. ఆ సరుకులను వ్యవసాయ మార్కెట్ ల ద్వారా, చౌకధరల దుకాణాల ద్వారా అమ్మించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. గౌరవ మంత్రి రోశయ్య గారు బడ్జెట్‌ప్రసంగం చేస్తూ ఇంటింటికి వెళ్లి రేషన్‌కార్డులిస్తామని చెప్పారు. ఆచరణలో అది కొన్ని ప్రాంతాలలో అమలు జరిగిందేమో కాని మా ప్రాంతంలో ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల క్రింద కూడా రేషన్‌కార్డులు పొందని వారున్నారు. గతంలో వున్న పాత రేషన్‌కార్డులు కూడా కోల్పోయిన వారున్నారు. రేషన్‌కార్డులిస్తే కూపన్స్ ఇవ్వరు. కూపన్స్ ఇస్తే బియ్యం ఇవ్వరు. చాలామంది అర్హులైన వారు రేషన్‌కార్డులు కోల్పోయారు. కాబట్టి అర్హులైన పేద ప్రజలందరికీ రేషన్ కార్డులివ్వాలని కోరుతున్నాను. రేషన్ కార్డుల గురించి అధికారులు చెబుతున్నదేమంటే ఐరిష్ కెమెరాలు వెళ్లిపోయాయి కాబట్టి రేషన్ కార్డులివ్వమని చెబుతున్నారు. అందువల్ల ఐరిష్ కెమెరాలను మళ్లీ వెనక్కు పిలిపించి అర్హులైన వారందరికీ రేషన్ కార్డులివ్వాలని కోరుతున్నాను. అదేవిధంగా వ్యవసాయ రంగానికి సంబంధించి రైతులకు వారి వ్యవసాయ ఉత్పత్తులకు తోడుగా పశు సంవర్థక, మత్స్య పరిశ్రమలను ప్రోత్సహించే విధంగా చర్యలుతీసుకోవాలని కోరుతున్నాను. వీటికి

సంబంధించి డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని కోరుతున్నాను. ఆ కమిషన్ సిఫారసుల మేరకు వ్యవసాయదారులకు పౌల్ట్రీ మరియు చేపల పెంపకానికి సంబంధించి సబ్సిడీలను మంజూరు చేయడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. అదే విధంగా బీమా పథకాన్ని కూడా వారికి వర్తింపజేయాలని మిమ్ములను కోరుతూ ఈ ప్రభుత్వం తప్పనిసరిగా రైతు సంక్షేమ సంబంధ చర్యలు తీసుకోవాలని కోరుతూ, నాకు ఈ అవకాశం కల్పించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

## మహారాష్ట్రలో నిర్మిస్తున్న బాబ్లీ ప్రాజెక్టుపై భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖామంత్రి వివరణ

SRI PONNALA LAKSHMAIAH: Sir, this is Statement on Babhali.

The Government of Maharastra is constructing Babhali Barrage Project with a gross capacity of 2.70 TMC within the reservoir area of Sriram Sagar Project. The Government of Andhra Pradesh has objected and approached the Central Government to intervene and stop the construction of Babhali Barrage Project.

1. An all Party delegation comprising 17 MPs led by the Hon'ble Minister for Major and Medium Irrigation met the Union Minister for Water Resources on 18.06.2005 and presented a memorandum.

2. Two Inter State meetings were held on 11.07.2005 and 05.10.2005 at CWC, New Delhi. During the meeting the officials of Maharastra agreed that the Babhali Project is taken up within the submergence area of Pochampad Dam. C.W.C directed Maharastra to keep the construction of Babhali Barrage on hold till an amicable agreement is reached between the two Governments.

3. The Chairman, Central Water Commission again addressed the Secretary, Maharastra to keep on hold the further construction of Babhali Barrage through a letterdated 02.03.2006.

4. During the meeting of Hon'ble Chief Ministers of States of Andhra Pradesh and Maharastra convened by Hon'ble Minister for Water Resources held on 4.4.2006 it was decided to maintain the status quo in respect of activities of Babhali Barrage Project and further construction work will not be done by the State of Maharastra, till the Technical Committee submits its report.

5. As decided in the above Chief Ministers level meeting, two Technical meetings headed by Chairman, CWC and representatives of Maharastra and Andhra Pradesh were held on 26.4.2006 and 19.05.2006. The CWC suggested to reduce the capacity of the Barrage and both the officials expressed that they would need approval from the respective State Governments.

6. The CWC addressed the Government of Maharastra to ensure the decision taken during the meetings of Chief Ministers and Union Ministry of Water Resources on 04.04.2006 ie., to keep the construction on hold, is honored.

7. Inspite of all these efforts made by Andhra Pradesh Government, Maharastra has continued with the construction of Babhali Barrage without honouring the

direction from CWC, Ministry of Water Resources and the decisions taken during the Chief Ministers level meetings.

In as much as Maharastra is going ahead with construction despite the decision taken during various Inter State meetings as well as specific written instructions from CWC and MOWR, Andhra Pradesh has field a Suit (O.S. No. 1 of 2006) in the Supreme Court on 3.7.2006 praying construction of Babhali Barrage is in violation of Godavari Waters Disputes Tribunal Award and be stayed.

The matter has come up for hearing in the Hon'ble Supreme Court on 19.02.2006 and it was further ordered to post on 16.03.2007 for detailed hearing.

The issues in this case are finalized by Andhra Pradesh and furnished to Hon'ble Supreme Court during 2nd week of March, 2007.

The case came up for hearing on 16.03.2007. Andhra Pradesh Senior Counsel argued to take up the case immediately and grant stay orders to stop the work immediately. The case is further posted for hearing during 2nd week of May, 2007.

CHAIRMAN: I think it is a fairly elaborate Statement from the Government. I request the Hon'ble Members to please give suggestions in this regard. You please give right suggestions. Devender Goud garu.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్‌గారికి, ఈ హౌస్‌కి ఒక రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇది చాలా కీలకమైన అంశం . ఈనాడు ఇది చాలా ముఖ్యమైన సమస్య గనుక దయచేసి నాకు కొంత ఎక్కువ సమయం ఇవ్వాలని కోరుతున్నాను. దీనిపై ప్రభుత్వం చేపట్టబోయే చర్యల గురించి స్పష్టమైన విధానంతో సభ ముందుకు వస్తే బాగుండునని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ఈరోజు తమరికి తెలియనిది కాదు. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు తెలంగాణా జిల్లాలలో అతి ముఖ్యమైన ప్రాజెక్టు , ఏకైక ప్రాజెక్టు కూడా . అటువంటి శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు పూర్తిగా ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడింది. అయినా ఈ ప్రాంతంలో గోదావరి పైన ఎలాంటి పెద్ద ప్రాజెక్టు తీసుకోవడం లేదు. జలయజ్ఞం పేరుతో లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం సిద్ధపడింది, కానీ గోదావరికి సంబంధించినంత వరకు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండే రెండు ప్రాజెక్టులు, అవి కూడా 12 టిఎంసి లతో చేపట్టడం జరుగుతున్నది. ఒకటి – దేవాదుల ప్రాజెక్టు, మరొకటి ఎల్లంపల్లి ప్రాజెక్టు . ఈ రెండు ప్రాజెక్టులు తప్ప గోదావరి పైన వేరే ఇతర ప్రాజెక్టులను ప్రభుత్వం చేపట్టడం లేదని తెలియజేస్తున్నాను.

మ.1.00

ఈనాడున్న శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు కూడా ప్రమాదంలో పడే పరిస్థితి మన ముందున్నది. కావున దాన్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యతని తెలియజేస్తున్నాను. రాజకీయాలకు అతీతంగా ఆలోచించవలసిన అంశం ఇది. రాష్ట్రానికి తీరని నష్టం జరుగుతున్న అంశం ఇది. అందులో వెనకబడ్డ తెలంగాణా ప్రాంతంలో సాగునీరు, తాగునీరు లేక అనేక జిల్లాలు బాధపడుతుంటే వున్న శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు కూడా ఎండిపోయే దశకు వస్తున్నందున మనమందరమూ కూడా సీరియస్‌గా దీని గురించి ఆలోచన చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నాను. మొత్తం 196 టిఎంసిల కోసం నిర్మాణం చేయబడ్డ ప్రాజెక్టు శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు . 112 టిఎంసి ల రిజర్వాయర్ కెపాసిటీతో ఏర్పాటు చేసిన ప్రాజెక్టు, దురదృష్టం కొద్దీ ఈనాడు 90 టిఎంసి లకు

తగ్గిపోయింది. సిల్టేషన్ వచ్చేసింది, టోటల్‌గా ప్రాజెక్టు క్రింది వరకు ఆయకట్టు డెవలప్ కాలేదు. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు స్టేజీ-2 తవ్వకం జరుగుతోంది. ఇంతలోపే దాని కెపాసిటీ 90 టిఎంసి లకు తగ్గిపోయింది. కెపాసిటీ తగ్గిన పరిస్థితుల్లో ప్రాజెక్టుంటే, పైన మహారాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున బాబ్లీ ప్రాజెక్టును కడుతోంది. మొత్తం పరిస్థితిని మనం ఒకసారి వెనక్కి వెళ్లి చూస్తే, గోదావరి నదిపై మహారాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య కాలంలో విపరీతంగా ప్రాజెక్టులను టేకప్ చేసింది. జైక్వాడి తర్వాత డౌన్ స్ట్రీములో వాళ్లకు సంబంధించిన 11 ప్రాజెక్టులు ఆల్‌రెడీ under construction లో వున్నాయి. ఈ 11 ప్రాజెక్టులు బాబ్లీ తర్వాత ఒకదానికొకటి లింకప్ చేస్తూ వాళ్లు శాంక్షన్ ఇచ్చుకున్నారు. ఆవిధంగా 60 టిఎంసి ల నీళ్లు మొత్తం కంటిన్యుయస్‌గా from Babbli to Jaikwad వరకు రివర్ అప్‌స్ట్రీములో నిలబడే పద్ధతిలో వాళ్లు ప్రాజెక్టులు చేపడుతున్నారు. ఆవిధంగా ఒకసారి ఆ ప్రాజెక్టులన్నీ వస్తే ఇక శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టుకు నీళ్లు వస్తాయని అనుకోవడం భ్రమే అవుతుంది. ఆ నీళ్లు రావు. ఇప్పటికే 90 టిఎంసిల కు తగ్గిన పరిస్థితుల్లో ఇవన్నీ రావడంతో శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులో నీళ్లు లేని పరిస్థితి ఏర్పడుతుంది. జైక్వాడి పైన వెస్టర్న్ ఘాట్‌లో వచ్చే వాటర్‌ను ఉపయోగించుకోవడానికి వాళ్లు చిన్నచిన్న ప్రాజెక్టులు అక్కడ పెద్ద ఎత్తున చేపట్టారు. జైక్వాడి కి వచ్చిన తర్వాతే శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు నిండుతుంది గనుక అక్కడే నీరు రావడం లేదు , 60 టిఎంసిల తో 11 వివిధ ప్రాజెక్టులు చేపడుతున్నారు. ఇక శ్రీరామ్‌సాగర్‌కు ఎక్కడి నుంచి నీళ్లు వస్తాయో ఒకసారి ఆలోచించాలని మిమ్ములందరినీ రిక్వెస్ట్ చేస్తున్నాను. పరిస్థితి ఈవిధంగా వుంటే, ఈనాడు మహారాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఘోరంగా, బాధ్యతారహితంగా ప్రవర్తిస్తోంది. మొత్తం రివర్ బెడ్‌లోనే ప్రాజెక్టులను కడుతున్నారు. శ్రీరామ్‌సాగర్ ఎఫ్ఆర్ఎల్ కు వచ్చిన తర్వాత 126 కిలోమీటర్ల వరకు బ్యాక్ వాటర్ నిలబడుతుంది. 71 కిలోమీటర్లు మన రాష్ట్రంలో, 55 కిలోమీటర్లు మహారాష్ట్రలో నీరు నిలబడుతుంది. బాబ్లీ ప్రాజెక్టును టోటల్‌గా బ్యాక్ వాటర్‌లో కడుతున్నారు. శ్రీరామ్‌సాగర్ 30 టిఎంసిల వరకు నీరు నిలబడి బాబ్లీ వరకు వెళుతుంది. ఫుల్ లెవెల్ వచ్చేసరికి 18 ఫీట్లు బాబ్లీలో వుంటుంది. రివర్ బెడ్‌లోకి వచ్చి బాబ్లీ ప్రాజెక్టును కట్టడం జరుగుతోంది. మేము ఆరోజు ఈ ప్రాజెక్టు వస్తోందని చెప్పి మాపార్టీకి చెందిన మిత్రులందరూ ఆ బాబ్లీ సైట్ ను చూసొచ్చి, అయ్యా, మహారాష్ట్ర వాళ్లు ఆ ప్రాజెక్టును కడితే ఇంకేమైనా వుందా, ఎస్ఆర్ఎస్‌పి ఇబ్బంది వస్తుందని చెబితే ఆనాడు మంత్రిగారు స్టేటుమెంటు కూడా ఇవ్వలేదు. వాళ్లేదో చిన్నచిన్న చెక్‌డ్యాములు కట్టుకుంటుంటే, తెలుగుదేశం పార్టీ వాళ్లు ఏదో రాజకీయం చేస్తున్నారన్నారు. వీళ్లు ఈవిధంగా మాట్లాడుతున్నారుని చెప్పి మా లెజిస్లేచర్ పార్టీ తరపున మేము బస్ వేసుకుని ఎంఎల్‌ఏ లందరమూ బాబ్లీకి వెళ్లాం . అక్కడ మహారాష్ట్ర వాళ్లు సైట్ క్లియర్ చేస్తున్నారు. ఫోటోలు కూడా తీసుకొచ్చాం . మే 11 నాడు బాబ్లీ వరకు వెళ్లాం . అక్కడ గ్రామస్తులు గొడవ పెట్టినా మేము పెద్ద సంఖ్యలో వెళ్లాం . ఫోటోలు తీసుకుని వచ్చి 12 వ తారీఖున గౌరవ ముఖ్యమంత్రిగారిని కలిశాం . అప్పుడు చాలా స్పష్టంగా చెప్పాం, ఇదేదో మేము రాజకీయ ఉద్దేశ్యంతో చేయడం కాదు, తెలంగాణా ప్రాంతంలో వున్న ఏకైక పెద్ద ప్రాజెక్టు ఇది, ఇది కూడా ఎండిపోతుంది, వాళ్లింకా పని స్టార్ట్ చేయలేదు, సైట్ క్లియర్ చేస్తున్నారు, ఇదిగో ఫోటోగ్రాఫ్స్ అని ముఖ్యమంత్రిగారికి సబ్‌మిట్ చేశాం, వారి దృష్టికి తీసుకెళ్లాం . అప్పుడు వారు కూడా రెస్పాండ్ అయ్యారు, నేను ఆఫీసర్స్‌ను వెంటనే పంపించి అక్కడేమి జరుగుతోందో తెలుసుకుంటాను, ప్రాజెక్టు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటామని వారు హామీ కూడా ఇచ్చారు. ప్రాజెక్టు ఇంకా స్టార్ట్ కాలేదు, ఆగిపోతుందిలే అనుకున్నాం . కాని ఆగలేదు. మీటింగ్స్ పెట్టారు,ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నారు. తప్పని సరిగా ఆపుతామని చెప్పారు. ఆమేరకు మహారాష్ట్ర ప్రభుత్వం అస్యూరెన్స్ కూడా ఇచ్చింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఇక్కడికి వచ్చినపుడు కూడా – లేదు, మేము ఆ ప్రాజెక్టును

కట్టమని చెప్పినట్లుగా వార్తలు చూశాం . కాని వాస్తవంగా అక్కడ ఏమి జరుగుతోందనే విషయాన్ని సభా దృష్టికి తీసుకరాదలుచుకున్నాను.

సార్, ఇవి లేటెస్ట్ పోటోగ్రాఫ్స్(సభలో చూపిస్తూ) . మేము వారం రోజుల క్రితం తెలుగుదేశం పార్టీ నుంచి అక్కడికి డెలిగేషన్‌గా వెళ్లి అక్కడ జరుగుతున్న కార్యక్రమాలను చూసి ఫోటోలు తీసుకొచ్చాం . 11 మీటర్ల హైట్ లెవల్ వుంటే ఆల్ రెడీ 8 మీటర్ల వరకు ప్రాజెక్టు కంప్లీట్ అయింది. క్రస్ట్ గేట్లు పెట్టడం కూడా మొదలుపెట్టారు. వేల మంది వర్కర్స్ రాత్రి పగలు పని చేస్తున్నారు, రెండు వందలకు పైగా వెహికిల్స్ పని చేస్తున్నాయి అక్కడ . వాళ్లు సుప్రీంకోర్టును లెక్కబెట్టరు, సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్సెస్ లేవు. ఇంటర్ స్టేట్ మీటింగ్స్‌లో, ఇద్దరు ముఖ్యమంత్రుల సమక్షంలో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆనర్ చేయరు . వాళ్లు ఆవిధంగా చేస్తుంటే, మీరు ప్రభుత్వ పరంగా మీరు ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పాలని కోరుతున్నాను. సుప్రీంకోర్టుకెళ్లారు, మాకు తెలిసిన సమాచారం ప్రకారం కనీసం స్టే కూడా తీసుకరాలేకపోయారు. రివర్ బెడ్‌లో కడుతున్న ప్రాజెక్టు, సిడబ్ల్యుసి క్లియరెన్స్ లేని ప్రాజెక్టు, ఇద్దరు ముఖ్యమంత్రుల సమక్షంలో, జలసంఘం సమక్షంలో ఒప్పుకున్న విషయాన్ని మీరు సుప్రీంకోర్టు దృష్టికి ఎందుకు తీసుకరాలేకపోయారు? ఎందుకు మీరు పనులను స్టాప్ చేయించడానికి స్టే కూడా తీసుకరాలేకపోయారుని అడుగుతున్నాను. ఎంతో క్యాజువల్‌గా వ్యవహరించారు మీరు. క్యాజువల్‌గా మీరు చేసిన ఆర్గ్యుమెంట్స్, సబ్‌మిట్ చేసిన పేపర్లు, క్యాజువల్‌గా మీరు అడిగితే, వారేమీ మాట్లాడలేదు. ఫైనల్‌గా ఇప్పుడు మాత్రం అక్కడ పనులు జరుగుతున్నాయి. బ్యాక్ వాటర్ వల్ల ముంపుకు గురైన గ్రామాలకు మనం ఇచ్చిన కాంపెన్జేషన్ తీసుకున్నారు . మరి బ్యాక్ వాటర్‌లోనే ప్రాజెక్టును కడుతుంటే ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నదో తెలియజేయాలని కోరుతున్నాను. ఈరోజు గోదావరి నీళ్లు చూస్తే, ప్రాణహిత వరకు మనకు గోదావరిలో నీళ్లు లేవు. ఎందుకంటే వారక్కడ జైక్వాడి లో ప్రాజెక్టులు కట్టి కూర్చున్నారు. పైన ఈ ప్రాజెక్టులన్నీ తీసుకొస్తున్నారు. శ్రీరామ్‌సాగర్‌లోకి రావలసిన నీళ్లు రావడం లేదు. పైన ఈ ప్రాజెక్టులన్నీ వచ్చినట్లయితే మన పరిస్థితి ఏమిటో ఒకసారి తెలియజేయాలి. స్టేజీ-2 కు మనకు నీళ్లు లేవు. పరిస్థితి ఈవిధంగా వుంటే మీరు వరద కాలువను తవ్వుతున్నారు. చాలా వరకు పనులు జరుగుతున్నాయి. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టుకే నీళ్లు లేకుంటే వరద కాలువకు ఏవిధంగా నీళ్లు వస్తాయో చెప్పాలి. మనం ఖర్చు పెడుతున్న వేల కోట్ల రూపాయలు ఏవిధంగా ఉపయోగపడతాయో తెలియజేయాలి. మాట్లాడినప్పుడెల్లా, మేము తెలంగాణాలో ఎక్కువ ఖర్చు పెడుతున్నాం, ప్రాజెక్టులు వస్తున్నాయి కదా, డబ్బులు ఖర్చు పెడుతున్నామంటున్నారు. డబ్బు ఖర్చు అవుతోంది గానీ నీళ్లేవి? ఎక్కడి నుంచి నీళ్లు తీసుకొస్తారో చెప్పాలని కోరుతున్నాను. బాబ్లీ ప్రాజెక్టు మూలంగా శ్రీరామ్‌సాగర్‌లో ప్రాజెక్టులో నీళ్లు లేనపుడు ఇక వరద కాలువకు ఎక్కడి నుంచి నీళ్లు వస్తాయో ఒకాసరి ఆలోచన చేయండి. 12 టిఎంసిలతో దేవాదుల చేపట్టారు. 12 టిఎంసిలతో ఎల్లంపల్లి చేపట్టారు . ఎల్లంపల్లి నుంచి హైదరాబాదుకు నీళ్లు తీసుకొస్తామని కొత్త ప్రపోజల్ తీసుకొచ్చి పెట్టారు. ఇప్పటికే సింగూరు నుంచి హైదరాబాదుకు నీరు తీసుకరావడం వల్ల అక్కడ వున్న మెదక్, నిజాంబాదు జిల్లాలకు నీళ్లు లేని పరిస్థితి ఏర్పడితే, ఎల్లంపల్లి ప్రాజెక్టు స్టార్ట్ కాకముందే దాని నుంచి నీళ్లు హైదరాబాదుకు తీసుకొస్తామంటున్నారు. మొన్న ముఖ్యమంత్రిగారి సమక్షంలో జరిగిన సమావేశంలో - ఎల్లంపల్లి నుంచి కాదు, ప్రాణహిత నుంచి తీసుకొస్తున్నామని ఇంకొక కొత్తమాట చెప్పారు. అది కూడా మీరు క్లారిఫై చేయాలి. మీరు ప్రాణహిత నుంచే హైదరాబాదుకు నీరు తేదలుచుకుంటే, మనకు మెయిన్ ప్రాణహిత ప్రాజెక్టులోనే హైదరాబాదుకు తాగునీరు ప్రొవిజను వుంది. నిజంగా మీరు అందులో నుంచే ఇస్తారా లేక ప్రత్యేకంగా డ్రింకింగ్ వాటర్ కోసం 80 టిఎంసిలు తీసుకొస్తే మరి మెయిన్ ప్రాజెక్టు సంగతేంటి?

అది కూడా వివరించాలి. మహారాష్ట్రంలో మొత్తం 11 ప్రాజెక్టులు వచ్చినట్లయితే , ఆల్‌రెడీ బాబ్లీ జరుగుతోంది, మిగతా వాటికి వాళ్లు టెండర్లు పిలిచారు, అవి కంప్లీట్ అయితే ఇక శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వుండదు. తెలంగాణా ప్రాంతం మొత్తం ఎడారి అవుతుంది. ఇప్పటికే సగం ప్రాంతం ఎడారిగా వుంది, ఇప్పటికే సగం ప్రాంతంలో నీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణా ప్రాంతంలో వున్న ఈ ఒక్క శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు కూడా ఎండిపోయినట్లయితే మన పరిస్థితి చాలా ఘోరంగా తయారవుతుంది. ఇది మీ బాధ్యతారాహిత్యానికి ఒక నిదర్శనంగా ఉండిపోతుందని తెలియజేస్తున్నాను.
మ.1.10

ఇక్కడ, కేంద్రంలో మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉంది. పొలిటికల్ సొల్యూషన్ ఎందుకు కనుక్కోకూడదు? బ్యాక్‌వర్డ్ ఏరియాలో ఎన్నో ఇబ్బందులున్నాయి. లీగల్‌గా చర్యలు చేపట్టడం లేదు. పొలిటికల్‌గా ఎందుకు ఆపుజేయడం లేదు? ఇది ఇంపార్టెంట్ విషయం, తొందరపడకుంటే life and death issue to this area. ప్రభుత్వం తగిన విధంగా స్పందించాలి. ఆల్ పార్టీ వెళ్లి అక్కడ కూర్చుందాం . ఇంతకంటే ప్రధానమైన సమస్య ఏముంది? ఈరోజు కొత్తగా ప్రాజెక్టులు చేపట్టారు, కాని ఉన్న ప్రాజెక్టులు ఎండిపోతున్నాయి. ఈ ప్రాంతం గురించి ఏమీ పట్టించుకోకుండా మీ ఇష్టానుసారంగా వున్నారు. కాబట్టి మీరు పట్టించుకోకపోవడం వల్ల అక్కడ పనులు జరుగుతున్నాయి. ( ఫోటోగ్రాఫ్స్ చూపిస్తూ), అక్కడ ఇంకా కుప్పలు కుప్పలుగా పని జరుగుతోంది. ఈ పని కాగానే లిఫ్ట్స్ పెడతారు. బాబ్లీకి సంబంధించి ప్రాజెక్టు ఉన్నంత వరకు బ్రహ్మాండంగా నీళ్లు ఉంటాయి. లిఫ్ట్ నడుస్తూనే ఉంటుంది. 30 టి.ఎమ్.సి కి తగ్గుతోంది . అప్పుడు వాళ్లు గేట్సు వేసుకుంటారు. ఎప్పటికీ నీళ్లు ఉండే విధంగా వారు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మన ప్రభుత్వం ఎలా ఆపుతుందో చెప్పలేదు. మేము మాట్లాడుతున్నాము, ఉత్తరాలు వ్రాస్తున్నాము, ఏదో ఒక కేసు వేశాము అంటే కాదు. ఖచ్చితంగా పనులు ఆగేలా గట్టి చర్యలు తీసుకోవాలి ఏ విధంగా చేయాలో చెప్పండి. ఎట్టి పరిస్థితిలో ప్రాజెక్టు ఆపాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ ఇ. రాజేందర్: అధ్యక్షా, తెలంగాణా ప్రాంతానికి గోదావరి నది మాత్రమే ఊపిరి . మాకున్న ఏకైక గ్రావిటీ ద్వారా నీళ్లు వచ్చే ప్రాజెక్టు అంటే ఎస్ఆర్ఎస్‌పి మాత్రమే. దీనిని 135 టిఎమ్‌సిలతో డిజైన్ చేస్తే ఈ రోజు సిల్ట్ జామ్ అయి కుంచించుకుపోయి 90 టిఎమ్‌సికే పరిమితమైందని మనకు తెలుసు. ఈ రోజు 90 టిఎమ్‌సి ఎఫ్ఆర్ఎల్ ఉంటే 18 ఫీట్సు నీళ్లు బ్యాక్‌వర్డ్ స్ట్రెస్ లోపల ఈ ప్రాజెక్ట్ కడుతూ ఉంటే మీరు చూస్తూ ఉంటే ఎలా? ఇప్పటికే పల్లెళ్లు, జిల్లెళ్లు మొలిచి తెలంగాణా రైతాంగం ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంటే ఆ మాత్రం నీళ్లు ఇచ్చి ఆదుకునే ఎస్ఆర్ఎస్‌పి ప్రాజెక్టు లేకపోతే ఎలా? వారు దాని కెపాసిటీ 2.5 టిఎమ్‌సి చెబుతున్నారు. కాని అది నిజం కాదు . 40, 50 టిఎమ్‌సిలు ఉంటేనే అక్కడ ఆగే పరిస్థితి ఉంది . అన్ని లిఫ్ట్స్ పెట్టుకొని 20 టిఎమ్‌సి లిఫ్ట్ చేయడానికిప్రయత్నం చేసే కుట్రలో భాగం . దాని మీద ఆధారపడి వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఫ్లడ్ ఫ్లో కెనాల్ త్రవ్వుతున్నాము. నిడుమానేరు, ఫ్లడ్‌ఫ్లో కెనాల్ కాని ఏ ప్రాంతాలకు త్రాగునీరు లేకుండా పోతుంది. అన్నమో రామచంద్రా అనే ప్రజానీకం అంటారు. ఫ్లడ్‌ఫ్లో కెనాల్, నిడుమానేరు త్రవ్వినా నీళ్లు రాని పరిస్థితి ఉంది. మా టిఆర్ఎస్‌పార్టీ మొదటి నుండి చెబుతుంది. ఎస్ఆర్ఎస్‌పి నుండి గోదావరి నీళ్లు తీసుకోవాలంటే మాకు లిఫ్ట్స్ తప్ప వేరే మార్గం లేదు. చాలామంది నిపుణులు అనేక రకాల రిపోర్టులు ఇచ్చారు. శ్రీపాదసాగర్ ప్రాజెక్టు, చేవెళ్ల, ఎల్లంపల్లి ప్రాజెక్టు కాని లిఫ్ట్స్ మీద ఆధారపడి ప్లాన్ చేస్తున్నారు. నాగార్జున సాగర్ కెనాల్ క్రింద కేవలం లక్ష ఎకరాల కోసం లిఫ్ట్స్ ప్లాన్ చేస్తే అవి అమలు కాక ఏవిధంగా మూలపడ్డాయో చూశాం . ఇవి కట్టినా రేపు ఏ ప్రభుత్వం వస్తుందో, అవి ఎలా అమలవుతాయో

తెలియని పరిస్థితి. ఎలా ఆచరణలో వుంటాయో తెలియదు. లిఫ్ట్స్ చరిత్ర తెలంగాణాను ముంచిన చరిత్ర కాబట్టి గ్రావిటీ ద్వారా నీళ్లు వచ్చే దానిని కాపాడుకోకపోతే, అన్నమో రామచంద్రా అనే తెలంగాణా ప్రాంతానికి ఇంకా ఘోరమైన పరిస్థితి ఎదురుఅవుతుంది. ఇప్పటికీ ఈ ప్రభుత్వం సీరియస్‌గా పట్టించుకోవడం లేదు, ఈరోజు వారి తప్పులుంటే వుండవచ్చు . ఈ దేశ చరిత్రలో బ్యాక్ వాటర్స్ లో ప్రాజెక్టు కట్టే చరిత్రా ఎప్పుడూ లేదు. ఈ చరిత్ర తిరగరాసిన వాళ్లమవుతాం . మేము రెప్రజెంట్ చేశామని మంత్రిగారు చెప్పారు. మాకు కావలసింది రెప్రజెంటేషన్ కాదు, మీటింగ్స్ కాదు. ఈరోజు బాబ్లీ ప్రాజెక్టు ఆపకపోతే ఎస్ఆర్ఎస్‌పి లో వున్న నీరు తెలంగాణాకు ఏమాత్రం రాదు. ఎస్ఆర్ఎస్‌పి క్రింద పదిహేను లక్షల ఎకరాల కోసం ప్లాన్ చేశాం . 30 సంవత్సరాలు గడిచిపోయింది. ఈ బ్యాక్‌వర్డ్ ఏరియాలో 30 సంవత్సరాలు గడిచినా సెకండ్ ఫేజు క్రింద కాలువలు త్రవ్వే పరిస్థితి వుంది. ఇప్పటికి ఫస్ట్ ఫేజు కంప్లీట్ అయిపోయింది. బావులు, చెరువులు, బోర్లు వున్నాయని మంత్రిగారు చెబుతున్నారు. దీని క్రింద వున్న పంట పొలాలకు రైతులు బోర్లు వేసుకుంటున్నారు, ఫస్ట్ ఫేజుకు నీళ్లు అందని వాతావరణం చూస్తున్నాం . టెయిలెండ్ గ్రామాలకు, ప్రాంతాలకు నీళ్లు అందడం లేదు. నాలుగు టిఎంసిల నీళ్లు ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నాం . ఈరోజు బాబ్లీ ప్రాజెక్టు కడితే, వున్న 90 టిఎంసిల నీటికి గండిపడే పరిస్థితి వుంది. ఈ ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు ఎలోకేట్ చేసిన వాటర్ కూడా రాని పరిస్థితి వుంది. ఇక్కడ, కేంద్రంలో, మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుంది. కాబట్టి దాన్ని ఆపవలసిన బాధ్యత ఈ ప్రభుత్వ ం మీద వుంది. రెండు పంటల పండించే వారికోసం త్వరగా రియాక్ట్ అవుతున్నారు. మా తెలంగాణాలో తాగేనీరు లేదు . మూడు సంవత్సరాల నుంచి కరవు వస్తే ఆ గైక్వాడ్ ప్రాజెక్టులో విపరీతంగా నీళ్లుంటే 5 టిఎంసిల నీటిని డ్రింకింగ్ కోసం మంత్రిగారిని అడుగుదామంటే సాధ్యం కాలేదు. ఆ ప్రాజెక్టు కట్టిన తర్వాత ఆపడం సాధ్యం కాదు. ప్రాజెక్టు కట్టిన తర్వాత నీళ్లు ఇవ్వడం సాధ్యం కాదు, ప్రభుత్వం వెంటనే స్పందించి అఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపకపోతే చాలా ప్రమాదం . అసెంబ్లీ యునానిమస్‌గా తీర్మానం చేసి వెంటనే స్పందించకపోతే తెలంగాణాలో ఆత్మహత్యలు తప్ప ఇంకొక శరణ్యం లేదు. తెలంగాణా పంట భూములు ఎడారిగా మారే అవకాశం వుంది. ఈ ప్రభుత్వం జలయజ్ఞం చేస్తున్నామని చెబుతున్నారు, వాళ్లు నీటి రంగానికి కేటాయింపులు చేస్తున్నామని చెబుతున్నారు. ఈ క్రమంలో బాబ్లీ ప్రాజెక్టును ఆపకపోతే చరిత్ర ఈ ప్రభుత్వాన్ని క్షమించదు. ఏ ప్రయత్నం చేస్తే ఆగుతుందో, ఆ ప్రయత్నం చేసి ఆ ప్రాజెక్టును ఆపి తెలంగాణా ప్రజలకు న్యాయం చేకూర్చాలని టిఆర్ఎస్ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు (మంథని) ః అధ్యక్షా, ప్రధానంగా తెలంగాణా ప్రాంతంలో వున్న శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు విషయంలో దాని పైబడి బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది. అది జరిగితే 2.7 టిఎంసి రిజర్వాయర్ కెపాసిటి కడుతున్నారో దాని వల్ల ఎస్ఆర్ఎస్‌పి కి రేపు నీరు రాకపోయే ప్రమాదముంది. దాన్ని గమనించి ప్రభుత్వం, మంత్రిగారు రెండుసార్లు సిడబ్ల్యుసి వాళ్లతో సమావేశమై దీని గురించి వివరించడం జరిగింది.
మ.1.20

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పరంగా నిర్దేశం ఇవ్వడం జరిగింది. అదే విధంగా సిడబ్ల్యుసి., పరంగా కూడా నిర్దేశం ఇవ్వడం జరిగిందని ఖచ్చితంగా చెబుతున్నాను. పెద్దలు దేవేందర్ గౌడ్ గారు గాని, ఇతర గానీ చెప్పారు. తెలంగాణా ప్రాంతానికి చాలా ముఖ్యమైన ప్రాజెక్టు యస్ఆర్‌యస్‌పి., యస్ఆర్‌యస్‌పి., పరంగా ఈనాడు జల యజ్ఞంలో భాగంగా ఫ్లడ్ ఫ్లో కెనాల్ గాని, ఫేజ్ – 2 యస్ఆర్‌యస్‌పి., ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం ఒక ఖచ్చితమైన నిర్ణయంతో ఉంది. ఇంకొక ప్రక్క యస్ఆర్‌యస్‌పి., పైన ఆధారపడి వున్న గోదావరి

నదీ జలాలపై, క్రిందకు వస్తే ఇంకొక ప్రక్కన ఎల్లంపల్లి, శ్రీపాదసాగర్ ప్రాజెక్టులతో బాటు మా ప్రాంతములో వున్న కాళేశ్వరం ప్రాజెక్టును కూడా నాలుగు టియంసి.,లతో ప్రాజెక్టును చేపట్టాలనే ఒక మంచి ఉద్దేశ్యముతో, ఈ తెలంగాణా ప్రాంతములో ఒక ఎకరం కూడా బీడు భూమి వుండకుండా వుండే విధంగా చేపట్టే ఈ కార్యక్రమాలకు, బాబ్లీ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిర్మాణం అయితే ఈ ప్రాజెక్టులన్నిటికీ కూడా ఇబ్బందికరమైన పరిస్థితి వుంది. కనుక రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే ఆలోచన చేసి, ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే దీని ప్రమాదాన్ని గుర్తించి చర్యలు తీసుకోవడం జరిగింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆదేశించినా గాని, సిడబ్ల్యుసి., ఆదేశించినా గాని మహారాష్ట్ర ప్రభుత్వం దానిని ఆపడం లేదని ఈనాడు పెద్దలు దేవేందర్ గౌడ్ గారు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించగా తీసుకుంటే, ఆ నిర్ణయం ప్రకారం మే మాసంలో హియరింగ్‌కు వస్తుందని గౌరవ మంత్రివర్యులు చెప్పారు. మేము మంత్రివర్యులను కోరుతున్నాము. ఈనాడు యస్ఆర్‌యస్‌పి., ప్రాజెక్టుకు ప్రమాదం వచ్చే అవకాశం వుంది. అదే విధంగా బీడు భూములను సస్యశ్యామలం చేయాలని మనం అనుకుంటున్న కార్యక్రమానికి కూడా అడ్డంకి వచ్చే ప్రమాదం వుందని అందరం కూడా గమనించిన తరుణంలో, ఇమ్మీడియట్‌గా సుప్రీంకోర్టు పరంగా ఇంటీరం స్టే అంటే మండే, ట్యూజ్ డే లలో ఇంటీరియం స్టేకు ప్రయత్నం చేయాలని నేను కోరుతున్నాను. ఎందుకంటే ఎండాకాలం వస్తుంది. దాని లోపలనే వాళ్లు గేట్లు అమర్చుకొని ప్రాజెక్టు పూర్తి స్థాయిలో కంప్లీట్ చేయాలనే ఉద్దేశ్యముతో మహారాష్ట్ర ప్రభుత్వం వున్న తరుణంలో మనం ఖచ్చితంగా, వెనువెంటనే యుద్ధ ప్రాతిపదిక మీద మీరు చేసే ఏదైతే నిరంతర యుద్ధం వుందో అది ఖచ్చితంగా మహారాష్ట్ర పైన సుప్రీంకోర్టు పరంగా ఇంటీరియం స్టే తీసుకువచ్చే కార్యక్రమం చేయాలని నేను గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. నేను ఈ రోజు చెబుతున్నాను. అదే విధంగా రివర్ స్ట్రీమ్ ప్రాజెక్టులు ఏవైతే వున్నాయో, ఆ ప్రాజెక్టుల విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ మంత్రిగారు వాటన్నింటి పైన కూడా మనం న్యాయ పరంగా వచ్చే ఒక్క టియంసి., వాటర్‌ను వదలకుండా, న్యాయపరంగా మహారాష్ట్ర ప్రభుత్వం పైన పోరాటం చేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటే మనం అనుకున్న జల యజ్ఞం కార్యక్రమం పూర్తి స్థాయిలో విజయవంతం కావడానికి అవకాశం వుంటుంది. ముఖ్యమంత్రి గారు పూర్తి స్థాయిలో, పూర్తి చిత్తశుద్ధితో ఈనాడు తెలంగాణా ప్రాంతములో వున్న ఒక్క ఎకరా కూడా బీడు పోకుండా వుండే విధంగా చూసే కార్యక్రమంలో ఇప్పుడు సాగుచేసుకుంటున్న ఎకరాలకు ప్రమాదం వచ్చిన తరుణంలో ఈ ప్రమాదాన్ని నివారించే కార్యక్రమాలు పూర్తి స్థాయిలో చేయాలని కూడా నేను మీ అందరినీ కోరుకుంటున్నాను. ప్రత్యేకంగా గౌరవ మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఒక ఏడు పాయింట్స్ వారు చెప్పడం జరిగింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చెప్పినా కూడా వినడం లేదని ఈనాడు ఒక యంగ్ శాసనసభ్యుడిగా నేను సంశయంలో వున్నాను. మనం ఆనాడు కూడా చూశాము ఆల్మట్టి విషయంలో ఆనా డు. మీరు చేసిన క్రమంలో అప్పుడు ఆ ప్రభుత్వం ఆగలేదు. అందరి కోసమే చెబుతున్నాను. దీనికి ఒక లాజికల్ కంక్లూజన్‌ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పరంగానే ఒక మానిటరింగ్ కమిటీని వేసి, స్వీపింగ్ పవర్స్ ఇచ్చి, ఆ కమిటీకి సిడబ్ల్యుసి., చెప్పినా ఈనాడు మహారాష్ట్ర ప్రభుత్వం ఆగడం లేదని అంటే స్వీపింగ్ పవర్స్ లేవని మా ఉద్దేశ్యము. పవర్స్ ఇచ్చి ఆ ప్రాజెక్టును ఆపుచేయాలి. ఎందుకంటే రేపు ప్రొద్దున ఇంకొక ప్రాజెక్టులు వస్తాయి. ఈనాడు 60 టియంసి.,లు ఉపయోగించుకొనే క్రమంలో మహారాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందంటే నేను గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఇలాంటి విషయంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఒక స్టాట్యుటరీ బాడీని పెట్టి ఆ ప్రభుత్వం పైన ఏ పరంగా అయినా పవర్స్ ఇచ్చి దానిని ఆపుచేసే క్రమంలో చర్యలు తీసుకోవాలని నేను ఖచ్చితంగా చెబుతున్నాను. యస్ఆర్‌యస్‌పి., క్రింద సాగుచేసే ప్రతి ఒక్క రైతును ఉద్దేశించి మేము మాట్లాడుతున్నాము. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇతర కార్యక్రమాల ద్వారా ఫ్లడ్ ఫ్లో, మా జిల్లా అయిన కరీంనగర్ జిల్లాకు సంబంధించి లక్షలాది మంది రైతులు ఇబ్బంది పడే అవకాశం వుంది.

ఇంకొక రెండు, మూడు లక్షల మంది రైతులకు నీరు అందించే అవకాశంలో భాగంగానే మనం ఈనాడు ఫ్లడ్ ఫ్లో కడుతున్నాము. అదే విధంగా స్టేజ్-2 యస్ఆర్యస్పి., తీసుకుపోతున్నాము. ఇంకొక ప్రక్క దేవాదుల ప్రాజెక్టు కడుతున్నాము. దేవాదుల ఫేజ్-1,2,3 కార్యక్రమాలు కూడా నడుస్తున్నాయి. శ్రీపాదసాగర్ ప్రాజెక్టు పనులు నడుస్తున్నాయి. వీటన్నింటికీ వాటర్ స్టోర్ చేసే విధంగా ఈనాడు గౌరవ ముఖ్యమంత్రిగారు వీటన్నింటి గురించి ఆలోచన చేసి కూడా ప్రాణహిత నుండి లిఫ్ట్ తీసుకువచ్చి ఈనాడు ఎల్లంపల్లి నుండి ఇతర జిల్లాలకు తీసుకువచ్చే క్రమంలో ఈనాడు రెండు పంటలు కూడా తెలంగాణా ప్రాంతానికి సంబందించి మా రైతులు కూడా చేసుకొనే విధంగా చేయాలని ఆలోచిస్తున్నారు. గౌరవ మంత్రిగారిని నేను ఒక్కటే రిక్వెస్ట్ చేసుకుంటున్నాను. దీనిలో చాలావరకూ క్లారిటీ రావలసిన అవసరం వుంది. ఎందుకంటే ముఖ్యమంత్రి గారు చేస్తున్న, గోదావరి నది పైన కడుతున్న ప్రాజెక్టుల పైన కూడా కొంతమంది వివాదం తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు. అందుకోసమే మేము గౌరవ మంత్రిగారిని కోరుతున్నాము. గోదావరి బేసిన్కి సంబంధించి శాసన సభ్యులందరినీ కూడా ఒకసారి మీటింగ్కి పిలిపించి ఏవేవి ఇబ్బందులు వున్నాయి, ఈ సమస్యలకు పరిష్కారం ఏమిటని ఒక మీటింగ్ని కండక్ట్ చేసి, ఆల్ పార్టీ మీటింగ్ని కండక్ట్ చేసి సమస్యల పరిష్కారానికి మనం చేసే జలయజ్ఞం కార్యక్రమానికి వారి సలహాలు కూడా తీసుకొని ముందుకు సాగితే బాగుంటుందని ఆలోచన చేస్తూ, ఇంటీరియం స్టేని వెంటనే తీసుకోవాలని, ఆ ప్రయత్నం చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చినటువంటి స్టేట్మెంట్లోనే వారు ప్రభుత్వం నుండి చేయలేకపోతున్నామని డీటైల్డ్గా వుంది. ఒక్కటే ఒక్క సెంటెన్స్ చదివి వినిపిస్తాను. "......Maharastra has continued with the construction of Babhali Barrage without honouring the direction from C.W.C., Ministry of Water Resources and the decisions taken during the Chief Minister's level meetings. " దాని తరువాత ఏమంటున్నారంటే "..... Supreme Court on 3.7.2006 praying construction of Babhali Barrage is in violation of GWDT Award and be stayed." కాని ఇది మాత్రం మే నెలకు వెళ్లిపోయింది. మార్చి 16 నుండి మే కి వెళ్లిపోయింది. నేను ఈ సందర్భముగా తమరి ద్వారా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి తెలియజేసేది ఏమంటే స్టే ఇవ్వడం అనేది ఎట్లా జరుగుతుంది. మాకు ఫలానా విధంగా అన్యాయం జరుగుతుంది, ఇది పూర్తిగా వాస్తవమని, కళ్లకు కట్టే విధంగా ప్రైమా ఫసి కేసు మనకున్నటువంటి, జరగబోయేటటువంటి పెను ప్రమాదాన్ని కోర్టుకు విశదీకరించవలసిన అవసరం వుంది. దీనిలో ఒక ప్రధానమైన భాగం వుంది. కేంద్ర జల సంఘం ముందే విలాసరావు దేశ్ముఖ్ గారు 45 కిలోమీటర్ల ఇవతలి వరకూ వాటర్ స్ప్రెడ్ ఏరియా, శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ క్యాచ్మెంట్ ఏరియాలకు మా భూమిలోనే కట్టుకుంటున్నామని దబాయించినట్లుగా పత్రికలలో వచ్చింది. మహారాష్ట్ర ఇంజనీర్లు కూడా దీనికి అవాక్కయ్యే పరిస్థితి వచ్చింది. నేను అనేది ఏమిటంటే ఈ వాస్తవాలన్నిటినీ కూడా సుప్రీం కోర్టు ముందు కళ్లకు కట్టే విధంగా మనం చెప్పలేకపోతున్నాము. అందుకే నేను తమరి ద్వారా కోరేదేమిటంటే మహారాష్ట్ర ప్రభుత్వం దయాదాక్షిణ్యాలతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కడితే సార్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గైడ్లైన్స్ ప్రకారంగా ఈ జల వనరులకు సంబంధించినటువంటి వివరాల ప్రకారంగా అనుమతి తీసుకొనే తరుణంలో ఆ క్యాచ్మెంట్ ఏరియా మహారాష్ట్రది అయినప్పటికీ కూడా ఆంధ్ర ప్రదేశ్ ప్రాజెక్టులో మిగిలిపోయింది. ఇది వాస్తవం. ఒకసారి ఒప్పుకున్న తరువాత, ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంకొక రాష్ట్ర ప్రభుత్వానికి సంబందించిన హక్కులను నిరాకరించడం అనేది రాజ్యాంగరీత్యా వ్యతిరేకం. రాజ్యాంగ వ్యతిరేకం అయినటువంటి చర్యను పదిహేడు మంది యంపి.,లతో మేము కలిసాము, మేము చెప్పామని అంటే 35 మంది యంపి.,లను మనం ఇచ్చాం కదా? ఆ ప్రభుత్వం నిలబడడానికి మీ పార్టీ నుండి ఇచ్చారు కదా అని మేము అడుగుతున్నాము.

మ. 1.30

ముప్పై ఎం.పిలు మీ పార్టీ పరంగా ఉన్నారు. ఇది కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తుంది. ఇది ప్రాజెక్టు మీద మరాఠీ గూండాయిజం. ఇంత గూండాయిజం చేస్తున్నారు. 35 మంది ఎం.పిలున్నారు. ఒకటికి నాలుగు సార్లు ప్రైమ్ మినిస్టర్ గారు వచ్చినా, సోనియా గాంధి గారు వచ్చి అనేక అంశాలలో ఈ రాష్ట్రప్రభుత్వం ముందుకు సాగుతుంది, ఆదర్శం అని చెబుతున్నారు. ఆ తెలంగాణాలో ఎగువ గోదావరి నీళ్లకు సంబంధించి మనకు ఒక్కటే మిగిలింది. అది పోయిందంటే, ఎగువ ప్రాంతం అంతా ఖాళీ. ఆల్మట్టితో కృష్ణా బేసిన్‌కు సంబంధించి ఇంతకు ముందు లైఫ్ ఇంప్రిజన్‌మెంట్ వచ్చింది. ఈ బాబ్లితో ఉరిశిక్ష పడుతుంది. ఇంతకంటే దారుణం ఇంకొకటి లేదు. ఇదేదో మామూలు విషయం అనుకొని విని వదిలేయడం కాదు. ఇది భావితరాలకు తీరని ద్రోహం జరుగుతుంది. ఆ రోజు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కట్టినప్పుడు 45, 50 కిలోమీటర్లు మనకు వాటర్ స్ప్రెడ్ ఏరియాకు, క్యాచ్‌మెంట్ ఏరియాకు ఆ రోజు ప్రభుత్వం అంగీకరించింది. అందుకు సంబంధించినటువంటి కాంపెన్సేషన్ కూడా తీసుకొని ఉండి ఉంటుంది. ఏదీలేకపోతే, కేంద్రప్రభుత్వం మనకు ఎట్లా ఇస్తుంది? అవతలి రాష్ట్రంలో ఉన్నా మనదది. మన వాటర్‌కు సంబంధించినది. దీనికి సంబంధించినంతవరకూ ప్రభుత్వం తగిన విధంగా తన నిస్సహాయతను తెలియజేస్తుంది. నిస్సహాయతను తెలియజేయడం అనేది గొప్ప కాదు. ఏ రకంగా కేంద్ర ప్రభుత్వం వెంటపడాలని ఆలోచించాలి. ఇప్పుడు జరుగుతున్న పనుల గురించి నిన్న మొన్న ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా చూసాము. నిజంగా అది ఎగువ ప్రాంతం, గోదావరి ఉన్న వాళ్లకు ఆంధ్రదేశానికి సంబంధించి ప్రత్యేకంగా తెలంగాణా జిల్లాలకు సంబంధించిన వాళ్లకు గుండెకోత తప్ప మరేమి మిగలదు. దీని విషయమై ఆలోచించాలి. సుప్రీంకోర్టులో మనం విఫలమయ్యాము. ప్రైమఫేసీ కేసు చూపించి ఆర్డర్ తీసుకోవడంలో మనం విఫలమయ్యాము. కేంద్రప్రభుత్వం ఆ పద్ధతిలో పోయిన తరువాత మనకు మిగిలేది ఏమిటి? మన 35 ఎం.పిలు ఎందుకు? శాసనసభ ద్వారా మన హక్కులను రక్షించుకోకపోతే ఆంధ్రదేశానికి తీరని ద్రోహం చేస్తున్నవారమవుతాము. బాబ్లికి సంబంధించి ఇది ఏ ఒక్కరిదో కాదు. మా వాటర్‌ని మేము కట్టేసుకుంటాము అనడానికి లేదు. దీని మీద కేంద్రరాష్ట్రాలకు సంబంధించి ఎలాబరేట్ డిస్కషన్స్ జరుగుతున్నాయి. ఎలాబరేట్ డిస్కషన్స్ జరుగుతున్నప్పుడు, ఒక వైపు నుండి మొత్తానికి మొత్తం నాశనం అవుతుందంటే కేంద్రం ఎందుకు జోక్యం చేసుకోవడం లేదు? కేంద్రాన్ని ఒప్పించలేకపోతున్నారా? పోనీ సుప్రీంకోర్టుకు చూపించకపోయినా కేంద్రప్రభుత్వానికి చూపించాలి కదా ! ఇద్దరి ముఖ్యమంత్రుల సమక్షంలో ఒప్పుకున్న దానిని, ఈ స్టేట్‌మెంట్‌లో చెప్పిన ప్రకారం ఉల్లంఘిస్తున్నప్పుడు, ఇది రాజ్యాంగ రీత్యా ఏ రకమైన హక్కులను చూసినా కాలరాస్తున్నారు. మనం దీనిమీద చర్య తీసుకోవాలి. కేంద్రప్రభుత్వం వైపు నుండి ఒక్క నిముషం జాప్యం జరగనివ్వకుండా చూడాలి. మీరు ఏమి చేస్తారో చెయ్యండి అని కేంద్రప్రభుత్వాన్ని అడగవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈ బాబ్లి పనులు ఆపకుండా, ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు అంగీకరించిన ప్రకారం, ఆఖరికి కేంద్ర జల సంఘం ఈ రకంగా పెనిట్రేట్ అయి ంది, యాభై కిలోమీటర్ల ఇవతల ఈ ప్రాజెక్టు కడుతున్నారు. నలభై, యాభై కిలోమీటర్లు పోయిన తరువాత ఇంకేముంటుంది, మిగిలేది సగం. ఇప్పుడే చెప్పారు మా దేవేందర్ గౌడ్ గారు, సగంలో 90 టి.యం.సిలు మిగిలిపోయాయని. ఆ 90 టి.యం.సిలలో సగం వెళ్లిపోయిన తరువాత నలభై, నలభై అయిదు టి.యం.సిలతో ఏమి మిగులుతుంది? అసలే అనావృష్టి. ఈ సంవత్సరం తప్ప ఇంతకుముందు ఎప్పుడూ ఓవర్‌ఫ్లో కాలేదు. ఆ ఓవర్‌ఫ్లో కాకుండా పోయిన కాలమంతా మహరాష్ట్రకే మిగులుతుంది. ఏ.పికి చీకటి మిగులుతుంది. చిచ్చు తప్ప మరొకటి ఉండదు. మీరు జలయజ్ఞం

అంటున్నారు. జలయజ్ఞం పెడుతున్నారు, నీళ్లు లేకుండా ఉంటుంది. జలం లేదు కాని జలయజ్ఞమా? మీ క్రెడిబిలిటీకి ఏ రకంగా ఉపయోగం ఉంటుంది? మీ స్టేట్‌మెంటే చెబుతుంది. ముఖ్యమంత్రి గారు భేషజాలకు వెళ్లవద్దని చెబుతున్నాను. మీ మీటింగ్‌ను ఖాతరు చెయ్యడం లేదు, సుప్రీంకోర్టు స్టే ఇవ్వలేదు. కాబట్టి there is no direction. జలసంఘం కూడా ఒప్పుకుంది కాబట్టి కేంద్ర ప్రభుతం కూడా ఇంటర్వీన్ అవ్వాలి. దీనికోసం ఆల్ పార్టీస్‌ని తీసుకెళ్లండి. ఖచ్చితంగా తాడో పేడో తేలాలి. అన్ని పార్టీలున్న మహారాష్ట్రలో ఒకటిగా లేరా? కర్నాటకలో అన్ని పార్టీలున్నా ఒకటిగా లేరా? మన హక్కులని రక్షించుకోడానికి ఆల్ పార్టీస్‌ను డిల్లీకి తీసుకెళ్లడానికి నామోషి అనుకుంటే ఇంకేమి చేస్తాము? అఖిలపక్షాన్ని డిల్లీకి తీసుకెళ్లి, అవసరమనుకుంటే మన 35 ఎం.పిలతో తీవ్రమైన వార్నింగ్ ఇవ్వవలసిన అవసరముందని తెలియజేస్తున్నాను. మన రాష్ట్రంలో ఉన్న ప్రతి ఎం.పి కూడా బాధ్యత తీసుకోవలసిన అవసరం ఉంది. మన సభ కూడా ఎంతో ఆందోళనతో ఉన్నటువంటి అంశం. ఏదో తీర్మానం తీసుకెళ్తే నాలుక గీకేసే పనే. తీర్మానం కాదు, మాకు ఆందోళన ఉందని, నలభై రెండు ఎం.పిలు కూడా అవసరమైతే మనమందరం వెళ్లి ప్రైం మినిస్టర్ గారి ఇంటి ముందు కూర్చోవడమా లేదా ఏ పద్ధతిలో సాధించాలో ఆలోచించాలి. ఎట్టి పరిస్థితులలో కేంద్రప్రభుత్వం ఇంటర్వీన్ అవ్వాలి. రేపు గేట్లు ఫిక్స్ చేసిన తరువాత వాటిని తీసేసె శక్తి ఎవరికీలేదు. ఒట్టి స్టేట్‌మెంట్‌లతో అంటే మింగమెతుకు లేకున్నా మీసాలకు సంపెంగ నూని అన్నట్లు ఉంటుంది. మంచిగా చేసుకోవాలి, నష్టం జరుగుతుంది కాబట్టి ఆ రకంగా బాధ్యత తీసుకోవలసిన అవసరం ఉందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధ్యక్షా, మంత్రి గారి స్టేట్‌మెంట్ ద్వారా ఏ రకమైన చర్యలు తీసుకున్నారో వివరించారు. ఆల్ పార్టీ డెలిగేషన్ కలిశారని, సి.డబ్ల్యుసి జోక్యం చేసుకుందని, ముఖ్యమంత్రులతో సమావేశమయ్యిందని, ఆఖరికి సుప్రీంకోర్టుకి వెళ్లడం జరిగిందని, సుప్రీంకోర్టు కూడా మే నెలకి వాయిదా వేసిందని మంత్రిగారు చెబుతున్నారు. నాకంటే ముందు మాట్లాడిన అన్ని పార్టీల గౌరవసభ్యులు ఆందోళనని, ఆవేదనని వ్యక్తం చేశారు. ఇది ఆషామాషీ సమస్య కాదు. ఇది మన రాష్ట్ర పరువుప్రతిష్టలకు సంబంధించిన సమస్య. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ అంటే ఒక రకంగా తెలంగాణాకు కంఠం లాంటిది. బాబ్లి ప్రాజెక్టును నేను కూడా సందర్శించాను. అక్కడి పరిస్థితిని స్వయంగా చూసాను. మహారాష్ట్ర ప్రభుత్వం, పంతాలు, పట్టింపులతో తప్పనిసరిగా మేము ప్రాజెక్టును కట్టి తీరుతామని పనిచేస్తున్నారు. గోదావరి మహారాష్ట్ర నుండి ప్రవహిస్తుంది. ఆ రాష్ట్రం ఎత్తుపైన ఉంది కాబట్టి ఇంకా పది ప్రాజెక్టులు కట్టడానికి ప్లాన్ చేస్తున్నారు. మన పరీవాహక ప్రాంతంలో ఎస్.ఆర్.ఎస్.పిని ఆనుకొని బాబ్లి ప్రాజెక్టు నిర్మాణం ఏదైతే చేస్తున్నారో దీని వల్ల అత్యంత ప్రమాదం పొంచి ఉందని గత రెండు సంవత్సరాల క్రితమే ఈ అంశం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ప్రభుత్వం కూడా అప్పుడు స్పందించింది. గతంలో కూడా మనం దీని పై సీరియస్‌గా చర్చించాము. బాబ్లి ప్రాజెక్టును ఆపడానికి చర్యలు తీసుకోవాలని మనం అనుకున్నాము. కేంద్రాన్ని కూడా ఒత్తిడి చేసాము. మధ్యలో ఆగినట్లే ఆగి ఇప్పుడు పుంజుకుంది. ఇది స్పీడప్ అవుతుంది. శరవేగంగా నిర్మాణం జరుగుతుంది. వందలాది వాహనాలు, వేలాది మంది కార్మికులతో పని జరుగుతుందని వార్తలు వస్తున్నాయి. ప్రధానంగా, కరీంనగర్, వరంగల్ ఆ పక్క జిల్లాల వారికి నిద్ర పట్టే పరిస్థితి లేకుండా పోయింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి బాబ్లి నిర్మాణమైతే వాళ్లు లిఫ్ట్స్ పెట్టి ఒక్క చుక్క నీరు కూడా ఎస్.ఆర్.ఎస్.పికి రాకుండా చేసే ప్రమాదం ఉందని అర్థమవుతుంది. ఎస్.ఆర్.ఎస్.పి ద్వారా 90 టి.ఎం.సిలు కూడా రావడం లేదు. వాస్తవంగా సెకండ్ స్టేజ్ లో నీళ్లు పారే పరిస్థితి లేదు. ముఖ్యమంత్రి గారికి ప్రతి నిమిషం వరద కాలువ గుండె చప్పుళ్లు వినిపిస్తాయి. వరదకాలువ పనులు చాలా వేగంగా,బ్రహ్మాండగా జరుగుతున్నాయి. ఎక్కడ నుండి నీళ్లు ఇస్తారని అడుగుతున్నాను. ఎస్.ఆర్.ఎస్.పి కే నీళ్లు లేకపోతే ఇంక వరదకాలువ ఓవర్‌ఫ్లో అయ్యే పరిస్థితి లేదు. బాబ్లి ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపకపోతే

గత్యంతరం లేదు, ఇంకొక మార్గం లేదు, శరణ్యం లేదని తెలుపుతున్నాను. ఇది లైఫ్ అండ్ డెత్ క్వశ్చన్‌గా, సీరియస్‌గా దీనిపై ఆలోచించాలని కోరుతున్నాను. ప్రధానంగా నేను రెండు, మూడు అంశాలు పస్తావించదలచుకున్నాను.

మ.1.40

ఇవాళ ఇంత ప్రయత్నం ప్రభుత్వం వైపు నుంచి, పార్లమెంట్ సభ్యుల వైపు నుంచి చేసినారు. ముఖ్యమంత్రి సమావేశాలు నిర్వహించారు, ప్రయత్నాలు చేశారు. ప్రభుత్వం ప్రయత్నాలు చేయడం లేదని నేను చెప్పడంలేదు. ప్రయత్నాలు జరిగినాయని నాకు తెలుసు. కానీ ఫలితం శూన్యమైనందున మనలో నిరాశా నిస్పృహలు అలుముకొంటున్నాయి కావున ప్రస్తుతం మన కర్తవ్యం ఏమిటనేనిది ప్రభుత్వం ఆలోచించాలి. నేను తమరిద్వారా ప్రభుత్వానికి మనవి చేయదలచుకున్నదేమంటే సుప్రీంకోర్టు చెప్పిన ప్రకారం మే నెలవరకు ఆగినట్లయితే ఆ ప్రాజెక్టు నిర్మాణం పూర్తవుతుంది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే మనకు మిగిలేది గుండు సున్నా మాత్రమే. బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే తెలంగాణా ప్రాంతం ఎడారిగా మారిపోయే పరిస్థితి వస్తుంది కావున మనం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని మన రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులను, రాష్ట్రంలోని అన్ని పార్టీల సభ్యులను కలుపుకొని కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకరావాలి. కేంద్ర జలసంఘం ఇచ్చిన ఆదేశాలను కూడా అమలు చేయకుండా మహారాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. మహారాష్ట్ర ప్రభుత్వం తను ఆడిందే ఆట, పాడిందే పాట అన్న చందంగా దుర్బుద్ధితో, దుర్మార్గపు ఆలోచనతో వ్యవహరిస్తుంది. మా రాష్ట్రం నుంచే కదా దిగువకు నీరు పోతుందనే దుర్మార్గపు ఆలోచనతో మహారాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుంది. గోదావరి నది దిగువ భాగంలో మనం ఉన్నాం కావున మన రాష్ట్ర వాటా కోరే హక్కు మనకు చట్టబద్ధంగా ఉంది కాబట్టి ఆ హక్కును ఉపయోగించి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకొచ్చేందుకు తక్షణమే ఢిల్లీ వెళ్లి కేంద్రప్రభుత్వానికి ఈ పరిస్థితిని వివరించి, పరిశీలించి మా భవిష్యత్తును కాపాడమని కోరాలి. ఎస్ఆర్ఎస్‌పీ భవిష్యత్తును కూడా దృష్టిలో పెట్టుకొని, తెలంగాణా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆలోచించి తగు నిర్ణయం తీసుకోమని కోరాలి. ఇప్పటికే మనం గోదావరిపైన సరైన ప్రాజెక్టులు నిర్మించలేకపోయాం కావున మనల్ని చరిత్ర క్షమించదు. కావున గౌరవ ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన తొందరలోనే ఢిల్లీకి వెళ్లి, ప్రధానమంత్రిగారిని, అవసరమైతే సోనియా గాంధీ గారిని, మిగతా పెద్దలందరినీ కలిసి వత్తిడి చేయాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి.జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్): అధ్యక్షా, బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణం నిలపడం తెలంగాణా ప్రాంతానికి చాలా ముఖ్యమైనది. నేను మీద్వారా ప్రభుత్వానికి మనవి చేసేదేమంటే ఇప్పటికే తెలంగాణా ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతున్నది. ముఖ్యంగా నిజామాబాద్, కరీంనగర్, వరంగల్లు జిల్లాలకు చాలా అన్యాయం జరుగుతున్నది. ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా నీరు వరంగల్ జిల్లాకు వస్తుంది. నాకన్నా మంత్రిగారికి ఎక్కువ తెలుసు ఎందుకంటే వారు వరంగల్లు జిల్లాకు చెందినవారు. 2.7 టీఎంసీలు నిల్వ చేసుకోవడానికి అక్కడ రిజర్వాయర్ కట్టడం జరిగిందని చెబుతున్నారు. రిజర్వాయర్ సామర్థ్యం ఎంతైనా కాలువలు త్రవ్వితే నీరు పారుతుంది. మంత్రిగారు స్వయంగా 16.6.2005న పదిహేడు మంది పార్లమెంటు సభ్యులతో కేంద్ర జలవనరుల శాఖ మంత్రిగారిని కలిశామని చెప్పారు. కేంద్ర మంత్రిగారిని కలిసి ఇప్పటికి రెండు సంవత్సరాలయింది. ఇంత సీరియస్‌గా విషయమున్నా, పార్లమెంటు సభ్యులతో కేంద్ర జలవనరుల శాఖమంత్రిగారిని కలిసిన తరువాత, కేంద్ర జల సంఘం మహారాష్ట్ర ప్రభుత్వానికి బాబ్లీ ప్రాజెక్టు పనులు ఆపమని కోరారు. 17.7.2005 మరియు 5.10.2005 న ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర అధికారులతో కేంద్ర జల సంఘం సమావేశాలు నిర్వహించింది.

(అంతరాయం)

Central Water Commission directed Maharashtra to keep the construction of Babli Barrage on hold till the amicable agreement is reached between the two Governments. ఇంత స్పష్టంగా చెప్పిన తరువాత కూడా మరలా కేంద్ర జలసంఘం మహారాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగింది. 23.2006న మరో లేఖ కూడా రాయడం జరిగింది. తరువాత ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం నిర్వహించింది.

Chairman: Janardhan Reddy garu, anything specific please.

శ్రీ పి.జనార్ధనరెడ్డిః అధ్యక్షా, నేను ఇప్పుడే మాట్లాడడం ప్రారంభించాను. మీరు నన్ను మాట్లాడనివ్వడంలేదు. మరి మాట్లాడడానికి నాకు ఎందుకు అవకాశమిచ్చారు?

Chairman: Specific suggestions please.

శ్రీ పి.జనార్ధనరెడ్డిః ఆగండి సర్, ఇంత తొందరపెడితే ఎట్లా సర్. ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ.

Chairman: We have to give chance to other members also.

శ్రీ పి.జనార్ధనరెడ్డిః మాట్లాడుతుంటే కూర్చోమంటే ఎట్లా.

ఛైర్మన్ః నేను మిమ్మల్ని కూర్చోమనలేదు. స్పెసిఫిక్ సజెషన్స్ చెప్పమంటున్నాను జనార్ధనరెడ్డిగారూ.

శ్రీ పి.జనార్ధనరెడ్డిః అధ్యక్షా, మీరు కూడా వినండి సార్. ఇది చాలా ముఖ్యమైనది. పోతిరెడ్డిపాడు వలన మీకు కూడా ఎఫెక్టు అవుతుంది కదా. కృష్ణా నీటి కొరకు ఎక్కువ వత్తిడి ఉన్నందువలన వచ్చే నీరు కూడా ఆపడం జరుగుతుంది. బాబ్లీ ప్రాజెక్టు వలన తెలంగాణాకు అన్యాయం జరుగుతున్నది. పోతిరెడ్డిపాడు విషయంలో కూడా నేను చెప్పడం జరిగింది. పోతిరెడ్డిపాడు పనులను చూడడానికి వెళదామంటే రాయలసీమ పోరాట సమితివారు చంపుతామని గత సంవత్సరం ప్రకటించారు. తెలంగాణా ప్రాంతానికి చాలా అన్యాయం జరుగుతుంది. తెలంగాణా ప్రజలు సాధు స్వభావులు, సన్నాసులు, ఏమీ మాట్లాడలేని పరిస్థితి ఉంది. చంపుతారనే భయంతో పోతిరెడ్డిపాడు పనులు చూడడానికి వెళ్లలేదు. పార్లమెంట్ సభ్యులు మధుగౌడ్‌గారు బాబ్లీ ప్రాజెక్టును చూడడానికి వెళితే ఆయనను అనుమతించలేదు. ఏమిటీ పరిస్థితి? తెలంగాణా ప్రాంతానికి చాలా అన్యాయం జరుగుతున్నది. వ్యవసాయానికి సాగునీరు, ప్రజలకు తాగునీరు కష్టంగా ఉంది. నా మనవి ఏమంటే కేంద్ర జల సంఘానికి విన్నవించి బాబ్లీ నిర్మాణ పనులు ఆపాలి. కేంద్ర జల సంఘంవారితో సుప్రీంకోర్టులో పిటిషన్ వేయించారా? మేం ఆపమని చెప్పినా పనులు ఆగలేదని జలసంఘంవారు చెప్పారు. కేంద్ర జలసంఘంవారు చెప్పినా వినకపోతే మహారాష్ట్ర ప్రభుత్వం ఎవరు చెబితే వింటుంది. సుప్రీంకోర్టులో కేంద్ర జల సంఘం పిటిషన్ వేయించవలసింది. కానీ వారి లెటర్ మాత్రమే చూపించారు కావున ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలి. మే నెలలో సుప్రీంకోర్టుకు కూడా వేసవి సెలవులు ఉంటాయి కదా. ఇప్పుడు మార్చి నెల పూర్తి కావచ్చింది. తెలంగాణా ప్రజలకు సాగు నీటికి, తాగునీటికి చాలా ఇబ్బందిగా ఉంది కావున ఈ విషయమై ముఖ్యమంత్రిగారు, సంబంధిత మంత్రిగారు బాబ్లీ ప్రాజక్టు పనులు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఈ విషయమై అఖిలపక్ష సమావేశం పెట్టమనండి. అక్కడకు వెళ్లి ధర్నాలు

చేయడానికి నేను కూడా సిద్ధంగా ఉన్నాను కావున ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలి. బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణాలు ఆపేందుకు ప్రయత్నించాలి. లేకపోతే బాబ్లీ ప్రాజెక్టు రెండో పోతిరెడ్డిపాడుగా అవుతుంది. అప్పుడు మాకు ఇంకా కష్టమవుతుంది.

Dr.Y.S.Rajasekhara Reddy: Speaker Sir, The entire House is concerned. ఈ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం చాలా తప్పు చేస్తున్నది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర జలవనరుల శాఖ మంత్రిగారి సమక్షంలో బాబ్లీ నిర్మాణ పనులు ఆపడానికి ఒప్పుకొని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సమస్యలు పరిష్కారం అయిన తర్వాత మాత్రమే తదుపరి నిర్మాణాలు జరుపుతామని ఒప్పుకున్నారు. అలా చెప్పిన మాట తప్పడం అనేది ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ఒక్కరూ కూడా ఒప్పుకోకూడనిది. Maharashtra behaved in a very very erratic manner. ఇందులో ఏమాత్రం అనుమానం లేదు. వారు తప్పు చేశారు. ఈ విషయం మీరు కూడా చూశారు. సభ్యులందరూ కూడా ఒప్పుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా చేయగలిగిన ప్రతి పని చేసింది. ఇంతవరకు చేసిన కార్యక్రమాలలో అఖిల పక్ష బృందంతో, అన్ని పార్టీల పార్లమెంటు సభ్యులతో ప్రధానమంత్రిగారిని కూడా కలిసి విన్నవించడం జరిగింది. కేంద్ర జల వనరుల శాఖ మంత్రిగారిని కలిసి వివరించడం జరిగింది. కేంద్ర జలసంఘంతో కూడా కేటగారికల్‌గా బాబ్లీ ప్రాజెక్టు పనులు ఆపండని, చేయకూడదని ఇన్‌స్ట్రక్షన్స్ కూడా ఇప్పించడం జరిగింది. మహారాష్ట్ర ప్రభుత్వం సీడబ్ల్యూసీ ఆదేశాలను కూడా లెక్కచేయకుండా పైకి మాత్రం మేం నిర్మాణం కొనసాగించడం లేదని అంటున్నారు. వర్షాకాలంలో శ్రీరాంసాగర్ నిండినప్పుడు నీరు బాబ్లీ ప్రాజెక్టువరకు ఉంటుంది కాబట్టి బాబ్లీ వద్ద నిర్మాణాలు చేపట్టడానికి కుదరదు. తరువాత వేసవి కాలం రాగానే శ్రీరాంసాగర్‌లో నీటిమట్టం తగ్గిన తరువాత మరలా నిర్మాణ కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ విధంగా చాలా erraticగా ప్రవర్తిస్తున్నారు. వారి ప్రవర్తన అలా ఉన్నది కాబట్టే మన రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లడం జరిగింది. సుప్రీంకోర్టులో రెండు,మూడు వాయిదాలు కూడా పడడం జరిగింది. సుప్రీంకోర్టులో కూడా యాజిటేట్ చేసే ప్రయత్నం చేస్తున్నాం. సుప్రీంకోర్టులో ఎంత గట్టిగా మన వాదన వినిపించాలో అంత గట్టిగా వాదించామని గౌరవ సభ్యులందరికీ మనవిచేస్తున్నాను. It is not either me or the the concerned Minister goes there and argues about it. To the best of the legal aid తీసుకొని ఎన్ని రకాలుగా దీని గురించి గట్టిగా ఆర్గ్యూ చేయించాలో అంత గట్టిగా చేపించాం.

మ. 1.50

సభ్యులు అందరూ కూడా ఒప్పుకుంటున్నారు. మనం చేయవలసిన కార్యక్రమం అంతా చేశామని. మే సెకండ్ వీక్‌కు కేసు మళ్లీ అడ్జర్న్ అయింది. ఇంత లోపల అధ్యక్షా, ఈ అసెంబ్లీ సమావేశాల తరువాత మళ్లీ ఆల్ పార్టీ డెలిగేషన్ కానీ, ఎమ్.పి లతో మళ్లీ ఇంకో డెలిగేషన్ కానీ ఏది చేయడానకి కానీ మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. చేస్తూనే ఉన్నాము మేము. ఇంకా కూడా సభ్యులు ఏదైనా కోరితే కూడా ఇంకా ఎక్కువగా చేయడానికి మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. చేస్తాము. After all, it is in the interest of the State. వాళ్లు యాక్చ్యుయల్‌గా మనకు సంబంధించిన ప్రాంతంలో though, it is in their territory మన సబ్‌మర్షన్ ఏరియా అది మన backwatersలో వాళ్లు కట్టడమనేది ఏ విధంగా అప్రీషియబుల్ కాదు అది. అన్ని రకాలుగా objectionable. అయినా కూడా వాళ్లు కడుతున్నారు. నేను మళ్లీ మనవి చేస్తు న్నాను. At the earliest, మళ్లీ ప్రధానమంత్రి గారితో కూడా కలవడానికి ఆల్ పార్టీ తీసుకువెళితే బాగుంటుందని సజెషన్ వస్తోంది. We are ready. At the earliest, ఆ కార్యక్రమం కూడా చేస్తాము.

CHAIRMAN: The House is adjourned to meet at 8.30 a.m …..

శ్రీ ఇ. దయాకర రావు:- ఏమిటి సార్ ఇది. మాకు జవాబు సరిగా రాలేదు.

(అంతరాయం)

( శ్రీ ఇ. దయాకర రావు గారు ఇంకా కొంతమంది తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు ఇలా అయితే మేము రిజైన్ చేసి పోవలసిందే అంటూ చేతిలో ఉన్న పేపర్లు విసిరి వేస్తూ స్పీకర్ పోడియం వద్దకు దూసుకుపోయారు)

(At this stage Sri E.Dayakar Rao, Hon'ble Member threw away the Head Phone, Specticles and some papers lying on his Table and rushed to the Podium, followed by some other Hon'ble Members belonging to Telugudesam Party)

శ్రీ ఇ. దయాకర రావు:- ఈ విధంగా అయితే మేము రిజైన్ చేసి పోవలసిందే.

CHAIRMAN: You please go back to your seats.

(INTERRUPTIONS)

I request the Members to go back to their seats. Is it the way to behave in this House?

(INTERRUPTIONS)

What is this? ఇది పద్ధతి కాదు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, మంచి మాటలు వినడానికి వారు సిద్ధంగా లేరు. కొద్దిమంది ఈ సభలో మర్యాద లేకుండా సభా గౌరవాన్ని భంగపరచడం, ఇలా పైకి రావడం, కాగితాలు విసిరివేయడం ఎవరూ కూడా భరించేది కాదు. దేవేందర్‌గౌడ్ గారు ప్రతిపక్షంలో ఉపనాయకుడుగా, అనుభవం గలవారుగా ఒక మాట చెప్పారు. ఆల్ పార్టీ డెలిగేషన్ వెళదాము అంటే మంత్రి గారు కాకుండా ముఖ్యమంత్రి గారే స్వయంగా ఇంట ర్వ్యూ అయ్యి సభ ఉద్దేశ్యం చూచి తీసుకువెళతాము అంటే వారి ప్రవర్తన అదా? సర్ మీ పర్మిషన్‌తో సభ నుంచి ఇలాంటి వారి ప్రవర్తనను మనము గర్హించవలసిందే. ఇది అంగీకరించి ఇది వీధిలాగా తయారు చేయడానికి మేము తయారుగా లేము.

Chairman sir, with your permission, I beg to move:

" That under sub rule 2 of Rule 300 of Rules of Procedure and Conduct of Business in the A.P. Legislative Assembly, the following Member to be named by the Chairman be suspended from the service of the House for this session:

Sri E. Dayakar Rao "

CHAIRMAN: Motion moved. The question is:

" That under sub rule 2 of Rule 300 Rules of Procedure and Conduct of Business in the A.P. Legislative Assembly, the following Member to be named by the Chairman be suspended from the service of the House for this session:

Sri E. Dayakar Rao "

(PAUSE)

The motion was carried and the Member named was suspended from the service of the House for the entire session.

శ్రీ ఇ. దయాకర రావు:- సస్పెండ్ చేసుకుంటే చేసుకోండి.

(At this juncture, the Hon'ble Members belonging to Telugudesam Party including Sri E.Dayakar Rao sat at the podium)

CHAIRMAN: Once again, I request the Members to go back to their seats. This behaviour is not pardonable. Please go back to your seats.

(INTERRUPTIONS)

డా. జి. విజయరామా రావు:- ఎన్నిసార్లు సస్పెండ్ చేస్తారు సర్?

(INTERRUPTIONS)

CHAIRMAN: The House is adjourned to meet at 8.30 a.m., Wednesday, the 28th March, 2007.

(Then the House adjourned at 1.59 p.m., to meet again at 8.30 a.m., on Wednesday, the 28th March, 2007)